తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త


epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

15-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 197 పేజీలు: 12 వెల: 6.50





భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభ సందర్భంగా
అన్న క్యాంటీన్ల పునః ప్రారంభం

మొదటి విడతలో భాగంగా 100 అన్న క్యాంటీన్లు నేడే ప్రారంభం

రూ. 5 లకే అద్భుత భోజనం



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు
శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిచే
15 ఆగష్టు, 2024, మ. 12:30 గం.లకు, గుడివాడలో

సమాజమే దేవాలయం. ప్రజలే దేవుళ్ళు.
ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు అన్నార్తులకిచ్చే ఆహార వరాలు




జారీ చేసినవారు: డైరెక్టర్, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యుత్‌దీప మెరుపుల్లో ధగధగలాడుతున్న సచివాలయ ప్రాంతం

# కొంగ్రొత్త భారతం

>> రంగా ప్రపంచ వేదికపై గర్వించే స్థాయికి మనం ఎదిగామని రాష్ట్రపతి అన్నారు. సామాజిక న్యాయం అనేది ప్రధాని మోడీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతాంశమని, ఎస్సీ ఎస్టీ అణగారిన వర్గాల సంక్షేమంకోసం అనేక అద్భుత కార్యాచరణలను అమలుచేస్తున్నదని ఆమె అన్నారు. సమ్మిళిత స్ఫూర్తి అనేది మన సామాజిక జీవితంలోని అన్ని అంశాల్లోను విస్తరించి ఉంటుందని, మన వైవిధ్యం, బహుళత్వంతోనే మనం కలిసికట్టు దేశంగా ముందుకు వెళతామని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గిరిజనులు చేసిన పోరాటాన్ని గుర్తుచేస్తూ తిల్కా మంఝి, బిర్సా ముండా, లక్ష్మణ్‌నాయక్, ఫులో ఝానో తదితరులు చేసిన నిరుపమాన త్యాగాలు ఎప్పటికీ గుర్తుంటాయన్నారు. భగవాన్ బిర్సా ముండా జయంతిని జన్‌జాతీయ గౌరవ్‌దివస్‌గా జరుపుకుంటున్నామని, వచ్చే ఏడాది ఆయన 150వ జయంతిని ఘనంగా నిర్వహించుకోనున్నట్లు రాష్ట్రపతి వెల్లడించారు. సమరయోధులకు నివాళిగా కొత్తక్రిమినల్‌చట్టాలను ప్రభుత్వం అమలుకు తెచినచందన్నారు. గడచిన కొన్నేళ్లుగా మౌలికవసరుల రంగంలో ఎంతో పురోగతిసాధించామని, రోడ్లు, హైవేలు, రైల్వేలు నౌకాశ్రయాలతో సహా అన్ని రంగాల్లో మౌలికవసతుల కల్పన కొత్త పుంతలు తొక్కిందన్నారు. నిరుద్యోగ యువతకోసం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఇన్‌టర్న్‌షిప్ పథకం ఎంతోమేలుచేస్తున్నదని, దేశంలో కోటిమందికిపైగా యువతకు అభ్యాసపూర్వక అనుభవం, నైపుణ్యాభివృద్ధికి ఈ స్కీం ఎంతో మంచిదని అన్నారు. ప్రధాన మంత్రి ఐదుపథకాల ప్యాకేజితో ఐదేళ్లలో 4.1 కోట్లమంది యువతకు ప్రయోజనం చేకూరుతున్నదన్నారు. మహిళా సాధికారతకోసం ప్రభుత్వం ఎన్నో పథకాలుప్రవేశపెట్టిందని, నారీశక్తిని విస్తరించేందుకు నిర్విరామ కృషిచేస్తోందని అన్నారు. దారిద్ర్య నిర్మూలనకోసం ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్‌యోజనద్వారా సుమారు 80 కోట్లమందికి ఉచిత రేషన్ అందుతోందని, దీనివల్ల 25కోట్లమందికిపైగా పేదరికంనుంచి బయటపడ్డారని, తిరిగి మళ్లీ ఆకుటుంబాలు పేదరికంలోకి వెళ్లకుండా ప్రభుత్వం వారికి సంక్షేమ కార్యాచరణ అమలుచేస్తోందన్నారు. సామాజిక న్యాయం అనేది ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మోడీప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సంక్షేమానికి, అణగారిన వర్గాలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలుచేస్తోందన్నారు. రైతులకోసం ఎన్నడూలేనంతగా సంక్షేమం అమలవుతోందని కిసాన్ క్రెడిట్‌కార్డులు, పిఎం కిసాన్ సమ్మాన్‌నిధి వంటివి ఇందులోభాగమేనన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించిన ఎన్నికల కమిషన్ అధికారులు,భద్రతా సిబ్బంది కృషి అనిర్వచనీయమని రాష్ట్రపతి ముర్ము తన ప్రసంగంలో అభినందించారు. వికసిత్‌భారత్ లక్ష్యసాధన దిశగా నడుస్తున్న భారత్‌కు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా రూపాంతరం చెందేందుకు అన్నివనరులు ఉన్నాయని, అందుకు సమర్థవంతమైన ప్రభుత్వం కృషి తోడవుతున్నదన్నారు.

# పర్యాటకానికి పెద్దపీట

>> ఆహార అలవాట్లను చాటేలా ఆయా టూరిజం సెంటర్లను అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రముఖ హోటల్స్ యాజమాన్యాలతో మాట్లాడి హోటల్ నిర్మాణాలు పూర్తి చేసి వసతులు అందుబాటులోకి తేవాలన్నారు. టూరిజం సెంటర్‌కు వచ్చిన పర్యాటకులు ఒకటి రెండు రోజులు అక్కడ ఉండే వాతావరణం కల్పించాలని, అప్పుడు స్థానికులకు ఉపాధితోపాటు ప్రభుత్వానికి ఆదాయం లభిస్తుందని అన్నారు. కేంద్రం టూరిజం అభివృద్ధికి ఇచ్చే నిధులతో రూ.300 కోట్లతో శ్రీశైలం రాజమంత్రి గోదావరి ప్రాంతం సూర్యలంక బీచ్‌ల్లో టూరిజం ప్రాజెక్టులు పూర్తి చేయ్యాలని అన్నారు. అదే విధంగా దేశంలో టాప్ 5 రాష్ట్రాల్లో ఉన్న టూరిజం పాలసీలను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా కొత్త టూరిజం పాలసీ తీసుకురావాలని అన్నారు. గండికోట, విశాఖ ఏజెన్సీ, గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో టూరిజం, ప్రాజెక్టులకు అనుకూల అవకాశాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో సీ ప్లేన్ టూరిజం తెచ్చేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలన్నారు. మన హస్తకళలు, చేనేత, గిరిజన ఉత్పత్తులు, చేతివృత్తుల ఉత్పత్తులను టూరిస్టు సెంటర్లలో ప్రమోట్ చేయడం ద్వారా వారికి ఆదాయ మార్గం లభిస్తుందని అన్నారు. రుషికొండపై గత ప్రభుత్వం ముఖ్యమంత్రి నివాసం కోసం రూ.500 కోట్లతో నిర్మించిన రుషికొండ ప్యాలెస్‌ను ఏం చేయాలనే అంశంపైనా సమీక్షలో చర్చ జరిగింది. దీనిపై వివిధ వర్గాల ఆలోచనలు తీసుకుని నిర్ణయం తీసుకుందామని సిఎం అన్నారు. రుషికొండ ప్యాలెస్ కోసం పెట్టిన ఖర్చులో సగం కూడా గత ప్రభుత్వం పర్యాటక రంగంపై పెట్టకపోవడం విచారకరమని ముఖ్య మంత్రి అన్నారు. టూరిజం అభివృద్ధి అనేది సామాన్య ప్రజలకు ఉపాధి కల్పనలో అత్యంత కీలకమైనదని అలాంటి రంగాన్ని కూడా నిర్వీర్యం చేశారని సీఎం అన్నారు. రానున్న రోజుల్లో టూరిజం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై నిర్దిష్టమైన ప్రణాళికతో రావాలని అధికారులకు సిఎం సూచించారు.

**ఐటి, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్, ఆర్టిజిఎస్‌లపై సిఎం సమీక్ష**

రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యునికేషన్స్ ఆర్టీజిఎస్ విభాగాలపై బుధవారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సమీక్షి నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ రంగాల్లో ఏపీ కమ్యూనికేషన్ రంగంలో ముందంజన ఉంచుతామన్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్‌రంగంలో రాష్ట్రాన్ని అన్ని దిశలో అభివృద్ధి చేస్తామన్నారు. ఈ రంగాల్లో యువత నిపుణత, సృజనాత్మకతను పెంచే దిశలో కార్యచరణ చేపడతామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యునికేషన్స్, ఆర్టీజిఎస్ శాఖల మంత్రిగా నారా లోకేశ్, ఐటి శాఖ కార్యదర్శి సౌరవ్ గౌర్, సియం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఎపి, ఫైబర్ నెట్ ఎండి దినేశ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు ప్రజాదర్బార్ షెడ్యూల్‌లో స్వల్ప మార్పు

**విజయవాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి రాష్ట్ర కార్యాలయంలో ఈనెల 16 న ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. పార్టీకేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ప్రజల నుంచి సిఎం స్వయంగా వినతుల తీసుకోనున్నారు. 17వ తేదీ శనివారం షెడ్యూల్‌మార్పు కారణంగా శుక్రవారమే పార్టీ కార్యాలయానికి చంద్రబాబు రానున్నారు. శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నందున శనివారం సిఎం అందుబాటులో ఉండరని పార్టీ కార్యాలయ కార్యదర్శి అశోక్‌బాబు తెలిపారు.

# ఆత్మాహుతి దాడికి కుట్ర

## ఢిల్లీలో హైఅలర్ట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** ఢిల్లీలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంపై ఉగ్ర ముప్పు పొంచి ఉన్నట్లు ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే జమ్మూలోని ఓ ఉగ్ర సంస్థ నుంచి దాదాపు ఇద్దరు ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడవచ్చని నిఘా వర్గాలకు సమాచారం అందింది. కేవలం ఆగస్టు 15నే ఈ దాడి జరుగుతుందని తాము చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే పంద్రాగస్టు వేడుకలసందర్భంగా భద్రతా చర్యలు భారీగా ఉండటంతో రెండ్రోజుల తర్వాత కూడా దాడి జరిగే ప్రమాదం ఉందని అధికారులు చెబుతున్నారు. ఉగ్ర సంభాషణను నిఘా వర్గాలు వినడంతో ఈ విషయం బట్టబయలైంది. ఇటీవల కథువ వద్ద సంచరించిన ఇద్దరు సాయుధ ఉగ్రవాదులు పఠాన్ కోట్‌లోకి చొరబడి నక్కే అవకాశాలను కొట్టిపారేయలేమని అధికారులు పేర్కొంటున్నారు.

ఇప్పటికే పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ పంజాబ్‌లోని గ్యాంగ్‌స్టర్లు, అతి వాదులు, ఉగ్రవాదులతో స్థానికంగా జరిగే స్వాతంత్ర్య వేడుకలు, అమర్‌నాథ్ యాత్రకు ఆటంకం కలిగించేలా పథకాన్ని రచిస్తున్నట్లు భద్రతా వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల పరిణామాలను చూస్తే కథువా, దోడా, ఉధంపుర్, రాజౌరీ, పూంఛ్ జిల్లాల్లో ఉగ్ర కదలికలున్నట్లు చెబుతున్నాయి. జమ్మూలోని దోడా జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా దళాలు ఒక ఉగ్రవాదిని మట్టుబెట్టాయి. అత్యాధునిక ఎం4 రైఫిల్‌ను స్వాధీనం చేసుకొన్నాయి. ఇక్కడి అక్రా అడవి ప్రాంతంలోని నదీ పరివాహక ప్రాంతంలో ఉగ్రవాదులు, భద్రతా దళాలకు మధ్య ఎన్ కౌంటర్ మొదలైంది.



అన్న క్యాంటీన్లు కోసం రూ.కోటి విరాళాన్ని పురపాలకశాఖా మంత్రికి అందిస్తున్న నారా భువనేశ్వరి

# నేటినుంచి అన్న క్యాంటీన్లు

>> కక్కడ కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. అన్న క్యాంటీన్లకు విరివిగా దాతలు విరాళాలు ఇవ్వాలంటే, అవి వారికి స్ఫూర్తి కలిగించే రీతిలో క్యాంటీన్ల నిర్వహణ ఉండాలన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో నిత్యాన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. దీనికి రూ.1000 కోట్లుతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేసారన్నారు. అదే రీతిలో అన్న క్యాంటీన్లు భారీ నిధిని ప్రజల విరాళాలతో ఏర్పాటు చేయాలన్నారు. పట్టణ ప్రాంత పేదల ఆకలి ఇబ్బందులు తీర్చేందుకు ముందుగా 100 క్యాంటీన్లు ప్రారంభించాలన్నారు.

# స్వాతంత్ర్య వేడుకలకు రెడీ

>> డ్రస్ రిహర్సల్స్‌ను ఉన్నతాధికారులు పరిశీలించారు. ఇందిరా గాంధీ క్రీడా మైదానాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. వర్షం కారణంగా వాతావరణ పరిస్థితులను సమర్దవంతంగా ఎదుర్కోనే విధంగా యంత్రాంగం ఏర్పాట్లును పూర్తి చేసింది. కచ్చితంగా ఉదయం 9గంటలకు ఈ ఉత్సవాలు ఆరంభమయ్యే విధంగా ఏర్పాట్లు చేసారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉదయం జాతీయ పతాకాన్ని సిఎం చంద్రబాబునాయుడు ఆవిష్కరించనున్నారు. అనంతరం సాయుధ దళాలనుంచి గౌరవ వందనం స్వీకరిస్తారు. తరువాత రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు సందేశాన్నిస్తారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ముందస్తు సన్నాహక చర్యలను ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో ప్రభుత్వ సంక్షేమాభివృద్ధి పథకాలకు సంబంధించి శకటాల ప్రదర్శన ఉంటుంది. వివిధ పోలీసు దళాలకు జ్ఞాపికలను అందచేస్తారు.

ప్రస్తుతం ఇందిరాగాంధీ స్టేడియంలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జరిగే కార్యక్రమాలకు సంబంధించి రిహర్సల్స్ పూర్తి చేసారు. వీవీఐపీలకు, ప్రజాప్రతినిధులకు, ప్రజలకు గ్యాలరీలు ఏర్పాటు చేసారు. మంగళవారం ఇండపెండెంట్స్ డే వేడుకల్లో ఎన్‌సీసీ, ఏపీఎస్పీ, బెటాలియన్ల ట్రైబల్ వెల్ఫేర్ కంటెంజెంట్స్ కవాతు చేస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాకినాడలో జరిగే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారు. అసెంబ్లీ ఆవరణలో శాసనసభ ఎదుట స్పీకరు అయ్యన్న పాత్రుడు, శాసనమండలి ఎదుట మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు జెండాను ఎగురవేస్తారు.

# పోస్టులు

>> యాక్ట్‌ను రద్దు చేసామన్నారు. 16,347 పోస్టులతో డీఎస్సీ నిర్వహణకు ముందుడుగు వేసామన్నారు. దేశంలోని మొదటిసారి నైపుణ్య గణనకు శ్రీకారం చుట్టాం, ప్రజలకు ఉచిత ఇసుకను అందిస్తున్నాం, ఇప్పటికే 60 రోజుల పాలన పూర్తయ్యింది.

రాష్ట్రం అన్ని రకాల సమస్యలు, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందున, వాటి పరిష్కారంపై ఎక్కువ దృష్టి పెట్టామన్నారు. పార్టీ కోసం త్యాగాలు చేసిన వారందరిని ఆదుకునేందుకు నిర్దిష్టమైన ప్రణాళిక ముందుకెళ్తామని చంద్రబాబు స్పష్టం చేసారు.

# వైసిపిదే విజయం

>> ఒక్క పైసా ఇవ్వడం లేదు. ఇప్పటికే రూ.1600 కోట్లు బకాయిలు ఉన్నాయి. మార్చిలో ఎన్నికల కోడ్ రావడం వల్ల బిల్లులు ఆపాల్సి వచ్చింది. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది. కక్షలు తీర్చుకునే వారిని ప్రోత్సహించేలా చంద్రబాబు తీరు ఉంది. ఈ ఐదేళ్లూ వేధింపులకు గురిచేస్తారు. అవన్నీ దీటుగా ఎదుర్కోవాలి అని జగన్ అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-08-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
దశమి ఉ.10.27,
జ్యేష్ఠ మ.12.52,
వర్జ్యం రా.8.49-10.24,
దు.ఉ.10.13-11.04, 2) మ.3.18-4.09
శుభసమయం : ఉ.7.40-8.30,
సా.4.30-5.15
రాహుకాలం - మ.1.30-3.00

# ఐపిఎస్‌లకు మెమోలు



సంజయ్ ఆంజనేయులు రఘురామిరెడ్డి రఘువీరారెడ్డి జాషువా

>> 16 మంది ఐపిఎస్ అధికారులకు మెమో జారీ అయ్యాయి. వెయిటింగ్‌లో సిఐడి మాజీ చీఫ్ సంజయ్, విజయవాడ మాజీ సిని కాంతి రాణా టాటా, కొల్లి రఘురామిరెడ్డి, అమ్మిరెడ్డి, విజయరావు, విశాల్ గున్ని, రవిశంకర్ రెడ్డి, రిషాంత్ రెడ్డి రఘువీరా రెడ్డి పరమేశ్వర్ రెడ్డి, జాషువా, కృష్ణ కాంత్ పటేల్, పాలరాజులకు డిజిపి మెమో జారీ చేశారు. ఉదయం 10 నుంచి సాయంత్రం వరకు డిజిపి ఆఫీసులోనే ఉండాలని ఆదేశించారు. విధులు ముగిశాక అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం చేసి వెళ్లాలని డిజిపి స్పష్టం చేశారు.

## వార్తాఫలం

**మేషం :** తండ్రి ద్వారా ఆర్థిక లాభం పొందుతారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**వృషభం :** పనులలో ఆటంకాలు ఎదురైన చికాకులు పెడతాయి. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం:** దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుకుంది. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కర్కాటకం:** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**సింహం:** అసంపూర్తిగా మిగిలిన పనులన్నింటిని పూర్తి చేస్తారు. సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతాయి.

**కన్య :** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుండును. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**తుల :** శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. మిత్రులతో అకారణంగా విరోధాలు ఏర్పడతాయి.

**వృశ్చికం:** దీర్ఘకాలిక సమస్యలు వచ్చి మీద పడతాయి. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**ధనుస్సు:** రాజకీయ, పారిశ్రామిక రంగాల వారికి కొంత అనుకూలంగా వుండును. శుభవార్తలు.

**మకరం:** చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. సోదరుల కలయిక.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించు కొంటారు.

**మీనం :** సోదరులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. పనులు నిదానంగా సాగుతాయి.

- శ్రీమతి ములుగు శివకీర్తి, కోఠి, హైదరాబాద్

# శరవేగంగా 'భద్ర' పునరుద్ధరణ

>> కోవడానికి వీలుగా అక్కడ పారే నీటిలో కింద ఎటువంటి ఆధారం లేకుండా పనులు పూర్తి చేయాల్సిన అవసరం ఉన్నందున, ఈ పనులు చేయటానికి జిందాల్ కంపెనీ వారిని ఆశ్రయించగా వారి వద్ద నుంచి రెండు క్రేన్లను పంపుటకు ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. ఈ క్రేన్ల ద్వారా కిందకు దిగి, వెల్డింగ్ పనులు పూర్తి చేసేవిధంగా చూస్తున్నామని, భారతదేశంలోని మన ఇంజినీర్లు సాహసోపేతమైన చర్యని చేపడుతున్నారని, ఇది తుంగభద్ర బోర్డు, అధికారులు నిర్ణయమన్నారు. ఒకవైపు 30 వేల క్యూసెక్కుల నీరు పారుతున్న తరుణంలో ఎటువంటి ఆధారంగా లేకుండా నీటిపై పనులు పూర్తి చేయడం జరుగుతుందని, ఈ రోజు సాయంత్రం గేట్లు, క్రేన్లు అందుబాటులో వచ్చే అవకాశం ఉందన్నారు.

బుధవారం ఉదయం అధికారులు పూజలు చేసి పనులు ప్రారంభించి ఈ కార్యక్రమాలన్నింటికీకూడా శ్రీకారం చుట్టడం జరి గిందని తెలిపారు. ఈ పనులన్నీ తప్పకుండా ఫలితాన్ని ఇస్తుందని, తద్వారా మన ప్రాంతాన్ని నీటి కొరత రాకుండాచూసుకోవడానికి అవకాశం ఉంటుం దని, ఎప్పటికప్పుడు అక్కడ జరుగుతున్నటువంటి డెవలప్‌మెంట్ మీతో పంచుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# టిడిపిలో చేరిక

>> ఏర్పాటు చేసి అందులో సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేటర్లందరూ సమన్వయంతో ఉండి నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నారు. అందరూ ఐక్యమత్యంగా పార్టీలకు అతీతంగా కృషి చేసి నగరాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ నిలపాలన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ శాశ్వత మంచినీటి పథకం, డ్రైన్లు వంటి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ అభివృద్ధి పథంలో నడిపిస్తారన్న ఆకాంక్షతోనే తామంతా టిడిపిలో చేరినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే వైఎస్సార్సీ కార్పొరేటర్లు టిడిపిలో చేరేందుకు పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్నారని ఆమె పేర్కొన్నారు. కార్పొరేటర్లు తెలుగుదేశం కండువా కప్పుకున్న వారిలో డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కార్పొరేటర్లు శాండిలియా, పెద్దిరెడ్డి నియంత, వేమూరి భవాని, కమలమ్మ, అంబటి ప్రసాద్, కండే స్వాతి, ధనలక్ష్మి, శేషయ్య, పలువురు కార్పొరేటర్లు ఉన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, మండవ మురళికృష్ణ, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, మాజీ ఏఎంసీ చైర్మన్ సింగరాజు రాంబాబు, తెలుగుదేశం నాయకులు షేక్ బాచి, పెద్దిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, వేమూరి మాల్యాద్రి, పలువురు దేశం నాయకులు పాల్గొన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/08/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 967558
2nd Prize Rs.7000/- 15535
3rd Prize Rs.3500/-
05141 06961 14835 25731 31184
62197 70222 80431 91176 93777
4th Prize Rs.200/-
1497 2464 4955 5698 6575
6620 7328 8096 8471 9923
5th Prize Rs.100/-
0659 1172 2686 3400 3548
5241 5909 6583 6705 9212
6th Prize Rs.50/-
0010 1268 3057 4838 6679 8194
0125 1411 3237 4840 6702 8225
0127 1504 3300 5144 6778 8262
0133 1622 3322 5154 6813 8374
0190 1777 3346 5175 6892 8634
0353 1841 3476 5399 7233 8741
0713 1901 3698 5413 7257 8819
0714 1908 3739 5417 7378 8951
0771 1918 3987 5532 7419 8959
0810 1949 4213 5604 7430 9003
0865 2016 4225 5727 7465 9377
0902 2128 4342 5808 7485 9455
0951 2189 4350 6100 7550 9530
0992 2332 4362 6153 7551 9837
1085 2352 4486 6350 7770 9987
1089 2554 4499 6403 7848
1092 2744 4737 6640 7911

SINGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 514612
2nd Prize Rs.7000/- 32514
3rd Prize Rs.3500/-
08993 15114 21991 26294 44948
49345 53109 54461 55063 67522
4th Prize Rs.200/-
0771 2136 2851 4221 5702
6076 7079 7657 8626 9608
5th Prize Rs.100/-
0319 0392 2048 3924 4478
5210 6051 7704 7879 9411
6th Prize Rs.50/-
0020 2054 3950 5739 7614 8809
0065 2301 3984 5854 7630 8855
0185 2357 4006 6008 7647 8976
0271 2375 4050 6030 7651 9071
0422 2392 4240 6094 7708 9130
0545 2734 4343 6097 7714 9169
0593 2974 4358 6141 7725 9175
0751 3153 4631 6228 7958 9177
1009 3188 4732 6507 8039 9385
1028 3209 4768 6579 8138 9409
1078 3210 4831 6591 8268 9565
1201 3217 4867 6944 8284 9700
1238 3253 5082 6971 8321 9718
1547 3321 5122 7044 8334 9767
1734 3512 5132 7136 8518 9850
1829 3564 5710 7196 8527
1944 3918 5730 7526 8548

KUIL SERIES Dr No:7
1st Prize Rs.100000/- 942205
2nd Prize Rs.7000/- 96195
3rd Prize Rs.3500/-
09474 20211 23717 26884 37797
44056 54864 55123 79974 97219
4th Prize Rs.200/-
0260 0662 3806 5576 6004
7374 7823 7922 8709 8781
5th Prize Rs.100/-
0698 1851 2064 2771 5624
5797 6453 6804 7504 8358
6th Prize Rs.50/-
0051 1733 3266 4523 6417 8260
0224 1827 3301 4642 6427 8320
0259 1840 3304 4907 6622 8344
0296 1945 3508 4912 6780 8357
0442 1967 3721 4950 6823 8530
0794 2011 3726 4977 6835 8586
0854 2406 3917 5133 6867 8652
1015 2425 4013 5150 7023 8742
1125 2480 4045 5297 7047 8786
1217 2574 4202 5359 7461 8881
1301 2624 4216 5605 7483 8896
1305 2718 4276 5721 7573 8997
1349 3056 4303 5859 7654 9062
1406 3068 4314 5965 7827 9103
1660 3138 4411 6152 8019 9780
1680 3176 4443 6247 8143
1688 3239 4501 6343 8248

ROSA SERIES Dr No:7
1st Prize Rs.100000/- 843440
2nd Prize Rs.7000/- 85439
3rd Prize Rs.3500/-
00218 08368 25197 43312 44617
53307 55056 63790 77099 86496
4th Prize Rs.200/-
0678 2254 2503 3247 4093
4768 6424 6627 8632 9676
5th Prize Rs.100/-
1530 3416 3605 4563 6822
7982 7998 8855 8860 9642
6th Prize Rs.50/-
0104 1818 4029 5682 7265 8623
0325 2142 4124 5727 7274 8653
0446 2300 4183 5730 7378 8670
0577 2459 4196 5759 7413 8912
0581 2531 4387 5861 7521 9129
0723 2597 4503 5867 7923 9153
0786 2730 4574 6023 7951 9161
0824 2745 4690 6039 7983 9404
0897 2748 4715 6227 7992 9551
0934 2762 4819 6433 8025 9561
1086 3115 4897 6568 8106 9698
1236 3461 4940 6859 8354 9773
1313 3499 4980 6910 8366 9899
1335 3504 5372 6936 8372 9909
1495 3647 5375 6963 8474 9918
1502 3658 5620 7180 8493
1533 3866 5674 7240 8572

DEAR SERIES Dr No:7
1st Prize Rs.100000/- 615525
2nd Prize Rs.7000/- 50780
3rd Prize Rs.3500/-
12276 16700 21677 23760 35252
54579 63601 75752 89874 94305
4th Prize Rs.200/-
1446 3076 3369 5372 5509
6151 7230 7288 8290 9370
5th Prize Rs.100/-
0706 2132 2777 3132 3994
4148 4331 4510 8460 8981
6th Prize Rs.50/-
0006 1716 3067 5347 6995 8698
0203 1769 3242 5451 7253 8849
0243 1810 3338 5833 7322 8857
0278 1899 3442 5858 7371 8879
0476 1906 3689 5927 7539 9046
0599 1907 3758 5970 7604 9083
0610 1909 3896 6121 7739 9085
0665 1918 3928 6286 7968 9144
0693 1966 4060 6343 8004 9176
0735 2034 4068 6474 8064 9222
0894 2069 4203 6629 8090 9471
0992 2230 4348 6644 8241 9657
1381 2291 4424 6655 8390 9746
1445 2388 4871 6758 8429 9802
1537 2519 4927 6780 8545 9930
1611 2521 5007 6968 8599
1622 2717 5222 6970 8623

THANGAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 758288
2nd Prize Rs.7000/- 77154
3rd Prize Rs.3500/-
17886 26397 40783 48736 51070
54106 88701 88824 90463 95232
4th Prize Rs.200/-
1490 1592 2048 3380 4454
5616 5751 7250 7405 9914
5th Prize Rs.100/-
0681 1224 1924 1949 2375
4173 6573 7732 9503 9942
6th Prize Rs.50/-
0050 1629 3687 5571 6678 7935
0136 2137 4165 5590 6799 7967
0327 2299 4203 5598 6959 8098
0515 2356 4228 5635 7016 8125
0600 2567 4247 5639 7037 8289
0797 2716 4433 5735 7232 8328
0800 2849 4465 5870 7261 8349
0832 2883 4483 5962 7302 8549
0887 2911 4491 5991 7321 8890
0931 2955 4699 6198 7400 9141
0955 3012 4821 6216 7455 9330
0956 3093 5003 6282 7478 9368
1086 3138 5356 6296 7511 9594
1177 3216 5377 6381 7535 9772
1211 3402 5387 6395 7568 9879
1230 3504 5395 6418 7622
1552 3611 5433 6427 7894

THE GOVERNMENT OF BODOLAND
Results of 14/08/2024
M.R.P. ₹.2/-

NALLANERAM SERIES Dr No:7
1st Prize Rs.100000/- 375132
2nd Prize Rs.7000/- 38268
3rd Prize Rs.3500/-
01986 02310 20447 29777 30213
35435 44479 54832 60024 61023
4th Prize Rs.200/-
2377 2585 2621 3430 3454
3815 4834 6007 9605 9654
5th Prize Rs.100/-
1227 1358 1359 1388 1894
2609 2731 3969 6684 9990
6th Prize Rs.50/-
0048 0936 2894 4205 6441 8052
0050 1009 2950 4515 6749 8178
0092 1060 3059 4651 6811 8182
0216 1079 3074 4875 6969 8610
0243 1094 3083 4931 7047 8639
0348 1252 3132 5112 7139 8750
0382 1742 3163 5130 7308 9077
0396 1796 3405 5203 7397 9202
0516 1968 3413 5265 7462 9352
0613 2150 3439 5278 7477 9449
0615 2262 3493 5434 7547 9621
0644 2390 3506 5470 7572 9700
0652 2497 3549 5580 7721 9781
0747 2600 3687 5585 7821 9915
0819 2749 3783 5631 7898 9992
0873 2804 3970 5838 7973
0915 2856 3985 6369 8046

KUMARAN SERIES Dr No:7
1st Prize Rs.100000/- 764481
2nd Prize Rs.7000/- 02573
3rd Prize Rs.3500/-
01353 11628 12669 14468 62483
63959 72100 72359 85014 97450
4th Prize Rs.200/-
0093 0777 1772 2592 2634
4066 6465 7132 9398 9888
5th Prize Rs.100/-
0352 0449 0496 0997 1890
2251 2465 3185 6247 7573
6th Prize Rs.50/-
0091 1823 3618 5469 7544 8989
0178 2254 3817 5608 7546 9137
0196 2394 4014 5730 7583 9359
0397 2522 4193 5980 7644 9412
0503 2630 4317 6177 7722 9420
0532 2756 4349 6198 7723 9474
0628 2781 4397 6211 7743 9550
0641 2833 4435 6289 7814 9605
0654 2945 4524 6331 7859 9642
0659 2987 4624 6334 8109 9766
0880 3002 4724 6339 8255 9836
0909 3160 4809 6539 8332 9898
1150 3349 4939 6633 8509 9989
1326 3369 5086 6649 8523 9991
1545 3422 5159 6954 8614 9994
1588 3436 5231 7461 8617
1597 3558 5337 7508 8793

VISHNU SERIES Dr No:7
1st Prize Rs.100000/- 843878
2nd Prize Rs.7000/- 42694
3rd Prize Rs.3500/-
18558 20700 27927 29381 33616
58226 61652 63430 77494 92485
4th Prize Rs.200/-
0930 3791 4309 4959 5570
5703 7896 8120 8673 9372
5th Prize Rs.100/-
1041 3995 4646 5369 5739
6006 7029 8682 8756 9228
6th Prize Rs.50/-
0058 1662 3570 5136 7117 8642
0071 1666 3647 5225 7439 8771
0180 1722 3676 5657 7476 8816
0234 1783 3782 5717 7497 8938
0345 1804 3802 5836 7558 9115
0407 1928 3905 6234 7830 9123
0697 1961 4056 6238 7849 9419
0827 2095 4166 6262 7887 9499
0841 2327 4422 6364 7918 9631
1121 2426 4444 6371 7971 9670
1212 2466 4496 6460 8015 9687
1300 2942 4732 6495 8058 9712
1352 3154 4852 6581 8067 9801
1368 3266 4882 6732 8126 9953
1475 3313 4886 6894 8142 9954
1527 3445 4962 6952 8423
1559 3480 5029 6962 8486

SWARNALAXMI SERIES Dr No:7
1st Prize Rs.100000/- 386140
2nd Prize Rs.7000/- 97810
3rd Prize Rs.3500/-
18383 18919 29499 31856 42629
53583 64716 75529 86512 97623
4th Prize Rs.200/-
0167 0421 1238 1718 2185
2440 8198 8504 9214 9651
5th Prize Rs.100/-
1642 1917 2437 2877 2903
4832 5803 6399 7324 8534
6th Prize Rs.50/-
0058 1580 3215 4519 6477 8011
0197 1651 3330 5011 6727 8223
0211 1663 3337 5013 6850 8389
0262 1685 3370 5022 6954 8459
0372 1878 3486 5158 7104 8611
0832 2110 3495 5284 7167 8787
0854 2358 3719 5325 7262 8831
0914 2394 3736 5759 7297 9060
0988 2517 3863 5826 7307 9185
1041 2597 3891 5931 7327 9228
1129 2617 3931 6045 7381 9831
1152 2704 4058 6134 7416 9840
1240 2835 4252 6202 7492 9935
1265 2849 4295 6255 7850 9942
1397 3064 4327 6380 7900 9989
1424 3149 4355 6387 7934
1554 3169 4473 6430 7944

LION SERIES Dr No:7
1st Prize Rs.100000/- 241753
2nd Prize Rs.7000/- 74733
3rd Prize Rs.3500/-
17789 28587 39405 41421 52303
52845 63122 74237 85576 96554
4th Prize Rs.200/-
1157 1622 2025 3684 4052
4500 6164 7105 7355 9253
5th Prize Rs.100/-
2915 3269 4986 5962 6457
6963 8175 8243 8961 9835
6th Prize Rs.50/-
0069 1827 3077 4803 6801 8858
0090 2020 3078 4866 6812 8888
0167 2172 3083 5033 6891 8989
0180 2188 3107 5105 6920 9025
0191 2253 3150 5185 7048 9221
0393 2269 3187 5286 7313 9264
0414 2356 3318 5561 7369 9285
0561 2423 3472 5679 7450 9300
0620 2452 3484 5691 7498 9657
0763 2512 3633 5702 7510 9660
0945 2778 3652 5722 7674 9748
1095 2867 3792 5823 7726 9767
1199 2872 4213 5912 8287 9804
1265 2908 4289 6127 8482 9819
1426 2959 4292 6132 8603 9867
1444 2985 4301 6547 8644
1509 3027 4668 6655 8811

ABBLE SERIES Dr No:7
1st Prize Rs.100000/- 429839
2nd Prize Rs.7000/- 12998
3rd Prize Rs.3500/-
02377 12650 13086 14130 34154
59494 70976 77959 88339 96166
4th Prize Rs.200/-
0710 1222 2837 5159 5893
5997 8825 8874 9282 9798
5th Prize Rs.100/-
1986 3253 5366 6256 6785
6901 7351 8033 8739 9201
6th Prize Rs.50/-
0232 1858 3033 5569 6938 8518
0381 1873 3082 5594 6969 8625
0555 1971 3087 5724 6997 8673
0586 2006 3257 5821 6999 8999
0734 2096 3347 5845 7109 9143
0847 2218 3394 5872 7135 9265
0850 2236 3495 6036 7192 9479
0994 2406 3773 6254 7200 9621
1081 2488 3918 6354 7239 9682
1243 2502 4070 6402 7418 9685
1281 2532 4529 6436 7559 9692
1295 2642 4584 6501 7588 9860
1410 2794 4680 6502 7736 9912
1486 2802 4748 6661 8290 9947
1756 2932 4855 6668 8338 9967
1784 2942 5361 6836 8375
1856 2964 5500 6925 8385

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-8-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 197 పేజీలు: 12 వెల: 6.50

**డాక్టర్ హత్య కేసుపై దర్యాప్తు ముమ్మరం** 9లో

**వయనాడ్ బాధితులకు రూ. 6వేల అద్దె సాయం**

కొత్త సంస్కరణలతో

# కొంగ్రొత్త భారతం

శరవేగంతో సమ్మిళిత అభివృద్ధి వైపు..



బుధవారం సాయంత్రం జాతినుద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగంలో రాష్ట్రపతి ముర్ము**

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** అభివృద్ధిలో శరవేగంగా దూసుకువెళుతున్న భారత్ కొత్తసంస్కరణలతో నవీనశకానికి పునాదులు వేసుకుందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. పారిశ్రామిక అభివృద్ధి తోనే ఉపాధిరంగం మరింత మెరుగవుతుందన్న లక్ష్యంతో కృత్రిమ మేధ, సెమికండక్టర్స్ వంటి అనేక కొత్తరంగాలనుప్రోత్సహిస్తున్న ప్రభుత్వం మౌలికవనరుల అభివృద్ధికి కూడా అత్యంతప్రాధా న్యత ఇవ్వడంవల్లనే అభివృద్ధిచెందిన దేశంగా రూపాంతరం చెందేందుకు శరవేగంగా అడుగులు వేస్తోందన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ఆమె శుభాకాంక్షలు తెలిపి తన సందేశం ఇచ్చారు.

ఆర్థికరంగాన్ని మరింత బలోపేతంచేయడం, పెట్టుబడులకు ఆకర్షణీయ గమ్యస్థానంగా భారత్‌ను తీర్చిదిద్దడం వంటి అంశాలు భారత్‌ను మరింతగా అభివృద్ధివైపు నడిపిస్తాయన్నారు. సమ్మిళిత కృషి సాధనతో ధృఢమైన లక్ష్యాలను సాధించేందుకు భారత్ వడివడిగా అడుగులువేస్తోందని ప్రపంచం లోనే ఐదో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా భారత్ నిలుస్తోందన్నారు. న్యాయం సమానత్వం, స్వేచ్ఛ సౌభ్రాతృత్వంఅంశాల ఆధా >>2

విజయవాడ స్టేడియం

# స్వాతంత్ర్య వేడుకలకు రెడీ

## పతాకావిష్కరణ చేయనున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు14, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య దినోత్సవవేడుకలను గురువారం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందుకు అనుగుణంగా రాజధాని నగరం విజయవాడ(అమరావతి) నడిబొడ్డునున్న ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు. రాష్ట్ర స్థాయి స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఫుల్ >>2



స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా రంగురంగుల విద్యుత్ దీపాలతో సచివాలయ భవనాలను అలంకరించిన దృశ్యం




78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు
-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**ఆత్మాహుతి దాడికి కుట్ర!** 2లో

ఢిల్లీలో హై అలర్ట్

ప్రతిభ ఆధారంగానే

# నామినేటెడ్ పోస్టులు

-సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు14, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని సచివాలయాల్లో ఇసుక బుక్ చేసుకునే అవకాశం కల్పిస్తామని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఆన్‌లైన్‌తో పాటు ఈ సదుపాయాన్ని త్వరలో అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. అభివృద్ధి అజెండగా అధికారాన్ని కొనసాగించుకుంటూ రాష్ట్రాన్ని దేశంలోనే అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలబెట్టుకోవచ్చునని సూచించారు. మళ్లీ గెలవాలంటే నిత్యం ప్రజల్లో ఉండాల్సిందేనని తెల్చి చెప్పారు.

గ్రామ స్థాయి కార్యకర్తలతో బుధవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. హర్ ఘర్ తిరంగాల్లో భాగంగా ఇంటింటా జాతీయ జెండా ఎగరాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. 2019లో 151 సీట్లు గెలిచిన వాళ్లు 11 సీట్లుకు పరిమితమయ్యారంటే ఏ విధంగా పరిపాలించారో అర్థం చేసుకోవచ్చు, అందుకే అంతా 1995 మోడల్ పరిపాలన గుర్తు చేసుకోవాలన్నారు. ప్రతిభ ఆధారంగానే నామినేటెడ్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఇప్పటికే ఆ ప్రక్రియ కొనసాగుతోంది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం అన్న క్యాంటీన్లు ప్రారంభించబోతున్నాం, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ >>2




# నేటినుంచి అన్న క్యాంటీన్లు

## తొలిదశలో 100 ప్రారంభం

### కోటి రూపాయల విరాళం ఇచ్చిన నారా భువనేశ్వరి

**విజయవాడ, ఆగస్టు14, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు నేటి నుంచి పునః ప్రారంభమవుతున్నాయి. మొదటి దశలో 100 క్యాంటీన్లను ప్రారంభిస్తారు. తదుపరి దశలో మరో 100కిపైగా క్యాంటీన్లు ప్రారంభిస్తారు. రూ. 5లకే అల్పాహారం, భోజనం ఇక్కడ అందిస్తారు. ఈ క్యాంటీన్లు లాంఛనంగా గుడివాడలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభిస్తారు. ఈ క్యాంటీన్ల నిర్వహణ కోసం సిఎం చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి రూ. కోటి విరాళాన్ని ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ తరపున అందజేసారు. ఇందుకు సంబంధించి చెక్కును పురపాలక శాఖామంత్రి నారాయణకు ఆమె అందజేసారు. పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అన్న క్యాంటీన్లు ఎంతో గొప్ప కార్యక్రమం అన్నారు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అనేది ఎన్టీఆర్ నినాదమన్నారు. ఆయన స్ఫూర్తితోనే పేదల కడుపు నింపే కార్యక్రమానికి తాను ఈ విరాళం అందించామన్నారు.

ఎదల సంక్షేమానికి పలు కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రభుత్వానికి భువనేశ్వరి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అన్నా క్యాంటీన్లను స్వయం సమృద్ధితో నిర్వహించే దిశలో కార్యచరణ చేపట్టా మన్నారు. సిఎం నారా చంద్రబాబునాయుడు ఎక్స్‌వేదికగా రాష్ట్రంలో గురువారం నుంచి 100 వరకు అన్నా క్యాంటీన్లను ప్రారంభిస్తున్నా మన్నామన్నారు.. అన్న క్యాంటీన్లు నిర్వహణకు దాతల నుంచి విరాళాలు సేకరించేలా ప్రణాళికలు రూపొందించామన్నారు. అన్నా క్యాంటీన్లు ప్రారంభం, నిర్వాహణ ఏర్పాట్లుపై ఎక్కడి >>2


# పర్యాటకానికి పెద్దపీట

## గత ప్రభుత్వహయాంలో అడుగంటిన అభివృద్ధి

## ఒప్పందాల అమలులో గత ప్రభుత్వం విఫలం

## రాష్ట్రంలో ఎకో, టెంపుల్, బీచ్ టూరిజం అభివృద్ధికి అవకాశాలు పుష్కలం

### త్వరలో కొత్త టూరిజం పాలసీ: సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ, ఆగస్టు14, ప్రభాతవార్తప్రతినిధి:** టెర్రరిజం, నిర్లక్ష్య వైఖరి కారణంగా 2019-24 మధ్య నాటి పాలకులు అనుసరించినే రాష్ట్రంలో పర్యాటకరంగం పూర్తిగా దెబ్బతిన్నదని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయడు అన్నారు. కరోనా కంటే కూడా నాటి ప్రభుత్వ అసమర్థత వల్లనే టూరిజం రంగానికి ఎక్కువ నష్టం జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వ వైఖరి కారణంగా తెలుగుదేశం హయాంలో ఒప్పందం చేసుకున్న సంస్థలు గత 5 ఏళ్లలో వెనక్కి పోయాయని అన్నారు. టూరిజంలో ఆశించిన స్థాయిలో కొత్తగా పెట్టుబడులు రాలేదని సీఎం అభిప్రాయ పడ్డారు. రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధిపై మంత్రి కందుల దుర్గేష్, అధికారులతో సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ నాడు కాంపౌండ్ యాన్యువల్ గ్రోత్ రేట్ 20.6 శాతం వృద్ధి ఉంటే 2019-24 మధ్య 3.3 శాతానికి పడిపోయిందని అన్నారు. నాటి తెలుగుదేశం హయాంలో టూరిజం శాఖపై రూ.880 కోట్లు ఖర్చు చేయగా గత ప్రభుత్వం కేవలం రూ. 213 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందని అన్నారు. నాడు పెట్టుబడుల కోసం 190 సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుని రూ.1,939 కోట్ల పెట్టుబడులు సాధించామన్నారు. దీని ద్వారా 10,573 మందికి ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు. గత ప్రభుత్వం 117 ఒప్పందాలు చేసు కుంటే కేవలం 3 ప్రాజెక్టులు మాత్రమే కార్యరూపం దాల్చాయన్నారు.

నాడు టూరిజాన్ని ప్రమోట్ చేయడం కోసం 105 ఈవెంట్స్ చేపడితే గత ప్రభుత్వం కేవలం 44 ఈవెంట్స్‌ను మాత్రమే నిర్వహించిందని అన్నారు. రాష్ట్రంలో ఎకో, టెంపుల్, బీచ్ టూరిజం అభివృద్ధికి పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని నాడు ఒప్పందం చేసుకున్న ప్రాజెక్టులను మళ్లీ పట్టాలు ఎక్కించడంతో పాటు పెట్టుబడుదారులతో మాట్లాడి కొత్త ప్రాజెక్టులు తీసుకురావలని సిఎం అధికారులకు సూచించారు. టెంపుల్ టూరిజంకు రాష్ట్రంలో విస్తృత అవకాశాలు ఉన్నాయన్న సిఎం ఎకో టూరిజం అభివృద్ధికి అటవీ శాఖతో కలిసి పని చేయాలని అన్నారు. శ్రీశైలంలో టెంపుల్, వాటర్, అటవీటూరిజం డెవలప్‌చేయాలని సూచించారు. మన సంస్కృతి సాంప్రదాయాలు, >>2



బుధవారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సమక్షంలో టిడిపిలో చేరిన మేయర్, కార్పొరేటర్లు

ఒంగోలులో వైఎస్సార్సీకి బిగ్ షాక్

## నగర మేయర్ సహా 12మంది కార్పొరేటర్లు

# టిడిపిలో చేరిక

## ఒంగోలు కార్పొరేషన్ తెలుగుదేశం వశం

**ఒంగోలు, ఆగస్టు 14, ప్రభాతవార్త:** ప్రకాశం జిల్లా ఒంగోలులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతతో పాటు 12 మంది కార్పొరేటర్లు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. బుధ వారం ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ స్వగ్రామం అయిన నాయుడుపాలెంలో దామచర్ల జనార్ధన్ సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఇటీవలే కొంత మంది కార్పొరేటర్లు టిడిపిలో చేరగా తాజాగా మరో 12 మందితో సైకిల్ ఎక్కడంతో ఒంగోలు కార్పొరేషన్ టిడిపి వశమైంది. సార్వత్రిక ఎన్నికలకు ముందు జరిగిన ఒంగోలు కార్పొరేషన్ ఎన్నికల్లో వైఎస్సార్సీ ఘన విజయం సాధించింది. కాగా మొన్నటి ఎన్నికల్లో రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రావడం, ఒంగోలు ఎమ్మెల్యేగా టిడిపి అభ్యర్థి దామచర్ల జనార్ధన్ గెలుపొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ మేయర్ గంగాడ సుజాత, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కార్పొరేటర్లు అందరూ పార్టీలో వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. వారందరిని సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

తనను మంచి మెజార్టీతో గెలిపించినందుకు వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు. నగర ప్రజలకు నీటి ఎద్దడి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అభివృద్ధి కోసం అందరిని కలుపుకుని పోయి నగరాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. కార్పొరేటర్లందరూ తెలుగుదేశంలో చేరడంతో పనులు త్వరితగతిన పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధికి ఆటంకం ఉందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి నగర అభివృద్ధిపై సమావేశాలు >>2

హర్ ఘర్ తిరంగా..

## దేశభక్తిని నింపే కార్యక్రమం

- సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు14, ప్రభాతవార్తప్రతినిధి:** పజలందరికీ సిఎం చంద్రబాబు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. మహోజ్వల చరిత గల మన దేశ సమగ్రతను కాపాడటం అందరి కర్తవ్యమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు వరుసగా మూడో సంవత్సరం హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. ఇంటింటా జాతీయ జెండా అనే ఈ కార్యక్రమం విస్తృత కార్యక్రమంగా మారడం ఆనందకర విషయమని తెలిపారు. తెలుగు వారైన పింగళి వెంకయ్య రూపొందించిన మువ్వన్నెల జెండా ప్రతి ఇంటిపై రెపరెప లాడటం మనకు మరింత ప్రత్యేకం, గర్వకారణ మని కొని యాడారు. ప్రతి ఇల్లు కార్యాలయంపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని కోరారు. జాతీయ జెండాను సోషల్ మీడియా పేజీల్లో ప్రొఫైల్ పిక్‌గా పెట్టుకోవాలన్నారు.

వచ్చే ఎన్నికల్లో

# వైసిపిదే విజయం

## ఎన్నికల హామీలు అమలు చేయని చంద్రబాబు

### నీరుగారుతున్న శాంతిభద్రతలు: జగన్

**విజయవాడ. ఆగస్టు14, ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల ముందు ఎన్నో హామీలిచ్చిన సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేస్తున్నారని వైఎస్సార్సీ అధ్యక్షుడు జగన్ అన్నారు. ఈ మోసాలే జనాగ్రహానికి దారితీస్తాయని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మనదే విజయం. ఎందుకంటే మనం ఎవరినీ మోసం చేయలేదు. అబద్దాలు చెప్పలేదు అని పేర్కొన్నారు. ఉమ్మడి శాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో మాడుగుల, అనకాపల్లి, చోడవరం నియోజకవర్గాలకు చెందిన జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులతో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు నీరుగారిపోయాయి. గ్రామాల్లో కక్షలు పెంచుతున్నారు. ప్రభుత్వ బడుల్లో టోఫెల్ విధానం తీసేశారు. నేను అధికారంలో ఉండి ఉంటే రైతు భరోసా ఉండేది. పాఠశాలలకు వెళ్తున్న పిల్లల తల్లులకు అమ్మఒడి వచ్చేది. వసతి దీవెన ఇచ్చేవాళ్లం. మత్స్యకార భరోసా, వాహన మిత్ర కూడా ఇచ్చేవాళ్లం. మన ప్రభుత్వ హయాంలో ఆర్థిక సంక్షోభం ఉన్నా సాకులు చూపలేదు.

మాట తప్పకుండా మ్యానిఫెస్టో అమలు చేశాం. కోవిడ్ మహమ్మారి పీడించినా పథకాలు దాటేయాలని ఆలోచించలేదు అని పేర్కొన్నారు. ఎన్డీయేప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద >>2

పలు ఆస్పత్రుల వద్ద

## 'జూడా'ల ఆందోళన

**విజయవాడ, ఆగస్టు14, ప్రభాతవార్తప్రతినిధి:** కోల్‌కతాలో వైద్యురాలిపై హత్యాచార ఘటనను నిరసిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని పలు ఆసుపత్రుల్లో ఒపి సేవలను జూనియర్ డాక్టర్లు నిలిపివేశారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని ప్లకార్డులను ప్రదర్శించారు. మంగళగిరి ఎయిమ్స్‌లో జూనియర్ వైద్యులు ఆందోళన చేపట్టారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని ఒపి సేవలను బహిష్కరించారు. విజయవాడలో సిద్ధార్థ మెడికల్ కళాశాల వైద్య విద్యార్థులు, జూనియర్ డాక్టర్లు నిరసన ర్యాలీ నిర్వహించారు. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం నుంచి రామవరప్పాడు కూడలి మీదుగా ఈఎస్ఐ ఆసుపత్రి వరకు ఇది కొనసాగింది. ఈసందర్భంగా జూనియర్ డాక్టర్లు మాట్లాడుతూ తమన వృత్తి పరంగా కాపాడే రక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలుచేయాలని కోరారు. కోల్‌కతాలో జరిగినఘటనలో నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేదంటే దశల వారీ ఉద్యమం చేస్తామన్నారు.

16 మంది వెయిటింగ్

## ఐపిఎస్‌లకు మెమోలు

**విజయవాడ, ఆగస్టు14, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వెయిటింగ్ ఉన్న ఐపిఎస్ అధికారులు రోజూ హెడ్ క్వార్టర్లలో రిపోర్టు చేయాలని డిజిపి ఆదేశించారు. వెయిటింగ్‌లో ఉంటూ అందుబాటులో ఉండని సీనియర్ ఐపిఎస్‌లకు డిజిపి ద్వారకా తిరమలరావు మెమోలు జారీ చేశారు. వెయిటింగ్‌లో ఉండి హెడ్‌క్వార్టర్స్‌లో అందుబాటులో లేనివారికి మెమోలు ఇచ్చారు. ప్రస్తుతం వెయిటింగ్ ఉన్న డిజి ర్యాంకు అధికారులు పీఎస్సార్ ఆంజనేయులు, సునీల్ కుమార్ సహా >>2

# శరవేగంగా 'భద్ర' పునరుద్ధరణ



బుధవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

## మూడు గేట్లు తయారు చేస్తున్నాం: మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త బ్యూరో:** శరవేగంగా తుంగభద్ర డ్యాం గేటు పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంత్రి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. తుంగభద్ర డ్యాం 19 గేటు కొట్టుకొని పోయిన తర్వాత మంగళవారం నుంచి పనులు వేగవంతం చేయడమైందన్నారు. ఈ గేటు ప్రత్యామ్నాయ పనులలో భాగంగా చిన్న చిన్న గేట్లను తయారు చేయడం జరుగుతోందని, ఇందుకు మూడు గేట్లను తయారు చేసేందుకు మూడు కంపెనీలను కోరడమైందని, పనులను శరవేగంగా మూడు కంపెనీలు పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ రోజు సాయంత్రానికి లేదా రేపు ఉదయం కల్లా మొదటి గేటు డెలివరీ చేయబడుతుందని, అయితే అంత లోపల చేయాల్సినటువంటి పనులన్నీ చేపడుతున్నారన్నారు. డ్యాం వద్ద దిగి పని చేసు >>2

వార్త

తొందరపడి నిర్ణయాలకు రావడం అనే వ్యాయామాన్ని మాత్రమే మూర్ఖులు చేస్తుంటారు.

-విలియం కాంటన్

# రైతు బతుకుతో రాజకీయాలొద్దు!

'ఉత్తమ్ ఖేతీ, మధ్యం వ్యాపారి, అధమ్ ఉద్యోగి' అన్నారు వెనుకటికి పెద్దలు. ఏ కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉంటే అందులో తెలివిగల ఉత్తముడైన వాడిని వ్యవసాయంలోకి, మధ్యమంగా ఉన్నవాడిని వ్యాపారంలోకి, అధమంగా ఈ రెండు పనులు చేతకాని వాడిని ఉద్యోగంలోకి పంపాలని పాతకాలంలో పెద్దలు భావించేవారు. అలాగే చేసేవారు. కానీ ఈనాటి పరిస్థితులు అందుకు విరుద్ధంగా మారిపోయాయి. ఏ అవకాశం లేక, జీవనోపాధికి మరో దారిలేక విధిలేని పరిస్థితుల్లోనే వ్యవసాయంలో మిగిలిపోతున్నారు. స్వాతంత్య్రం సాధించి 77 సంవత్సరాలు పూర్తయినా సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించామని చెప్పుకుంటున్నా మరొకపక్క రైతుల సంక్షేమం, అభ్యున్నతే తమ ధ్యేయమని పాలకులు పదేపదే చెబుతున్నా రైతుల జీవనం మాత్రం రోజురోజుకు దినదిన గండంగా మారిపోతున్నది. వ్యవసాయం దైవాధీనంగా కొనసాగుతున్నది. వరుణదేవుడి దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితుల నుంచి అధికశాతం రైతులు నేటికీ బయటపడలేకపోతున్నారు. ఈ సమస్య, ఆ సమస్య అని కాదు. విత్తే దగ్గర నుంచి విక్రయించే వరకు అన్నీ సమస్యలే. ఈ సమస్యల సంక్షోభంలో వ్యవసాయరంగం రోజురోజుకు కూరుకుపోతున్నది. దేశవ్యాప్తంగా ఎందరో రైతులు ఆత్మహత్యల బాటపడుతున్నారు. అధికారంలో ఉన్నవారు మాత్రం పైకి ఏమనలేకపోయినా ఇందుకు తాము బాధ్యులం కాదన్నట్లుగా వ్యవహరించడం ఆనవాయితీగా మారిపోయింది. ప్రతిపక్షంలో ఉన్నవారు ఇది ప్రభుత్వం చేస్తున్న హత్యలే అంటూ విమర్శలు కురిపించడం, రైతు కుటుంబాలను పరామర్శించడం పరిపాటి అయింది. ప్రతిపక్షంలో ఉన్నవారు అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలవైపు దృష్టి సారిస్తారనుకోవడం భ్రమే అవుతుంది. ఎందరో నాయకులు పాదయాత్రలు చేసి రైతుల వద్దకు వెళ్లి కన్నీరు కార్చినవారే. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతులపై వలకబోసిన ప్రేమ,వాత్సల్యాలు, అధికారంలోకి రాగానే మరిచిపోతున్నారు, లేక మరిచిపోయినట్టు నటిస్తున్నారో. యాత్రలు, ఓదార్పులన్నీ అధికారంలో ఉన్నవారిని ఇరకాటంలో పెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు చేస్తున్నారనే వాదనలకు రోజురోజుకు బలం చేకూరుతున్నది. వాస్తవంగా నాయకులకు రైతుల సమస్యలు తెలియవా? ఈ సమస్యలు ఇప్పటికిప్పుడు కొత్తగా పుట్టుకువచ్చినవా? అధికారంలో ఉన్నప్పుడు వారు ఏం చేశారు? దశాబ్దాల తరబడి ఉన్న ఈ సమస్యను పరిష్కరించకపోగా అంతకంతకు పెంచడంలో నాయకుల పాత్ర లేదా?అన్నీ ప్రశ్నలే. అసలు వ్యవసాయ ప్రణాళిక ప్రారంభం నుంచే లోపాలతోనే మొదలవుతున్నది. వ్యవసాయం, బ్యాంకు తదితర సంబంధిత శాఖలకు చెందిన అధికారులు అందరూ కలిసి వ్యవసాయ ప్రణాళిక తయారు చేస్తారు. ఎరువులు ఎంత కావాలి? విత్తనాలు ఎన్ని కావాలి? బ్యాంకులు ఇచ్చే రుణాలు ఎంత ఇవ్వాలి? తదితర అంశాలన్నీ సుదీర్ఘంగా చర్చించి పక్కాప్రణాళిక తయారు చేసి ఆమోద ముద్ర వేస్తారు. స్వాతంత్య్రం వచ్చినప్పటి నుంచి ప్రతి సంవత్సరం జరిగే తంతే ఇది. అయితే ఈ ప్రణాళిక ఎవరి కోసం ఉద్దేశించబడిందో, ఎవరు ఆచరించాలో రైతులకే తెలియదు. వారిని సంప్రదించే పద్ధతి కూడా లేదు. కనీసం రైతు సంఘాల ప్రతినిధులకు కూడా అందులో ప్రవేశం లేదు. అధికారులు రాత్రింబవళ్లు కష్టపడి తయారు చేసే ప్రణాళిక వాస్తవంగా క్షేత్రస్థాయిలో రైతుల సాగుకు చాలా సందర్భాల్లోపొంతన ఉండడం లేదు. వర్షాలు, నీటి ఆధారాన్ని బట్టి ఏయే రకం పంటల విత్తనాలు వేయాలి? ఏ విత్తనం వాడాలి? తదితర అంశాలు రైతులు ఆయా ప్రాంతాల పరిస్థితులను బట్టి నిర్ణయించుకుంటారు. అందరూ ఊహించినట్టుగా రోహిణికార్తెలో వర్షాలు ఆరంభమై సకాలంలో చెరువుల్లోకి, కుంటల్లోకి నీరువస్తే విత్తే వంగడాలు వేరు.వర్షాలు ఆలస్యమై నీరు సమృద్ధిగా లేకపోతే వేసే విత్తనాలువేరు. ఇలా వర్షాల పరిస్థితులను బట్టి సాగు చేసుకుంటారు. ఇవన్నీ అధికారులకు తెలియంది కాదు.ఇక ఎన్ని ప్రోత్సాహకాలు ఇచ్చినా, సబ్సిడీ మీద విత్తనాలు అందిస్తామని చెప్పినా పప్పుదినుసుల సాగు తగ్గిపోతున్నది. అలాగే పత్తి పంట పెట్టొద్దు ప్రాణం మీదకు తెచ్చుకోవద్దని ఎందరు ఎన్ని విధాలుగా చెప్తున్నా కూడా చావో బతుకో పత్తిలోనే తేల్చుకోవాలనే ధ్యేయంతో ఎక్కువ పత్తిసాగుకే మొగ్గుచూపుతున్నారు. ఇతర పంటల కంటే పత్తి సాగు పెరిగిపోతున్నది. ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులు పత్తి, మిర్చి తదితర వాణిజ్యపంటల రైతులే ఎక్కువ శాతం మంది ఉన్నారనే విషయం అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఇక వ్యవసాయానికి మూలం విత్తనాలు. ఆ విత్తనాలే నకిలీ, నాసిరకమై రైతుల ప్రాణాలు తీస్తున్నాయి. విత్తనాల తయారీ, అమ్మకాలు అన్నీ ఒక మిధ్యగా తయారైనాయి. విత్తన చట్టంఉన్నా అది రైతుల కంటే దళారులకే ఉపయోగపడేలా ఉందని, దాన్ని మార్చాలని రైతులు ఏనాటి నుంచో విజ్ఞప్తుల మీద విజ్ఞప్తులుచేస్తున్నా ఇప్పటివరకు పట్టించుకోవడం లేదు. ఇలాంటి ఎన్నో సమస్యలతో అతలాకుతలం అవుతున్న రైతాంగంపై ఇటీవల కాలంలో కూలీలకొరత మోయలేని భారంగా తయారైంది. ఉపాధి హామీ పథకం ఏమేరకు ఎంతమందికి ఉపయోగపడిందేమోకానీ వ్యవసాయరంగంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఇలా విత్తే దగ్గర నుంచి పంటలు విక్రయించేవరకు అన్నీ సమస్యలే. రైతుల బతుకులతో సాగుతున్న రాజకీయ క్రీడ కొనసాగినంత కాలం వారి సమస్యలకు పరిష్కారం దొరకదేమో.

ఓరిమికి అపారమైన శక్తి ఉంది. దండించే అధికారం ఉన్నా దండించకపోవడం నిజమైన ఓర్మి.



మహాత్మాగాంధీ

ఏ పని అయినా తరచూ చేస్తూంటేనే ఒక అలవాటుగా మారుతుంది. ఆ అలవాటును కొనసాగిస్తే మనసులో పాతుకుపోతుంది.



ఎడ్వర్డ్స్

# ప్రజావాక్కు



## పతాకాన్ని భద్రపరచాలి

రాబోయే స్వతంత్ర దినోత్సవం కోసం ప్రధాని హర్‌ఘర్‌కి తిరంగా అనే నినాదాన్ని ఇచ్చారు. ఇది శుభదాయకం. దేశ ఉన్నతిని పెంపొందించే విధంగా ఇంటింటా జాతీయ పతాకాన్ని ఎగరవేయడం మనకు ఎంతో ఆనందకరం. కానీ ఈ పతాకాన్ని చాలా మంది ఇళ్లపై అలాగే రోజులు, నెలల పాటు వదిలేస్తున్నారు. దానివల్ల జాతీయ పతాకం ఎండకు ఎండి వానకు తడిసిరంగు వెలిసిపోవడం మాసిపోవడం జరుగుతుంది. అందువల్ల ప్రజలు పంద్రాగస్టు సాయంకాలం కచ్చితంగా పతాకాన్ని జాగ్రత్తగా తొలగించి ఇంట్లో భద్రపరచాలి. ఇలా చేయడం వల్ల జాతీయ పతాకాన్ని దేశాన్నిగౌరవించిన ఉత్తమపౌరులుగా మిగులుతాం.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై దృష్టిపెట్టాలి

భారత గ్రామీణ ఆర్థికవ్యవస్థవైపు నుండి భారత్ ప్రయాణం చేయాల్సిన అవసరం ఉంది. దానికి అనుసంధానం చేస్తూ ప్రభుత్వం ఇప్పుడు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇచ్చిన ప్రధాన మంత్రి పట్టణ ఆవాస్ యోజన ఒక మెలి మలుపుగా పరిగణించవచ్చు.ఎలాగైతే బ్రిటిష్ కాలంలో మధ్యతరగతి వర్గం వచ్చిందో అలాగే ఆహార భద్రత చట్టం తరువాత, ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ యోజన లాంటి పథకాల తరువాత చాలా మంది ప్రజలు ఆహారం కోసం తండ్లాట ముగిసి నిజ ఆదాయం కోసం ఉరుకులాట మొదలైంది. ఆ నిజ ఆదాయం సముపార్జించడంలో అందుకు తగినఆదాయ వనరులను కల్పించడంలో విఫలంఅయినట్టుకనపడుతుంది.

-భారత అవినాష్, జనగామ

## విజ్ఞాన సముపార్జన అవసరం

బ్రిటిష్ వారి నుండి భారతదేశానికి స్వాతంత్య్రం తేవడానికిదాదాపు మూడువందల సంవత్సరాలు పట్టింది. కానీ బ్రాహ్మణ భావజాలంనుండి బయటపడడానికి ఎన్ని వేల సంవత్సరాలు పడుతుందో అర్థంకావడం లేదు. ప్రపంచంలోఅన్నిచోట్ల వ్యాపారస్తుడే ధనార్జన చేస్తూ ఉన్నాడు. ఉపాధి కల్పిస్తూ ఉన్నాడు. సామాన్యులకే ఊడిగం చేయిస్తున్నాడు. రాచరిక పరిపాలన ప్రపంచంలో నేడు లేనే లేదు. ప్రజాస్వామ్యం,చదువులేని,తప్పుడు మాటలు వినే వాళ్ల చేతుల్లో చాలా ప్రమాదాకరమైన పరిస్థితుల లోనికి తీసుకువెళుతుంది. విజ్ఞాన సముపార్జన అవసరం.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## తప్పుల్లేకుండా ఓటరు జాబితా చేయాలి

స్థానిక ఎన్నికల నిర్వహణపై పంచాయతీ ఎన్నికలకు సంబంధించి కసరత్తుసైతం ప్రారంభంచేయాలి. ఎన్నికల నిర్వహణలో ప్రధానమైన వార్డుల విభజనపై ప్రభుత్వం మొదటగా దృష్టి సారించాలి.ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటరు జాబితాను తయారు చేయాలని అధికారులు ఇందుకు సంబంధించి ఇటీవల జిల్లాల్లో ప్రజాపాలనలో కంప్యూటర్ ఆపరేటర్లు జిల్లాల్లోని ఎంపిడీవో, ఎంపివోలు, పంచాయతీ కార్యదర్శులకు గతంలో తప్పులుగా ఎంటర్ చేశారు.ఎన్నికల సంఘం నుంచి నియోజకవర్గం, మండలాలు, గ్రామాలవారీగా ఓటరు జాబితా రాగానే వార్డుల వారీగా విభజన చేయాలి. ఒకే కుటుంబం అంతా ఒకే దగ్గర ఓటు వేసేలా సౌకర్యాలు కల్పించాలి.

-సింగు. లక్ష్మీనారాయణ, కొత్తపల్లి, కరీంనగర్

## యువతలో మార్పు రావాలి

నేటి సమాజంలో యువత ఎక్కువగా మత్తుపదార్థాలు, మద్యానికి బానిసలుగా మారుతూ భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారు.మత్తు పదార్థాలకు బానిసలుగా మారి నేర ప్రవృత్తివైపు ఆలోచనలు చేస్తూ అనేక నేరాలకు పాలుపడుతున్నారు. ఇటు కుటుంబం చిన్నాభిన్నం అవుతుంది. అటు వ్యవస్థను కలుషితం చేస్తున్నారు. చట్టాలు, వ్యవస్థలు యువతలో మంచి మార్పులు తీసుకురాలేకపోతున్నాయి. నేటి యువత ఆలోచనలకూఅనుగుణంగా చట్టాలలో మార్పులు చేయకపోవడం కూడా ఒక ప్రధానకారణం.మార్పులను స్వీకరించి అమలు చేయకపోతే విద్యావ్యవస్థ పతనానికి దారితీస్తుంది. ప్రతి కాలేజీలో నెలకు ఒక్కసారి చెడు అలవాట్ల మీద, భవిష్యత్తు పట్ల ఉండాల్సిన బాధ్యతల పట్ల అవగాహనా సదస్సులు నిర్వహించాలి.

-డాక్టర్ వై.సంజీవ కుమార్, హైదరాబాద్

## జాగ్రత్త వహించాలి

కేన్సర్ల విజృంభణకు కారణమైన 34 కారణాల్లో ధూమపానం, మద్యపానం, వాయుకాలుష్యం ముందు వరసలో నిలుస్తాయి. కాబట్టి ధూమపానం, మద్యపానం జోలికి ఎవరూ వెళ్లకూడదు. ఒకవేళ ఎవరికైనా ఈ అలవాటు ఉన్నా ఈ కాలుష్యానికి దూరంగా ఉండాలి. వాయుకాలుష్యం జరగకుండా జాగ్రత్త వహించాలి. ధూమపానం,మద్యపానం వల్ల ఆరోగ్యాలపై ప్రభావం పడుతుంది. కేవలం తాగేవారికే కాకుండా వారి పక్కనున్నవారిపై కూడా ప్రభావం చూపుతుంది.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# స్వతంత్ర భారతం -త్యాగాలకు ప్రతిరూపం

**నేటికీ దేశంలో అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. ఆర్థిక అంతరాలు తారాస్థాయిలో ఉన్నాయి. అవినీతిజాఢ్యం అలాగే ఉంది. చాలామందికి సరైన విద్యావకాశాలు, ఉపాధి అవకాశాలు అందని ద్రాక్షలా ఊరిస్తున్నాయి. పేదరికం సమసిపోలేదు. భారత్‌కు పొరుగు పోరుతప్పడం లేదు. శత్రుదేశాలు పొంచిచూస్తున్నాయి. భారత వలన ప్రయోజనం పొందిన దేశాలు కూడా భారత్‌పట్ల సరైన దృక్పథంతో మెలగడంలేదు. ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన పరిణామాల పట్ల భారత్ జాగరూకత వహించాలి. పాక్, చైనా దేశాలను కట్టడి చేయ డంలో భారత్‌కు ప్రపంచ దేశాలతో మరింత సాన్నిహిత్యం అవసరం. భారత్ తన ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకుని, ప్రజాస్వామ్యస్ఫూర్తితో ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయం కావాలి.**



సుంకవల్లి సత్తిరాజు

స్వతంత్ర భారతదేశం 77 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని 78వ వసంతంలోకి అడుగు పెడుతున్న శుభసందర్భంలో ఈ నేలపై స్వేచ్ఛావాయువులు ప్రసరించడానికి ప్రాణత్యాగాలు చేసిన అకుంఠిత దేశభక్తుల స్మృతికి ఘనంగా నివాళులు అర్పించడం మన కనీస ధర్మం. నాటి మన నాయకుల నిస్వార్థమైన దేశభక్తిని పార్టీల పేరుతోనో, వారు అనుసరించిన మార్గాలు, సిద్ధాంతాల పేరుతోనో కించపరచడం సబబుకాదు. స్వాతంత్య్ర సాధనంలో భిన్నమైన సిద్ధాంతాలు, విభిన్నమైన ఆలోచనలు కలిగి ఉన్నప్పటికీ, వారిలోని భావవైరుధ్యాలు దేశ స్వాతంత్య్రానికి అడ్డురాలేదు. ఒక్కో వీరుడు ఒక్కొక్క మార్గాన్ని అనుసరించినా, వారి గమ్యం మాత్రం ఒక్కటే. అదే స్వాతంత్య్ర భారతం. స్వాతంత్య్రోద్యమ సమయంలో భారతదేశంలో అనేక మంది మహనీయులు నాటికాలంలో నాటుకుపోయిన అనేక సాంఘిక రుగ్మతలను రూపుమాపడానికి తమ రచనల ద్వారా ప్రసంగాల ద్వారా, ప్రజలను చైతన్యపరచడం ద్వారా దేశ పునర్నిర్మాణంలో, సాంఘిక దురాచారాలను పారద్రోలడంలో విశేష కృషి చేశారు. ఒకవైపు ఆంగ్ల వలస పాలకుల అరాచకాలపై పోరాడుతూనే,మరోవైపు దేశ ప్రజల మధ్య నెలకొన్న అనైక్యతను పోగొట్టడానికి ప్రయత్నించారు. అజ్ఞానంలో మగ్గిపోతున్న దేశ ప్రజలను విద్యావంతులను చేయడానికి విద్యాలయాలను ఏర్పాటు చేసి అక్షరాస్యత కోసం శ్రమించారు. బాల్యవివాహాలను నిషేధించి, వితంతు వివాహాలను ప్రోత్సహించడానికి, కన్యాశుల్కం, సతీసహగమనం వంటి అసాంఘికమైన చర్యలను రూపుమాపడానికి, స్త్రీ విద్య కోసం స్వాతంత్య్రోద్యమ కాలంలోనే బీజంపడింది. రాజారామ్మోహన్ రాయ్, స్వామి వివేకానంద, ఈశ్వరచంద్ర విద్యాసాగర్, అంబేద్కర్, సావిత్రిబాయి పూలే వంటి సంఘసంస్కర్తలు స్వాతంత్య్రోద్యమానికి తమ సహకారం కొనసాగిస్తూనే దేశంలో పేరుకుపోయిన అనేక దురాచారాలను,రుగ్మతలను, మూఢవిశ్వాసాలను పారద్రోలడంలో చాలా వరకు కృతకృత్యులైనారు. కందుకూరి వీరేశలింగం,గురజాడ అప్పారావు వంటి సంఘసంస్కర్తలు, సాహితీ స్రష్టలు తమ రచనల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయడంలోఎంతగానో సఫలీకృతులైనారు. భారత స్వాతంత్య్ర సమరంలో పలు ఉద్యమాలు కీలక భూమిక పోషించాయి. స్వాతంత్య్ర కాంక్ష రగిలించాయి. 1920 ఆగస్టులో ప్రారంభించిన సహాయ నిరాకరణోద్యమం సుమారు 17 నెలల పాటు కొనసాగింది. ఈ ప్రధాన ఉద్యమం ద్వారా ప్రజల తీవ్రమైన స్వరాజ్య కాంక్షను తెల్లదొరలకు తెలియచెప్పడం జరిగింది. విదేశీ వస్తువుల బహిష్కరించాలన్న మహాత్మాగాంధీ పిలుపుకు విశేషమైన స్పందన వచ్చింది. ప్రజాఉద్యమాలను కఠినంగా అణచివేయడానికి బ్రిటిషు వలస ప్రభుత్వం అత్యంత క్రూరమైన రౌలత్ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఎలాంటి విచారణ లేకుండా ఉద్యమకారులను రెండు సంవత్సరాలు కఠినంగా నిర్బంధించే హక్కు రౌలత్ చట్టం ద్వారా తెల్లదొరలకు సంక్రమించింది. ఈచట్టం 1919 మార్చి 21న అమల్లోకి వచ్చింది. ఈ ఉద్యమాల్లో అరెస్టు కాబడి, విడుదలయ్యే వ్యక్తులు ఎలాంటి ప్రజాకార్యకలాపాలు చేపట్టకుండా నిషేధం విధించబడింది. ఇది నాటి కాలంలో నల్లచట్టంగా పేర్కొనబడింది. ప్రజా ఉద్యమాలు తీవ్రం కావడంతో ఈ చట్టం రద్దుచేయబడింది. 24 రోజులపాటు సాగిన గాంధీజీ ఉప్పు సత్యాగ్రహం కోట్లాదిమంది భారతీయుల్లోస్వాతంత్య్రం సాధించాలన్న స్ఫూర్తిని కలిగించింది. దండిలో ముగిసిన ఉప్పు సత్యాగ్రహం దండి సత్యాగ్రహంగా పిలవడింది. గాంధీజీ ప్రారంభించిన శాసనోల్లంఘన ఉద్యమం సుమారు నాలుగు సంవత్సరాలు కొనసాగింది. ఆశించిన ఫలితాలు లేక ఉద్యమానికి ముగింపు పలకవలసి వచ్చింది.ముల్లును ముల్లుతోనే తీయాలని, భారతీయుల సహనాన్ని ఆంగ్ల



పాలకులు అసమర్థతగా భావించి, అరాచకం సృష్టిస్తున్న నేపథ్యంలో తనకంటూ ఒక సైన్యం తయారు చేసుకుని ఆంగ్లేయుల గుండెలదిరేలా తెల్లదొరలపై విప్లవ శంఖారావాన్ని దిక్కులు పిక్కటిల్లేలా ప్రతిధ్వనింప చేసి, కోట్లాదిమంది భారతీయుల హృదయాల్లో ఈనాటికీ ఒక అరుదైన యోధుడిగా నేతాజీ గుర్తింపబడడం విశేషం. బోస్ మరణం నేటికీ ఒక మిస్టరీగానే మిగిలింది. 'ఆజాద్ హింద్ ఫౌజ్'ను స్థాపించి, భయమంటే తెలియని వీరునిగా ఆంగ్ల మర ఫిరంగులను తునాతునకలు చేసిన నేతాజీ నిజంగానే మరణం లేని మహావీరుడిగా ప్రజల హృదయాల్లో సజీవంగా మిగిలే ఉన్నాడు. ఇలా ఎంతో మంది నాయకులు తమదైన శైలిలో దేశ స్వాతంత్య్రం కోసం అహర్నిశలు పాటుపడ్డారు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, ఖుదీరాం బోస్ వంటి వారు కోట్లాది మంది భారతీయుల ఊపిరి నిలబెట్టడానికి తమ ఊపిరిని ఉరికంబమెక్కించిన ధీరులుగా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. భారతీయుల స్వరాజ్యకాంక్షను పాశవిక చట్టాలతో అణచివేయాలని భావించి జలియన్ వాలాబాగ్‌లో నరమేథం సాగించిన తెల్లదొరలు రెండవ ప్రపంచ యుద్ధం నాటికి భారతీయుల చెప్పుచేతుల్లోకి వచ్చారు. రెండవ ప్రపంచ యుద్ధంలో భారతీయుల సహకారం అర్థించారు. ప్రపంచ యుద్ధాలతో హడలెత్తిపోయి, భారతీయుల స్వాతంత్య్ర సమరాగ్ని జ్వాలల్లో శలభాల్లా మాడిపోయి, రవి అస్తమించని బ్రిటిషు సామ్రాజ్య పునాదులు కదిలిపోతున్న తరుణంలో చేసేదిలేక భారత్‌కు స్వాతంత్య్రం ప్రకటించి పలాయనం చిత్తగించారు. దేశం విడిచిపోతూ భారత జాతి ఐక్యతను దెబ్బతీశారు. కుల, మతాల మధ్య చిచ్చుపెట్టారు. పాకిస్తాన్ భారతదేశం నుండి విడిపోవడానికి మహ్మద్ అలీ జిన్నాతోపాటు ఆంగ్ల పాలకుల విభజన సిద్ధాంతం కూడా ప్రధానపాత్ర వహించింది. ఏదిఏమైనప్పటికీ సుదీర్ఘ పోరాటాల ఫలితంగా, వీరుల త్యాగాలకు ప్రతిఫలంగా భారత దేశం స్వేచ్ఛావాయువులు పీల్చుకున్నది. స్వాతంత్య్రోద్యమం నాటితరం సాగించిన అసమాన పోరాటం ఇది నేటి తరానికి చరిత్రగా మిగిలింది. చరిత్రను మరువడం ద్రోహం.గత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో నిక్షిప్తం చేయాలి. దేశం పట్ల భక్తి భావం ప్రతి ఒక్కరిలో జ్వలింప చేయాలి. ప్రతి ఒక్కరూ స్వార్థచింతన పక్కనబెట్టి దేశ క్షేమం పట్ల ఆసక్తి చూపాలి. దేశం బాగుంటేనే ప్రజలంతా బాగుంటారు. నాటితరం నాయకులు చేసిన సేవలు గుర్తెరిగి ప్రవర్తించాలి. చరిత్రను మరువడం మనల్ని మనం కించపరుచుకోవడమే. దేశానికి నాటి చరిత్ర అందించిన సందేశాన్ని నేటి యువతకు గుర్తు చేయాలి. అన్యాయం,అధర్మం, ద్రోహం,అరాచకం, అంగబలం, అర్థబలం, ఆయుధబలంతో మదపుటేనుగుల్లా చెలరేగే ఆంగ్ల పాలకులు ఒకవైపు, శాంతి, సహనం, ధర్మం, న్యాయం గుండెధైర్యం, ఆత్మాభిమానంతో భారతీయులు మరొకవైపు. ఇరుపక్షాల మధ్య సమాన స్థాయిలో పోరాటం సాగే పరిస్థితులు లేవు.అయినప్పటికీ ధర్మమే జయిస్తుందనే భారతీయుల విశ్వాసమే గెలిచింది. వీరుల త్యాగాలు ఫలించాయి. శతాబ్దాల భారతీయుల స్వప్నం నెరవేరింది. బోస్, భగత్ వంటి విప్లవ వీరులు ఒకవైపు గాంధీ, నెహ్రూ వంటి నాయకులు అహింసాయుత ఉద్యమాలతో మరొకవైపుభారత దేశం ఉద్యమాలతో హోరెత్తిపోయింది. ఒకటే గమ్యం ఒకటే లక్ష్యం దిశగా సాగిన నాటి స్వాతంత్య్రవీరుల చరిత్ర చిరస్మరణీయం. ఏఒక్క వీరునిత్యాగాన్ని విస్మరించినా అది మహాపరాధమే అవుతుంది. స్వాతంత్య్రం సిద్ధించిన తర్వాత 77 సంవత్సరాల స్వపరిపాలనలో ఎన్నో ఒడిదుడుకులను అధిగమించాం. ఆకలి,దరిద్రం, నిరుద్యోగం, నిరక్షరాస్యత వంటి సమస్యలను చాలా వరకు అధిగమించాం. ఇప్పటికీ పేదరికం, నిరుద్యోగం వంటి సమస్యలున్నప్పటికీ నాటికీ, నేటికీ చాలా వ్యత్యాసముంది. దేశం పలురంగాల్లో స్వయం స్వావలంభన సాధించింది. ఇతర దేశాల మీద ఆధారపడే రోజుల నుండి, ఇతర దేశాల తలరాతలను మార్చే స్థితికి భారత్ చేరుకుంది. అప్పటి ప్రధాని పి.వి నరసింహారావు చేపట్టిన ఆర్థిక సంస్కరణలతో భారత్‌లో విద్య, ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి. అలాగని భారత్‌లో పరిస్థితులన్నీ సజావుగా ఉన్నాయని, సమస్యలన్నీ తీరిపోయాయని చెప్పలేం. నేటికీ దేశంలో అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. ఆర్థిక అంతరాలు తారాస్థాయిలో ఉన్నాయి. అవినీతిజాఢ్యం అలాగే ఉంది. చాలామందికి సరైన విద్యావకాశాలు, ఉపాధి అవకాశాలు అందని ద్రాక్షలా ఊరిస్తున్నాయి. పేదరికం సమసిపోలేదు. భారత్‌కు పొరుగు పోరు తప్పడం లేదు. శత్రుదేశాలు పొంచి చూస్తున్నాయి. భారత వలన ప్రయోజనం పొందిన దేశాలు కూడా భారత్ పట్ల సరైన దృక్పథంతో మెలగడం లేదు. ఇటీవల బంగ్లాదేశ్‌లో జరిగిన పరిణామాల పట్ల భారత్ జాగరూకత వహించాలి. పాక్, చైనా దేశాలను కట్టడి చేయడంలో భారత్‌కు ప్రపంచ దేశాలతో మరింత సాన్నిహిత్యం అవసరం. భారత్ తన ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచుకుని, ప్రజాస్వామ్యస్ఫూర్తితో ప్రపంచ దేశాలకు ఆదర్శప్రాయం కావాలి. •

# అధిక పనిగంటలు 'భార' మేనా!

ఫిరోజ్ ఖాన్

అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థలో పోటీ పడాలంటే యువకులు వారానికి 70గంటలు పని చేయాలని ఇటీవల ఓలా సిఇఒ వ్యాఖ్యానించారు. గతంలో కూడా ప్రముఖ సంస్థ అధినేత ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. అయితే ఇక్కడ కేవలం అభివృద్ధి, వ్యాపార ప్రయోజనాలు మాత్రమే కనిపిస్తున్నాయని, వాటి వల్ల కార్మికులు, ఉద్యోగుల ఆరోగ్యాలపై పడే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకోవడం లేదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. 70గంటలు పనిచేస్తే అనేక తీవ్రమైన వ్యాధులు వస్తాయని, అకాల మరణం ముప్పు కూడా పెరుగుతుందని న్యూరాలజిస్టులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే 55గంటల కంటే ఎక్కువ పనిచేయడం వల్ల ప్రపంచ వ్యాప్తంగా యేడాదికి ఎనిమిది లక్షలమంది మృతి చెందుతున్నట్లు డబ్ల్యుహెచ్ఒ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. ఇందులో మూడొంతుల మంది మధ్య వయస్కులు లేదా అంతకన్నా పెద్దవారేనని తేలింది. అధికగంటలు పని విధానం ఆసియాలో ఎక్కువగా, ఐరోపాలో తక్కువగా ఉన్నది. ప్రపంచంలో తొమ్మిది శాతం కంటే ఎక్కువగా పిల్లలు, పెద్దలు సాధారణం కంటే అధిక గంటలు పనిచేస్తున్నారు. అంతర్జాతీయ కార్మిక సంస్థ నివేదిక ప్రకారం వారానికి 47.7 గంటలు పనిచేసే కార్మికులు ఉన్న దేశాల జాబితాలో భారత్ ఏడో స్థానంలో ఉన్నది. మరోవైపు కరోనా తర్వాత వర్క్‌ఫ్రమ్ హోమ్ కల్చర్ స్టార్ట్ కాగా, ఇంటి నుంచి చేసే వారు సగటున 3.6 గంటలు ఎక్కువ సేపు విధి నిర్వహణలో ఉంటున్నారని తేలింది. ఆర్గనైజేషన్ ఫర్ ఎకనామిక్ కో ఆపరేషన్ అండ్ డెవలప్‌మెంట్ గణాంకాల ప్రకారం అధిక పనిగంటల విషయంలో మొత్తం 187దేశాల్లో భారతదేశానిది 136వ ర్యాంకు. భారతీయ శ్రామికులు సగటున యేటా 1660 గంటలు పనిచేస్తూ 2,281 డాలర్ల మేర తలసరి జిడిపి అందిస్తున్నారు. వ్యాపార, పారిశ్రామిక వేత్తలు అధిక పని గంటలకే ఓటు వేస్తున్నారు. 'బాగా తినండి దృఢంగా ఉండి. అలాగే రోజుకు 18 గంటలు పనిచేయండి' అంటూ బాంబే షేవింగ్ కంపెనీ సీఇఒ శంతను దేశ్‌పాండే గతంలో లింక్డిన్‌లో పోస్ట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. చైనాకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అలీబాబా వ్యవస్థాపకుడు జాక్‌మా 996 అనే రూల్‌ను ప్రతిపాదించారు. దాని ప్రకారం ఉద్యోగులు వారంలో ఆరురోజుల పాటు ఉదయం 9 గంటల వరకు పనిచేయాలని సూచించారు. ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన సమయంలో ఎలాన్‌మస్క్ కూడా సంస్థ మనుగడ కోసం వారానికి వంద గంటలు పనిచేయాలని ఉద్యోగులకు మెయిల్ చేశారనే చర్చ జరిగింది. ఆరు రోజుల పనిదినాల ఉద్యోగాల్లో వారానికి 79 గంటలు పనిచేస్తే రోజుకు 14 గంటలు పనిచేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాల్లో 8 గంటల పనితో ఆరు రోజుల పని నిర్వహణతో వారానికి 48 గంటలు పనిచేస్తున్నారు. అదే ప్రైవేట్ కార్యాలయాల్లో రోజుకు పది గంటల పనితో వారానికి 60 గంటలు పనిచేయిస్తున్నారనే చర్చ ఉన్నది. వారానికి 55 లేదా అంతకంటే ఎక్కువ గంటలు పని చేయడంవల్ల హార్ట్‌స్ట్రోక్ వచ్చే ప్రమాదం 35 శాతం పెరుగుతుందని ఆరోగ్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. 35-40 గంటలు పని చేసేవారితో పోలిస్తే, హార్ట్ డిసీజ్‌తో మరణించే ప్రమాదం 17శాతం ఎక్కువని చెబుతున్నారు. సుదీర్ఘ పనిగంటలు అధిక బరువు, ప్రీ డయాబెటిస్, టైప్2 మధుమేహం వంటి ప్రమాదాన్ని కూడా పెంచుతాయని పేర్కొంటున్నారు. వారానికి 69లేదా అంతకంటే ఎక్కువ గంటలు పనిచేసే వ్యక్తులు వారానికి 40 గంటలు పనిచేసే వారికంటే తీవ్రమైన నిస్పృహ లక్షణాలను కలిగిఉంటారని వివరిస్తున్నారు. అంతేకాకుండా ఐటి, టేబుల్ వర్క్ లాంటి ఉద్యోగాలు చేసే వారు పది గంటల కంటే ఎక్కువగా కూర్చుంటే మెదడుకు రక్త ప్రసరణ తగ్గడం, ఏకాగ్రత కోల్పోవడం, పనులపై దృష్టి పెట్టకపోవడం, డిప్రెషన్, యాంగ్జయిటీ, ఒత్తిడిస్థాయి పెరగడం, హార్ట్ ఎటాక్ వచ్చేప్రమాదం ఉంది. పురుషులతో పోలిస్తేమహిళలు అలా అధిక సమయం పనిచేయడం చాలాకష్టం.ఇంటిపనికి సంబంధించి పురుషుల కంటే మహిళలు రెట్టింపు సమయం వెచ్చిస్తారు. దీంతో పురుషులతో పోలిస్తే వారికి రెస్ట్ తీసుకునే సమయం 24 శాతం తక్కువగా ఉంటుంది. •

# పారిస్ పతకాల పట్టికలో మనమెక్కడ?

గుర్రం రాంమోహన్ రెడ్డి

ప్రపంచ క్రీడ వేదికపై భారత కీర్తి పతాకం ఎగురుతుందని ఆశించాం. ఒలింపిక్స్ క్రీడ సమరంలో బంగారు పతకం లేకుండానే భారత క్రీడాకారులు వెనుదిరిగారు. రెండు అంకెల పతకాలు సాధించి విశ్వవేదిక శిఖర స్థాయిలో క్రీడాకారులు నిలుస్తారని ఆశించాం. టోక్యోలో జరిగిన ఒలింపిక్స్ క్రీడలో భారత్ 71స్థానంలో నిలువగా జులై 26 నుంచి ఆగస్టు 11 వరకు పారిస్‌లో జరిగిన క్రీడలో భారత్ 71వ స్థానంలో నిలిచిందంటే క్రీడ రంగాన్ని ఎలా మన పాలకులు ప్రోత్సహిస్తున్నారో అర్థమవుతుంది. ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారులకు ప్రోత్సహించలేకనా, రాజకీయ క్రీనీడ ఆవరించడం వల్లనా భారత క్రీడలు ఈ స్థాయికి చేరాయన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఐర్లాండ్, నెదర్లాండ్, కెన్యా, హంగేరి, నార్వే, ఉజ్బేకిస్థాన్ లాంటి చిన్నచిన్న దేశాలు పతకాలు సాధించి, పతకాల పట్టికలో అగ్ర భాగాన ఉంటే భారత్ మాత్రం ఆరు పతకాలతో 71వ స్థానంలో ఉంది. అంటే తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా 117 మంది అథ్లెట్లతో పారిస్‌కు క్రీడాకారులు వెళ్లిన అథ్లెట్లలో ఒక్క బంగారు పతకం సాధించని పరిస్థితి. 2020లో జపాన్ రాజధాని టోక్యోలో జరిగిన 32వ ఒలింపిక్‌లో ఏడు పతకాలు భారత క్రీడాకారులు సాధిస్తే, పారిస్ 33ఒలింపిక్స్‌లో ఒకటి రజతం, 5 కాంస్యం అంటే ఆరు పతకాలతో భారత క్రీడాకారులు భారత గడ్డపై అడుగు పెట్టారు. 19రోజుల పాటు పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో 205దేశాల అథ్లెట్లు, 32 క్రీడాంశాలు, 35 క్రీడా వేదికల్లో క్రీడలు నిర్వహించారు. 91 దేశాలు పతకాలు సాధిస్తే భారత్ స్థానం 71 అంటే క్రీడాభిమానులను తీవ్ర నిరాశపర్చిందని చెప్పక తప్పదు. పతకాల పట్టికలో 126 పతకాలతో అమెరికా అగ్రభాగాన నిలువగా, 91 పతకాలతో చైనా రెండవ స్థానంలో, 45 పతకాలతో జపాన్ మూడవ స్థానం, 50 పతకాలతో ఆస్ట్రేలియా నాల్గవ స్థానం, 64 పతకాలతో ఫ్రాన్స్ ఐదవ స్థానంలో నిలిచాయి. న్యూజిలాండ్ 20, కెనడా 27, ఉజ్బేకిస్థాన్ 13, హంగెరి 19, కెన్యా 11, నార్వే 8, ఐర్లాండ్ 7 పతకాలు సాధించి విశ్వక్రీడ వేదికపై సత్తాచాటాయి.చిన్న చిన్న దేశాల క్రీడల్లో రాణిస్తుండగా 140కోట్ల జనాభా కలిగిన భారత్ క్రీడల్లో అధమ స్థానంలో ఉండటం ఒకింత ఆందోళన కలిగిస్తుంది. ఒక్క స్వర్ణం లేకుండా పారిస్ నుంచి




వెనుతిరగడం అంటే దేశ ప్రజలను తీవ్ర నిరాశ పర్చిందని ఖరాఖండిగా చెప్పాల్సిందే. అథ్లెట్లలో భారత క్రీడాకారులు, నాల్గోవ స్థానంలో నిలువగా 2028లో జరిగే ఒలింపిక్స్‌లో జయభేరి మోగిస్తామన్నా భరోసా ఇవ్వగలరా. జావ్‌లిన్‌త్రోలో నీరజ్ చోప్రా రజితం, రెజ్లింగ్‌లో అమన్ సేహ్రావత్ కాంస్యం,షూటింగ్‌లో మనుభాకర్ కాంస్యం,హాకీలోకాంస్యం, షూటింగ్‌లో స్వప్నిలేకుశాల్ కాంస్యం పతకాలుసాధించారు. కేవలం షూటింగ్‌లో మూడు కాంస్య పతకాలు దక్కడం విశేషం. రియో, టోక్యోలో జరిగిన ఒలింపిక్‌లో షూటింగ్‌లో ఒక్క పతకం సాధించలేకపోయినప్పటికీ పారిస్‌లో మూడు పతకాలు సాధించి క్రీడాభిమానుల్లో కాస్త ఉత్తేజం నింపారు. టోక్యో రియోల్లో జరిగిన ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు టెన్నిస్‌లో మెరిసి పతకాలు సాధించగా పారిస్‌లో నిరాశ పర్చారు. గతంలో కంటే పారిస్ ఒలింపిక్స్‌లో క్రీడాకారులు ప్రతిభ కనబర్చినప్పటికీ పతకాల పట్టికలో బాగా వెనుకబడిపోయారు.2008, 2012,2016,2021లో అత్యంతప్రతిభ కనబర్చి షూటింగ్‌లో పతకాలు సాధించినట్టుగానే పారిస్‌లో షూటింగ్‌లో ఏకంగా మూడు పతకాలు సాధించారు. అగ్ర రాజ్యంగా వెలుగొందుతున్న అమెరికాకు చైనా అన్ని రంగాలలో సవాల్ విసురుతుంది.పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌తో సైతం 40స్వర్ణాలు సాధించి చైనా అమెరికాకు సవాల్ విసిరింది.అమెరికా,చైనా చెరో 40స్వర్ణాలతో మెరిశాయి. జపాన్ 20 స్వర్ణాలు సాధించి మూడవ స్థానంలో నిలిచింది. ఆరు పతకాలు సాధించి సంతృప్తి కలిగించారా? నిరాశపర్చారా? అన్న ప్రశ్నలు వెలుగు చూస్తున్నాయి.క్రీడల్లో భారత స్థానంలో ఎక్కడుందన్న ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ఆసియా క్రీడల్లో రాణించిన తరహాలో ఒలింపిక్ క్రీడల్లో భారత క్రీడ దిగ్గజాలు ఎందుకు రాణించబడలేదని క్రీడ పండితులు వ్యాఖ్యానిస్తున్నారు.క్రీడారంగానికి నిధులు కేటాయించకపోవడమా? క్రీడాకారులకు నిరంతరం శిక్షణఇవ్వకపోవడం,క్రీడల్లో రాజకీయజోక్యం పెరిగిపోవడం కారణం అన్న చర్చ సాగుతోంది. అన్నిరంగాలకు పాలకులు అంచనాలు పెంచుతారు కాని క్రీడలకు ఎందుకు బడ్జెట్ పెంచరు అన్నప్రశ్నలువ్యక్తం అవుతున్నాయి. రాజకీయ జోక్యం క్రీడల్లో పెచ్చు పెరిగిపోయిందని, ప్రతిభావంతులైన క్రీడాకారులను తొక్కివేయడం వల్లనే విశ్వక్రీడ పతకాల పట్టికలో దిగువ స్థాయికి పడిపోయాయన్న వాదనలు తెరపైకివస్తున్నాయి. పారిస్ ఒలింపిక్స్‌లో సాధించిన పతకాలనుచూసి పాలకులకు కనువిప్పు కలుగుతుందా?140 కోట్లమంది ప్రజలకోసం 42లక్షల కోట్ల బడ్జెట్ అమలుచేసుకున్న ప్రభుత్వం క్రీడారంగానికి ఏమేరకు నిధులు కేటాయించారన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. •



కేంద్ర రైల్వేశాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో రాష్ట్రమంత్రి కొల్లు రవీంద్ర

# మచిలీపట్నం, రేపల్లె రైల్వే లైన్‌కు మార్గం సుగమం

## దశాబ్దాల బందరు వాసుల ఆకాంక్షలను నెరవేర్చండి

## ప్రజా రవాణాతో పాటు వాణిజ్య పరంగానూ లాభసాటిగా ఉంటుంది

## రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు మంత్రి కొల్లు రవీంద్ర వినతి

**విజయవాడ.ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి** :బందరు ప్రజల దశాబ్దాల కోరిక అయినటువంటి మచిలీపట్నం రేపల్లె మధ్య 45 కిలోమీటర్ల రైల్వే లైన్‌ను పూర్తి చేయాలని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర విన్నవించారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రిని కలిసి రైల్వే లైన్ ఏర్పాటు గురించి వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసిందని, ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. అందులోనూ దశాబ్దాల ఈ ప్రాంత వాసుల కోరికైన రైల్వే లైను కోసం అధిక శ్రద్ధ పెట్టారు. మచిలీపట్నం దశాబ్దాల క్రితమే అంతర్జాతీయ వాణిజ్య వ్యాపార రంగాల్లో కీలకంగా వ్యవహరించింది. ఈ మార్గం పూర్తైతే చెన్నై కలకత్తా మార్గంలో చాలా వరకు ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని దూరం కూడా 100 కిలోమీటర్లకు పైగా తగ్గుతుందన్నారు. ప్రత్యేకంగా సరుకు రవాణా రైళ్లను విజయవాడ వైపు కాకుండా మచిలీపట్నం వైపుగా మళ్లించడం ద్వారా విజయవాడ రైల్వేస్టేషన్ రద్దీ కూడా తగ్గించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తైతే పశ్చిమ గోదావరి, కృష్ణా గుంటూరు, ఒంగోలు జిల్లాల పరిధిలోని ప్రజలకు ప్రయాణం సులువుగా మారుతుంది.



# అటాచ్‌మెంట్‌లో ఉన్న భూములు కొనడం ఎంతవరకు సబబు? మంత్రి పార్థసారథి

**విజయవాడ.ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** అగ్రిగోల్డ్ వ్యవహారంలోమాజీ మంత్రి జోగి రమేశ్ కుమారుడు అరెస్టవ్వడంలో ఎలాంటి రాజకీయ కక్ష సాధింపు లేదని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. వైకాపా ప్రతి అంశాన్ని రాజకీయం చేసి లబ్ధి పొందాలనుకోవడం సిగ్గుచేటని అన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రభుత్వానికి కక్ష సాధించాలని ఉంటే వైకాపా నేతలు బయటికి వచ్చి ఈ విధంగా మాట్లాడతారా అని ప్రశ్నించారు. చట్టానికి ఓసీ, బీసీ అని ఉండదన్నారు. ఈడీ అటాచ్‌మెంట్‌లో ఉన్న తమ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని అగ్రిగోల్డ్ ఫిర్యాదు మేరకే విచారించి చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఆనాడు మంత్రిగా ఉన్న జోగి రమేశ్ అధికార దుర్వినియోగంతో చట్ట వ్యతిరేకంగా భూములు కొని విక్రయించారని మంత్రి పార్థసారథి ఆరోపించారు. జగన్ ప్రభుత్వం సమస్యను పరిష్కరించకుండా అగ్రిగోల్డ్ ఆస్తులు సొంతం చేసుకోవాలని ప్రయత్నించిందని దుయ్యబట్టారు. అగ్రిగోల్డ్ వ్యవహారానికి కులం, మతం, రాజకీయ రంగు పులమాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మొదటి నుంచి రాజకీయ కక్షసాధింపు నిర్ణయాలు తీసుకోవద్దని చెప్తున్నారని తెలిపారు. పేదవాడి కడుపు నింపే అన్న క్యాంటీన్లను ఆనాడు జగన్ కక్షపూరితంగా రద్దు చేయించారని మంత్రి పార్దసారధి వ్యాఖ్యానించారు.

# శివయ్య సన్నిధిలో 'పాలకోవ ప్రసాదం'

## -పాడిపరిశ్రమ అభివృద్ధికి కేంద్రం నిధులు :మహాజన సభలో ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,ఆగస్టు 14 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలో పంచభూత లింగాల్లో వాయు లింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తులకు ప్రసిద్ధి చెందిన 'పాలకోవను ప్రసాదంగా' అందించనున్నట్లు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు.బుధవారం ది శ్రీకాళహస్తి కో ఆపరేటివ్ పాలసరఫరా సంఘం మహాజన సభను చైర్మెన్ మునగాల మధుసూధననాయుడు(చిట్టి) అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షత వహించిన చైర్మెన్ మధుసూధననాయుడు మాట్లాడుతూ మూడేళ్లుగా వరుసగా కో ఆపరేటివ్ సొసైటీ లాభాల దిశగా సాగుతుందని వివరించారు.ఓ వైపు సంస్థ అభివృద్ధి, మరో వైపు పాడిరైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామన్నారు. గత ఏడాది సంస్థ సాధించిన లాభాల్లో పాడి రైతులకు రూ.65లక్షలు బోనస్ అందించామన్నారు. అలాగే సిబ్బందికి రూ. 15లక్షలు అందించామన్నారు. ఈ ఏడాది రైతులకు రూ.55లక్షలు బోనస్ అందించామన్నారు. ప్రతి ఏడాది రూ.80లక్షలు సాధిస్తున్నామన్నారు. కాగా పాలకోవ తయారికి ప్రత్యేక భవనం నిర్మాణాన్ని రూ.28లక్షలతో పూర్తి చేసినట్లు వివరించారు. చుట్టుపక్కల గ్రామల నుంచి సుమారు 8వేల లీటర్ల పాలను సేకరిస్తున్నామని ఇందులో సుమారు 3వేల లీటర్ల పాలు బయట ప్రవైటు సంస్థలకు అందిస్తున్నామన్నారు. ప్రైవేటు సంస్థలు లీటర్‌కు రూ.32లుచెల్లిస్తున్నారని వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పాడిపరిశ్రమ అభివృద్ధికి దేవస్థానంతో సమన్వయం చేయనున్నట్లు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి తెలిపారు. తిరుమలేశుని సన్నిధిలో లడ్డు ప్రసాదం ప్రత్యేకం. అలాగే శ్రీకాళహస్తీశ్వరాలయంలో పులిహోర ప్రసాదం ప్రత్యేకం అలాగే మారుతున్న కాలానుగుణంగా రాబోవు రోజుల్లో ' పాలకొవ ప్రసాదం'గా అందించుటకు నిర్ణయించామన్నారు.ఈ నియోజకవర్గంలో తన తండ్రి గోపాలకృష్ణారెడి పాడిపరిశ్రమ అభివృద్ధికి కో ఆపరేటివ్ సొసైటీని బలోపేతం చేసామన్నారు. మారుతున్న కాలనుగుణంగా సాంకేతికను అమలు చేసి అధిక ఉత్పత్తిని సాధించుటకు పాడి రైతులకు సూచనలిచ్చారు. తాను విదేశాల్లో పర్యటించినపుడు పాలు పితకడానికి బదులు యంత్రాలతో నిర్వహిస్తు న్నారని అధికదిగుబడి వచ్చిందన్నారు.వాటిని పంపింగ్ మిషన్స్ ఉపయోగించటం వల్ల రైతు లకు లాభాలు సాధిస్తున్నట్లు ఎంఎల్ఏ వివరించారు.

# తిరుమల సమాచారం

## అందరికీ మంచి జరగాలి

### - సినీనటుడు వరుణ్‌తేజ్ దంపతులు

**తిరుమల,జనవరి 14 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు సినీనటుడు వరుణ్‌తేజ్. లావణ్యత్రిపాఠి తెలిపారు. బుధవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని విఐపి బ్రేక్‌లో దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు.



కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలు పలకు వచ్చిన వీరిని చూసేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు.

## శ్రీవారి సేవలో తెలంగాణ ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకున్నట్లు తెలంగాణ ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామిని కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## కాలినడకన తిరుమలకు మహేశ్‌బాబు కుటుంబం

**తిరుమల,ఆగస్ట్ 14ప్రభాతవార్తప్రతినిధి:** సినీ నటుడు మహేశ్‌బాబు కుటుంబం నమ్రతతో కలసి బుధవారం రాత్రి కాలినడకన తిరుమలకు చేరుకున్నారు. అలిపిరి మెట్లమార్గంలో వీరంతా నడచివచ్చి గురువారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు.



# టాస్క్‌ఫోర్స్ ఐజిగా సీనియర్ ఐపిఎస్ అధికారి ఆకే రవికృష్ణ

## అనంతపురం జెసి డి.హరిత పోస్టింగ్ రద్దు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్త:** సీనియర్ ఐపిఎస్ అధికారి ఆకే రవికృష్ణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోస్టింగ్ ఇచ్చింది. కేంద్ర డిప్యూటేషన్ నుంచి ఏపీకి తిరిగి వచ్చిన ఆయనకు నూతన బాధ్యతలు అప్పగించింది. పోలీసు ఆర్గనైజేషన్ ఐజీగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో యాంటీ నార్కోటిక్ టాస్క్‌పోర్సుకు బాధ్యతలు చేపట్టవల్సిందిగ ఆదేశాలు ఇచ్చింది. గంజాయి డ్రగ్స్‌ను అరికట్టేందుకు వీలుగా ఏపీలో యాంటీ నార్కోటిక్ టాస్క్‌పోర్స్ పనిచేస్తోంది.రాష్ట్రంలో డ్రగ్స్ అక్రమరవాణా,విక్రయాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో వాటి నియంత్రణకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగా పోలీసు ఆర్గనైజేషన్‌లో యాంటీ టాస్క్‌పోర్స్‌కు ఐజిగా బాధ్యతలను రవికృష్ణకు ఏపీ ప్రభుత్వం అప్పగించింది.ఇక డి.హరితకు అనంతపురం జేసిగా ఇచ్చిన పోస్టింగ్‌ను ఏపీ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది.సాధాకణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆమెను ఆదేశించింది. ఆమెకు పోస్టింగ్ ఇస్తూ ఇచ్చిన ఉత్తర్వులను ఏపీ ప్రభుత్వం రద్దు చేసింది.పలు అభియోగాల నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందంటున్నారు.

# ఉన్నత చదువుల కోసం సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోండి

## - నకిలీ డ్వాక్రా గ్రూపులతో అక్రమంగా రుణాలు పొందారు

## - 26వ రోజు మంత్రి నారా లోకేష్ 'ప్రజాదర్బార్' కు విజ్ఞప్తులు



**మంగళగిరి,ఆగస్టు 14,ప్రభాతవార్త :** ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న "ప్రజాదర్బార్"కు వచ్చే విన్నపాలను సంబంధిత శాఖలకు పంపి సత్వర పరిష్కారానికి కృషిచేయాలని విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సిబ్బందని ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో 26వ రోజు "ప్రజాదర్బార్"కు మంగళగిరి నియోజకవర్గంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. తమ కష్టాలను విన్నవించారు. భూఅక్రమణ సమస్యలపై బాధితుల నుంచి ఫిర్యాదుల ఎక్కువగా వస్తుండంతో సంబంధిత శాఖతో సమన్వయం చేసుకుంటూ పరిష్క రించాలని సిబ్బందికి సూచించారు. -- కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి లేఖను మంత్రి నారాలోకేష్‌కు అందజేసిన పోస్టల్ అధికారులు ప్రజల్లో దేశభక్తిని పెంపొందిం చేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన హర్ ఘర్ తిరంగా 3.0 కార్య క్రమంలో భాగంగా కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి పంపిన లేఖను,జాతీయ జెండాను మంగళగిరి సబ్ డివిజన్ పోస్టాఫీస్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆర్.రాధాకృష్ణ మూర్తి మంత్రి నారా లోకేష్‌కు అందజేశారు. దీంతోపాటు ఆగస్టు 15న గుంటూరులోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొననున్న మంత్రి నారా లోకేష్ కు మంగళగిరి ఎమ్మార్వో ఆహ్వాన పత్రికను అందజేశారు. --ఉన్నత చదువుల కోసం సర్టిఫికేట్లు అందేలా చర్యలు తీసుకోండి గత వైకాపా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెర్ బకాయిల కారణంగా తన డిప్లొమా సర్టిఫికెట్లు నూజివీడు పాలిటెక్నిక్ కాలేజీలోనే ఉండిపోయాయని,ఉన్నత చదువులు కోసం సర్టిఫికేట్లు అందించేలా చర్యలు తీసుకోవాలని మంగళగిరి నియోజకవర్గంలోని ఆత్మకూరుకు చెందిన చల్లపల్లి జగదీష్ విజ్ఞప్తి చేశారు. పీజీ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని మంగళగిరికి చెందిన వి.వేణు విజ్ఞప్తి చేశారు. కాజా గ్రామంలో ఉన్న తన 20సెంట్ల వ్యవసాయ భూమిని అడంగల్,1బిలో నమోదుచేయాలని మోదుగుల శేషుబాబు కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న తనకు వికలాంగ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని చెందిన వి.విజయ్‌కుమార్ విజ్ఞప్తి చేశారు.

# నిన్న ప్రజాదర్బార్ లో విన్నపం.. నేడు సిఎం చేతుల మీదుగా ప్రోత్సాహకం

## - అమెరికా యూత్ ఎక్ఛేంజ్ ప్రోగ్రామ్‌కు ఎంపికైన రాష్ట్ర బాలికలు

## - ప్రతిభావంతులైన విద్యార్థినులకు మంత్రి లోకేష్ చేయూత

**మంగళగిరి,ఆగస్టు 14,ప్రభాతవార్త :** ప్రతిభకు పేదరికం అడ్డుకారాదన్నది రాష్ట్ర విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సిద్ధాంతం.రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజాదర్బార్ ద్వారా తమవద్దకు వచ్చే ఎంతోమంది పేద విద్యార్థులకు మంత్రి లోకేష్ ఆపన్న హస్తం అందిస్తున్నారు. తాజాగా అగ్రదేశం అమెరికాలో యూత్ ఎక్చేంజ్ ప్రోగ్రామ్‌కు ఎంపికై ఇద్దరు ప్రతిభావంతులైన బాలికలకు లోకేష్ ఆర్థిక చేయూతనిచ్చి అండగా నిలిచారు.ఆ బాలికలిద్దరికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా రూ.లక్ష ఆర్థికసాయంతోపాటు ల్యాప్ టాప్ లను అందజేశారు.ఈడ్పుగల్లులోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల ఐఐటి,మెడికల్ అకాడమీలో జంగారెడ్డిగూడెంకు చెందిన బందిల సూర్యతేజశ్రీ,రాజమండ్రికి చెందిన నత్తా ప్రదీప్తి ఇంటర్మీడియట్ చదువుతున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో సంస్కృతి, సాంప్రదాయాలపై అమెరికాలో ఏడాదిపాటు నిర్వహించే స్టడీ టూర్ కోసం యూత్ ఎక్చేంజ్ ప్రోగ్రామ్ కోసం వేలాదిమంది పోటీ పడగా,దేశవ్యాప్తంగా కేవలం 30మంది మాత్రమే ఎంపికయ్యారు.అందులో రాష్ట్రం తరుపున తేజశ్రీ,ప్రదీప్తి ఎంపికయ్యారు. తేజశ్రీ మిచిగాన్ స్టేట్ హోప్కిన్స్‌కు,ప్రదీప్తి కాలిఫోర్నియాలోని మెరిడియన్‌లో యూత్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్‌కు ఎంపికయ్యారు.పేద కుటుంబానికి చెందిన తమ కుమార్తెకు ఆర్థిక సాయం అందించాలని నిన్న ప్రజాదర్భార్‌లో తేజశ్రీ తల్లి వినతిపత్రం సమర్పించింది.విషయం తెలుసుకున్న మంత్రి లోకేష్ వారిద్దరిని బుధవారం సెక్రటేరియట్‌కు పిలిపించి అభినంద నలు తెలిపారు. ప్రోత్సాహకంగా ముఖ్యమంత్రి చేతుల మీదుగా చెరో రూ.1లక్ష ఆర్థికసాయం, ల్యాప్‌టాప్ లను అందించారు.యూత్ ఎక్స్చేంజ్ కార్యక్రమం ద్వారా భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాల ఔన్నత్యాన్ని ప్రపంచానికి తెలియజేయాలని చంద్రబాబునాయుడు వారికి విజ్ఞప్తి చేశారు.

# వచ్చే ఎన్నికల్లో మనదే విజయం: మాజీ సిఎం జగన్

**విజయవాడ.ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల ముందు ఎన్నో హామీలిచ్చిన సీఎం చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేస్తున్నారని వైకాపా అధ్యక్షుడు జగన్ అన్నారు. ఈ మోసాలే జనాగ్రహానికి దారితీస్తాయని జోస్యం చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మనదే విజయం. ఎందుకంటే మనం ఎవరినీ మోసం చేయలేదు. అబద్దాలు చెప్పలేదు అని పేర్కొన్నారు. ఉమ్మడి శాఖ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల నేపథ్యంలో మాడుగుల, అనకాపల్లి, చోడవరం నియోజకవర్గాలకు చెందిన జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులతో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు నీరుగారిపోయాయి. గ్రామాల్లో కక్షలు పెంచుతున్నారు. ప్రభుత్వ బడుల్లో టోఫెల్ విధానం తీసేశారు. నేను అధికారంలో ఉండి ఉంటే రైతు భరోసా ఉండేది. పాఠశాలలకు వెళ్తున్న పిల్లల తల్లులకు అమ్మఒడి వచ్చేది. వసతి దీవెన ఇచ్చేవాళ్లం. మత్స్యకార భరోసా, వాహన మిత్ర కూడా ఇచ్చేవాళ్లం. మన ప్రభుత్వ హయాంలో ఆర్థిక సంక్షోభం ఉన్నా సాకులు చూపలేదు.

మాట తప్పకుండా మ్యానిఫెస్టోక అమలు చేశాం. కోవిడ్ మహమ్మారి పీడించినా పథకాలు దాటేయాలని ఆలోచించలేదు అని పేర్కొన్నారు. ఎన్డీయే ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కింద ఒక్క పైసా ఇవ్వడం లేదు. ఇప్పటికే రూ.1600 కోట్లుక బకాయిలు ఉన్నాయి. మార్చిలో ఎన్నికల కోడ్ రావడం వల్ల బిల్లులు ఆపాల్సి వచ్చింది. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోంది. కక్షలు తీర్చుకునే వారిని ప్రోత్సహించేలా చంద్రబాబు తీరు ఉంది. ఈ ఐదేళ్లూ వేధింపులకు గురిచేస్తారు. అవన్నీ దీటుగా ఎదుర్కోవాలి అని జగన్ అన్నారు.

# హైకోర్టులో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ఊరట

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:**గతేడాది ఫిబ్రవరి 20వ తేదీన గన్నవరంలోని టీడీపీ ఆఫీసుపై దాడి ఘటన జరిగింది. కార్యాలయంలోని ఫర్నిచర్‌తోల పాటు అక్కడ ఉన్న వెహికిల్స్‌ను కూడా ధ్వంసం చేశారు. ఈ దాడికి పాల్పడిన వాళ్లంతా వల్లభనేని వంశీ అనుచరులే అన్నది ప్రధాన ఆరోపణగా ఉంది. ఇప్పటికే వంశీ ప్రధాన అనుచరులను పోలీసులు అరెస్ట్ చేయగా నిందితుల్లో ఎక్కువ మంది మాజీ ఎమ్మెల్యే వల్లభనేనివంశీ పేరు చెప్పడంతో అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. దాంతో ముందస్తు బెయిల్ కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టును వంశీ ఆశ్రయించారు.

ఈ పిటిషన్‌పై వాదనలు జరిగాయి. కక్షపూరితంగా కేసు పెట్టారని వంశీ తరపు లాయర్ వాదించగా దాడి వెనుక మాజీ ఎమ్మెల్యే ప్రమేయం ఉందంటూ ప్రభుత్వం తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. ఇక, ఇరువురి వాదనలు విన్న హైకోర్టు ఈ నెల 20వ తేదీ వరకు ఎటువంటి తొందర పాటు చర్యలు తీసుకోవద్దని ఆదేశాలు జారీ చేసింది.

# బిసి సంక్షేమ అధికారుల సమస్యలు పరిష్కరించండి

## - బిసి సంక్షేమశాఖ రాష్ట్ర అధికారుల సంఘం అధ్యక్షుడు మస్తాన్



బిసి సంక్షేమశాఖ ముఖ్యకార్యదర్శి పోలా భాస్కర్‌ను కలసిన సంక్షేమ శాఖ అధికారుల సంఘం నేతలు

**సచివాలయం,ఆగస్టు 14,ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిసి సంక్షేమ శాఖ అధికారులకు సంబంధించిన సాంకేతిక ఇబ్బందులను పరిష్కరించాలని రాష్ట్ర బిసి సంఘం అధికారుల సంఘం అధ్యక్షుడు మస్తాన్ కోరారు.ఏపి సచివాలయంలో బిసి సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి పోలా భాస్కర్‌ను కలసి సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సంబంధించి డైట్ మెనూ రూ.600 పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ముఖ్యంగా 2008బాలుర సంక్షేమ అధికారులు 2011బాలిలక సంక్షేమ అధికారులకు సంబంధించి గ్రేడ్ వన్ అధికారులుగా సీనియార్టీ ప్రకారం పదోన్నత కల్పించాలని వివరించారు.

# మంత్రి బిసి జనార్దన్ రెడ్డిని కలిసిన డ్రోన్ కంపెనీ యజమానులు

## ప్రభుత్వ శాఖల్లో డ్రోన్ టెక్నాలజీపై మంత్రికి వివరణ



మంత్రి జనార్ధన్‌రెడ్డికి డ్రోన్ గురించి వివరిస్తున్న కంపెనీ యాజమానులు

**విజయవాడ,ఆగస్టు14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం రంగంలోని రోడ్లు మరియు భవనాల శాఖ , పారిశుద్య నిర్వహణ తదితర విషయాల్లో డ్రోన్ టెక్నాలజీ వల్ల ఉన్న ఉపయోగాలను డ్రోన్ కంపెనీల యజమానులు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి శ్రీ బీసీ జనార్ధన్ రెడ్డికి సచివాలయంలోని తన కార్యాలయంలో బుధవారం కలిసి వివరించారు. హైదరాబాద్‌కు చెందిన వింగ్స్ ప్రాఫ్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ మరియు సిడక్ కంపెనీ సీఈఓ ప్రవీణ్ కుమార్ మంత్రి జనార్థన్ రెడ్డి గారికి డ్రోన్‌క టెక్నాలజీతో పనిని ఏ విధంగా సులభతరం చేయవచ్చో వివరించారు. డ్రోన్ టెక్నాలజీపై గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యుల ఆలోచన మేరకు ప్రభుత్వ రంగంలోని వివిధ శాఖలకు డ్రోన్ టెక్నాలజీ ఏ విధంగా ఉపయోగపడుతుందో వివరించారు. ఈ డ్రోన్ టెక్నాలజీతో వ్యవసాయం, రోడ్లు మరియు భవ నాలు, ఇరిగేషన్ అర్జన్ ఏరియా డెవల ప్మెంట్, డిఫెన్స్, రిస్క్ మేనేజ్‌మెంట్, మైనింగ్ సర్వేలు మరియు మ్యాపింగ్, సీడ్ బాల్స్ ప్లాంటేషన్ వంటి వివిధ రకాల పనులను సులభతరం చేసుకుని, మెరుగైన ఫలితాలు సాధించవచ్చని మంత్రికి వివరించారు. ఇప్పటి వరకు ఏయే రంగాల్లో తమ టెక్నాలజీని వినియోగించి మంచి ఫలితాలు సాధించారో మంత్రికి క్షుణ్ణంగా తెలిపారు. డ్రోన్ హబ్ ఏపీలో ఏర్పాటుకు ఏ విధమైన అవకాశాలు ఉన్నాయో దీని వల్ల రాష్ట్రానికి లాభం చేకూరుతుందో మంత్రికి వివరించారు.

# రేపు శ్రీహరి కోట నుండి ఎస్ఎస్ఎల్వి - డి3 ప్రయోగం

## ఇస్రో చైర్మన్ సోమనాథ్ ఆధ్వర్యంలో ప్రయోగ ఏర్పాట్లు



షార్‌లో శుక్రవారం ఉదయం ప్రయోగించనున్న ఎస్ఎస్ఎల్వి - డి3 రాకెట్

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 14, ప్రభాతవార్త** శ్రీ హరికోటలోని సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుండి శుక్రవారం ఉదయం 9.17 గంటలకు పేర్కొంటున్న ఎస్ఎస్ఎల్వి - డి3 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. తక్కువ బరువు కలిగిన ఉపగ్రహాలను అంతరిక్షంలోని తక్కువ ఎత్తులో ప్రవేశ పెట్టడానికి ఇస్రో ఈ స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్‌ను రూపొందించింది. ఈ తరహా రాకెట్ ప్రయోగం ఇది మూడవది, ఈ రాకెట్ ద్వారా 175.5 కిలోల బరువున్న భూ పరిశీలన ఉపగ్రహం ఈఓఎస్ - 08తో పాటు ఒక డెమోసాట్‌ను భూమికి 475 కిలో మీటర్ల దూరంలో ప్రవేశ పెట్టనున్నారు. ఇందులో మూడు శక్తివంతమైన ఉపకరణాలు కూడా అమర్చి ఉన్నారు. ఏడాది పాటు ఈఓఎస్ - 08 ఉపగ్రహం భారత దేశానికి సేవలు అందించనుంది. వాతావరణ మార్పు చేర్పులు పసిగట్టడం దీని ప్రత్యేకత. ఇదిలా ఉంటే మూడు ఘన ఇంధన దశలతో నిర్మితమైన ఎస్ఎస్ఎల్వి - డి3 రాకెట్ 34 మీటర్ల ఎత్తు, రెండు మీటర్ల వెడల్పు కలిగి ఉంది. శ్రీ హరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుండి ఈ ప్రయోగం జరుగుతుండగా ఇస్రో చైర్మన్ ఎస్. సోమనాథ్ దగ్గర ఉండి ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే షార్‌ను చేరుకున్న ఆయన గురువారం ఉదయం శ్రీహరికోటలోని స్పేస్ సెంట్రల్ స్కూల్ ఆవరణంలో జరిగే 78వ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొంటున్నారు. ఇస్రో చైర్మన్, డిఓఎస్ సెక్రటరీ హోదాలో ఆయన తొలిసారి షార్‌లో జాతీయ జండాను ఎగురవేసి పెరేడ్‌లో పాల్గొంటున్నారు. షార్ డైరెక్టర్ ఎ. రాజరాజన్ ఇతర ప్రముఖులు కూడా హాజరు కానున్నారు. ఆ తరువాత సూళ్లూరుపేటలో జరిగే సతీష్ ధావన్ మెమోరియల్ ఆసుపత్రిలో ఒక కార్యక్రమంలో పాల్గొని తిరిగి షార్‌లో రాకెట్ ప్రయోగ సన్నాహాలు చేస్తారు. ప్రయోగానికి 6.30 గంటల ముందు కౌంట్‌డౌన్‌ను ప్రారంభించనున్నారు. సుమారు 17 నిమిషాలు అంతరిక్షంలో ప్రయాణించి రెండు ఉపగ్రహాలను కక్ష్యలో ప్రవేశ పెట్టాల్సి ఉంది.

# తిరుమల ఘాట్‌రోడ్లలో చిరుతల భయం !

## - ముందు జాగ్రత్తల్లో టిటిడి - రాత్రి 9గంటల తరువాత ద్విచక్రవాహనాలు బంద్



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఇప్పుడు,,,అప్పుడు కాదు....తరచుగా దశాబ్ధకాలంగా తిరుమల కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో చిరుతపులుల సంచారం ఎక్కువైంది. ఆహారం కోసం, నీటికోసం అడవులను వదలి ఏకంగా జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి. గతంలో ఘాట్ రోడ్లపై ద్విచక్రవాహనదారులపై దాడులు చేసిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. మూడేళ్ళ క్రిందట కరోనా వైరస్ వ్యాప్తి..లాక్‌డౌన్ సమయంలో ఏకంగా చిరుతపులులు, ఏనుగులు, ఎలుగుబంట్లు, హైనాలు వంటివి తిరుమలకొండపై రోడ్లపై, ఘాట్‌రోడ్లపై సంచారం చేసి స్థానికులను భయభ్రాంతులు చేసిన విషయం విదితమే. తిరుమల నుండి తిరుపతికి దిగే మొదటి ఘాట్‌లో చిరుతపులులసంచారం ఉండటంతో వాహనదారులు భయందోళనకు గురవుతున్నారు. అంతేగాక ఆగస్ట్, సెప్టెంబర్ మాసాలు వన్యప్రాణుల సంతానోత్పత్తికి అవకాశం ఉన్నందున చిరుతపులుల సంచారం కూడా అటవీప్రాంతంలో ఒకచోటునుండి మరోచోటుకు ఘాట్‌రోడ్లపై కూడా సంచరిస్తాయని అటవీశాఖ అధికారులు గుర్తించారు. దీంతో ఉదయం 6గంటల నుండి రాత్రి 9గంటల వరకు మాత్రమే ద్విచక్రవాహనదారులను అనుమతి నిస్తున్నారు. ఆ తరువాత పూర్తిగా ఘాట్‌లో ద్విచక్రవాహనాలను ఆపేస్తున్నారు. తిరుమల శేషాచలంఅటవీప్రాంతం మధ్యలో తిరుమల మొదటి, రెండో ఘాట్‌రోడ్డులు ఉన్నాయి. వీటికి ఆనుకునే అలిపిరి, శ్రీవారిమెట్టు నడకమార్గాలు ఉన్నాయి. నాలుగేళ్ళ క్రిందట రెండోఘాట్‌రోడ్లపై వెళ్ళే ద్విచక్రవాహనదారులను వెంబడించి దాడిచేసి గాయపరిచిన ఘటనలు ఉన్నాయి. రెండోఘాట్‌లో చివరిమలుపు వద్ద తిరుమలకు చెందిన ట్రాఫిక్ పోలీసులు, స్థానికులు ద్విచక్రవాహనంలో వెళుతుండగా వెంబడించి దాడిచేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఘాట్‌రోడ్లుపైనా తిరుమలకు వచ్చే, తిరిగి వెళ్ళే భక్తులకు చిరుతల భయం పట్టుకుంది. శేషాచలం అటవీప్రాంతంలో గత ఏడాది వరకు దాదాపు 250వరకు చిరుతపులులు ఉన్నట్లు వాటి పాదాల అడుగుల ద్వారా అటవీశాఖ గణనచేసింది. ఏడాదికేడాది చిరుతల సంఖ్య పెరుగుతోంది. దీనికితగ్గట్లు ఇటీవల వర్షాలు కూడా కురిశాయి. ఆహారం కోసం అడవిలో దారితప్పి ఘాట్‌రోడ్లపై వస్తుంటాయని, ఆ సమయంలో మనుషులు గుంపుగా ఉంటే ప్రమాదం లేదని, అక్కడక్కడా ఇద్దరు ముగ్గురు వస్తుంటే దాడిచేస్తున్నాయనేది టిటిడి అధికారుల అనుమానం. ఈ సమయంలో భక్తుల భద్రతకు తగిన జాగ్రత్తలు తీసుకునేందుకు ఉపక్రమించారు. తిరుమలకు రోజుకు 90వేలమంది వరకు భక్తులు వస్తుంటే ఇందులో ఐదువేలమంది వరకు తిరుమలలో ఉద్యోగులు, స్థానికులు ,పోలీసులు, వ్యాపారులు ద్విచక్రవాహనాల్లోనే ఘాట్‌లో రాకపోకలు సాగిస్తున్నారు.

# త్యాగ ధనుల ఆశయ సాధనకై పునరంకితమవుదాం

## - రైల్వేలో విషాద వదనాల మధ్య దేశ విభజన భయానకాల స్మారక దినం..



రైల్వేలో జరిగిన విభజన భయానకాలస్మారక దినం కార్యక్రమం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 14 ప్రభాతవార్త** తమ వాణిజ్య, వ్యాపార అవసరాల నిమిత్తం మన దేశానికి వచ్చిన ఆంగ్లేయులు అప్పటి మన దేశ పరిస్థితులను తమ అనుకూలంగా మలుకుని అధికార పగ్గాలు చేపట్టి రెండు శతాబ్దాలపాటు తమ కబంధ హస్తాల్లో మన దేశాన్ని నిఇలిపివేశారని వక్తలు అన్నారు. మన దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో దేశ ప్రజల త్యాగాలను స్మరించుకునేందుకు ఆగస్టు 14న విభజన భయానకాల స్మారక దినం కార్యక్రమం స్థానిక రైల్వే స్టేషన్‌లో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా డిఆర్‌ఎం యం.విజయ్‌కుమార్, అదనపు డిఆర్‌ఎం సుధాకర్, సిఎంఎస్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. నాటి ఆంగ్ల పాలకులు భారతదేశాన్ని విభజించి పాలించు సూత్రాన్ని అవలంభిస్తూ దేశం విడిచి వెళ్లే సమయంలో సైతం దేశాన్ని రెండుగా చీల్చి విడగొట్టారన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం రావడానికి కొన్ని గంటల ముందే రెండుగా చీల్చి విడగొట్టారని గద్గదస్వరంతో అన్నారు. విభజన సమయంలో సంభవించిన అల్లర్లలో లక్షలాది మంది ఊచకోతకు గురి కాగా, కోట్లాది మంది నిరాశ్రయులయ్యారన్నారు. నాటి విభజన గాయాలు భారతీయులలో నిత్యం వెంటాడుతూనే ఉన్నాయన్నారు. త్యాగ దనుల ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ పునరంకితం అవుదామన్నారు. ఈ సందర్భంగా రైల్వే ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన అప్పటి ఘటనల ప్రదర్శనలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో రైల్వేకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు జయశంకర్ చౌహాన్, మురళీకృష్ణ, మనోజ్, శ్రావణ్‌కుమార్, వీరయ్య, చంద్రశేఖర్, మధుసూదనరావు, ఎం.ఎల్.మీనా, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు, రైల్వే పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవుడు మాష్టారు నరసింహారావు కన్నుమూత



**జగ్గయ్యపేట, ఆగస్టు 14 ప్రభాతవార్త :** వేలాదిమంది విద్యార్థులకు ఆంగ్ల విద్యతో పాటు ఆధ్యాత్మిక విద్య, సునిశితమైన జీవన విధానం, సత్య నిర్ధారణ, ఆత్మ పరిశీలన వంటి అమూల్య విషయాలను అత్యంత సులభంగా అవగతమయ్యేట్లు బోధిస్తూ దేవుడు మాష్టారుగా కీర్తి గడించిన విశ్రాంత అధ్యాపకులు కెఆర్‌ఎల్ నరసింహారావు కన్నుమూశారు. జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్‌జివిఎస్ కళాశాలలో హెడ్ఆఫ్ ఇంగ్లీష్ అధ్యాపకునిగా పనిచేసి విశ్రాంత జీవితం గడుపుతున్న నరసింహారావు గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. మనం నిర్వర్తించే బాధ్యతల్లో సమాజ రుణం తీర్చుకోవటం అత్యావశ్యమంటూ యువతలో సేవాధృక్పదాన్ని మేలుకొలిపేవారు. 2001వ సంవత్సరంలో పదవీ విరమణ చేసిన తర్వాత జగ్గయ్యపేట మిట్టగూడెంలో ఒక సంస్థను స్థాపించి ప్రోపగాండా ఆఫ్ హ్యూమన్ వాల్యూస్, కల్చర్, లిటరేచర్, కెరియర్ గైడెన్స్, ఇండియన్ హెరిటేజ్, అరబిందో సైసైటీ స్థాపించి యువతకు మర్గదర్శకత్వం చేసేందుకు ఎన్నో కార్యక్రమాలను నిర్వర్తించారు.

# రేపు సామూహిక వరలక్ష్మీ వ్రతం: ఘనంగా ఏర్పాట్లు: ఇఓ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం నిర్వహించుటకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి బుధవారం తెలిపారు. ఆలయంలో నిర్వహించే ప్రత్యేక ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఓ వివరించారు. గతంకన్నా మిన్నగా ఈ ఏడాది శ్రావణిలక్ష్మీ వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించుటకు చర్యలు తీసుకున్నామని ఇఓ తెలిపారు. మహిళల మనోభావాలతో కూడుకున్న ఈ వ్రతాన్ని భక్తి శ్రద్దలతో ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేసామని పేర్కొన్నారు. ఆలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతి ఏడాది నిర్వహించే సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని ఈ ఏడాది కూడా ఆలయ పునర్నిర్మాణం పనులు జరుగుతున్నందువల్ల ఈ ఏడాది ఆలయానికి సమీపంలోని బ్రహ్మగుడి వద్ద నిర్వహించుటకు నిర్ణయం తీసుకున్నామని ఇఓ ఎన్‌వియస్‌ఎన్ మూర్తి వివరించారు. ఇక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గతంలో ఇక్కడ కంచికామకోటి పీఠాధిపతులు ఎన్నో సార్లు చాతుర్మాస వ్రతాలను నిర్వహించి ఈ ప్రాంతాన్ని పునీతం చేసారన్నారు. అలాంటి ప్రదేశంలో ఈ ఏడాది పూజలు ఏర్పాటుచేసామన్నారు. అంతేకాక బ్రహ్మగుడి వద్ద పూజలు జరుపుకున్న వారికి ఆలయంలోని అమ్మవారి దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసామని వివరించారు. శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఆదేశాలతో మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టామని ఇఓ తెలిపారు. ఇప్పటికే చలువ పందిళ్ళు ఏర్పాటు చేసామన్నారు. 5వేల మంది హాజరౌతారనే అంచనాలతో ఏర్పాట్ల ను చేపట్టామని వివరించారు.

పూజలు శుక్రవారం ఉదయం 7 గంటల నుంచే ప్రారంభిచుటకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. ఇక మహిళా భక్తులు వేచి ఉండటానికి ప్రత్యేకంగా ఏర్పాట్లు కుర్చీలు ఏర్పాటు చేసామని వివరించారు. స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సూచనలతో ఇక్కడ వ్రతాన్ని నోచుకునే మహిళా భక్తులకు వాయనాలు అందించేందుకు కూడా ఏర్పాట్లుచేసామన్నారు. మహిళలు పూజా మండపానికి రావటానికి, బయటకువెళ్ళటానికి రెండు మార్గాలు ఏర్పాటు చేసామని వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయం సారధ్యంలో 'శ్రావణి లక్ష్మీ సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని' కొన్ని దశాబ్దాలుగా నిర్వహిస్తున్నారని తెలిపారు.

# ప్రయాణికుల భద్రతా, రక్షణ మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

## - రైల్వే జిఎం స్వాతంత్ర్య దినోత్సవ సందేశం



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 14 ప్రభాతవార్త** రైలు ప్రయాణికుల భద్రత, రక్షణ, మౌలిక సదుపాయాల కల్పన అవసరాలే లక్ష్యంగా పని చేస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు. భారతదేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన రైల్వే సిబ్బందికి తన సందేశాన్ని పంపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సంతృప్తి కరమైన పనితీరుతో దక్షిణ మధ్య రైల్వే తన అభివృద్ధి ప్రయాణాన్ని ప్రారంభించిందని చెబుతూ.. ఈ ఏడాది తొలి నాలుగు మాసాల్లో ఏప్రిల్-జులై మధ్య రూ.6,894 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించిందని, 46.25 మిలియన్ టన్నుల సరుకు రవాణాను నమోదు చేయడం ద్వారా 4,611కోట్ల ఆదాయం ఆర్జించడంతోపాటు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇంతకు 780 దూర ప్రాంతాలకు సరుకు రవాణా రైళ్లను నడపడం ద్వారా 88 మిలియన్ల ప్రయాణికులను వారివారి గమ్యస్థానాలకు చేర్చడం ద్వారా రూ.1,956 కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించామన్నారు. ఇప్పటివ వరకు 251 కిలోమీటర్ల మేర రైలు మార్గాలను పునర్నిర్మించామని, మానవ సహిత లెవెల్ క్రాసింగ్‌లను దశల వారీగా తొలగించి, వాటి స్థానంలో పరిమిత ఎత్తులో వినూత్న సాంకేతిక పరిజ్ఞానంతో సబ్ వేలను నిర్మిస్తున్నామన్నారు. జోన్ పరిధిలోని వాడి-గుంతకల్లు- రేణిగుంట సెక్షన్‌లో 523 కిలోమీటర్ల మేర కవచ్ వ్యవస్థను విస్తరించామని, హై డెన్సిటీ నెట్‌వర్క్‌ను 1,618 కిలోమీటర్ల ఎల్‌టిఇ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. చోరీకి గురైన కోటి రూపాయల విలువ గల సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగిందని, మరో 918 వేర్వేరు ప్రాంతాల్లో చోరీకి గురైన రెండు కోట్ల రూపాయల వస్తు సామాగ్రిని గుర్తించి భారత ప్రయాణికులకు అప్పగించామని, ఆరు కోట్ల రూపాయల విలువైన నిషేదిత పదార్థాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని తొలి నాలుగు మాసాల్లో 55 కిలోమీటర్ల ట్రిప్లింగ్ రైలు మార్గాన్ని పూర్తి చేస్తామని, జోన్ వ్యాప్తంగా 93 శాతం మేరకు విద్యుదీకరణ పూర్తి చేసి 59 రైలు సర్వీసులకు విద్యుత్ రైలింజన్‌లతో నడుపుతున్నామని, నిర్దేశిత లక్ష్యం మేరకు రూ.122 కోట్ల రూపాయల స్క్రాప్‌ను విక్రయించాల్సి ఉందన్నారు.

# రాజకీయాలు ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేసుకునే దిశలో మాత్రమే ఉండాలి

## - ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కెఎ పాల్

**విజయవాడ,ఆగస్టు 14,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయాలు ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టం చేసుకునే దిశలో మాత్రమే ఉండాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేఏపాల్ స్పష్టంచేసారు. ఎన్నికల్లో సందర్భంలో తప్ప రాజకీయాలోచనా విధానాలుండ కూడదన్నారు. రాజ్యాంగాన్ని. లౌకిక రాజ్యాన్ని నిర్మించుకునేందుకు ప్రతి సందర్భంలో రాజకీయ పార్టీ, ప్రజాస్వామ్య ఆలోచనా సంస్థలు సంఘటితంగా ఉండాలన్నారు. ప్రజలంతా ప్రశాంతంగా జీవన విధానాన్ని సాగించే ఒక సుస్థిర ప్రణాళిక అవసరముందన్నారు. బుధవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ త్వరలో తాము నిర్వహించే గ్లోబల్‌పీస్ ఎకానమిక్ సమ్మిట్‌కు ప్రపంచ శాంతి సభకు భారతీయ జనతాపార్టీ, కాంగ్రెస్‌తో సహా 18 పార్టీలు మద్దతును ఇచ్చాయన్నారు. తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డి కుడా గ్లోబల్ పీస్ ఎకానమిక్ సమ్మిట్‌కు మద్దతును ఇస్తున్నట్లు ప్రకటించారన్నారు. అక్టోబర్ 2వ తేదిన అమెరికాలోని లాస్ ఎంజెల్సులో గ్లోబల్ పీస్ ఎకానమిక్ సమ్మిట్ జరుపుతున్నామన్నారు. ఈ సమావేశానికి మద్దతును ఇవ్వాలని సీఎం చంద్రబాబును ఆహ్వానిస్తున్నామన్నారు. తెలుగు రాష్ట్రాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయన్నారు. ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేకపోతున్నాయన్నారు. రాష్ట్రం కోసం చంద్రబాబుతో కలిసి పనిచేయడానికి తాను సిద్దంగా ఉన్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు గ్లోబల్ శాంతి సదస్సుకు వస్తే అనేక మంది పారిశ్రామిక వేత్తలను కలిపిస్తానన్నారు. రేవంత్‌రెడ్డి అమెరికా వెళ్ళి ఖాళీ చేతులతో తిరిగి వచ్చారన్నారు. అదే అందరు రాజకీయాలకతీతంగా సంఘటితంగా ఆర్థిక సంక్షోభ నియంత్రణకు ప్రయత్నిస్తే ఫలితం మరోలా ఉండేదన్నారు. మోడీ విధానాలు మారాలన్నారు. దేశాన్ని కొందరు పెట్టుబడుదారులకు దారాదత్తం చేసే విధానం మానుకోవాలన్నారు.




విద్యార్థులకు స్కాలర్‌షిప్పులందిస్తున్న కెనరా బ్యాంక్ జిఎం రవివర్మ, ఇతర ముఖ్య అతిథులు

# ప్రభుత్వ పాఠశాలల మెరిట్ విద్యార్థులకు కెనరా బ్యాంక్ స్కాలర్‌షిప్‌ల పంపిణీ

**విజయవాడ, ఆగస్టు 14, ప్రభాత'వార్త' :** ప్రభుత్వ పాఠశాలల్లో 2024-25 ఆర్థిక సంవత్సరం లో మెరిట్ సాధించిన విద్యార్థులకు కెనరా బ్యాంక్ స్కాలర్‌షిప్పులను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అడిషనల్ డైరెక్టర్ బి మల్లిఖార్జున్, కెనరాబ్యాంక్ జనరల్ మేనేజర్ పి రవివర్మ, ఏపి ఎస్‌సి కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ కె కృష్ణవేణి పాల్గొని మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులందించారు. ఈ సందర్భంగా కెనరాబ్యాంక్ జనరల్ మేనేజర్ పి రవివర్మ మాట్లాడుతూ 2013 లో ప్రారంభించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విద్యాజ్యోతి స్కాలర్‌షిప్ స్కీంను తమ కెనరా బ్యాంక్ తరపున నిర్వహిస్తున్నామని, మెరిట్ విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్పులందించడంద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల మెరిట్‌ను పెంచడం లక్ష్యంగా తాము కృషి చేస్తున్నామన్నారు. 2015లో గ్రామీణ, సెమీఅర్బన్ శాఖల ద్వారా కూడా ఈ స్కీంను విస్తరించామన్నారు. గత 11 ఏళ్ళల్లో 95వేలమంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రు.46కోట్లు స్కాలర్‌షిప్‌లు అందించామన్నారు. ఈ 2023-24లో రు.18కోట్లను 44742 మంది విద్యార్థులకు మంజూరు చేశామన్నారు. ఇప్పటివరకు మొత్తం 1,39,742 మంది విద్యార్థులకు రు.64కోట్లు ఈ స్కాలర్‌షిప్పుల ద్వారా అందించామన్నారు.

# ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు ఇకనైనా మారండి

## - టిడిపి నేత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి



**అనంతపురం, ఆగస్టు 14 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి నేత, తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి బుధవారం ఒక వీడియో సందేశం ద్వారా సంచనల వ్యాఖ్యలు చేశారు. ఆయన వ్యాఖ్యలు ఇలా ఉన్నాయి.. ఐఎఎస్‌లు, ఐపిఎస్‌లు ఇకనైనా మారండి సార్.. అంటూ..చాలా బాధాకరంగాఉంది. మేము కేసుల్లో ఉంటే ఉదయానే వెళ్లి సంతకాలు పెట్టండి అంటూ బెయిల్స్ ఇస్తారు. ప్రస్తుతం ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లకు ఇలాంటి పరిస్థితులు రావడం బాధాకరంగా ఉంది. గతంలో చాలా దారుణాలు జరిగాయి. ఎలాంటి సంబంధం లేని వారిపై కేసులు పెట్టి జైళ్లకు పంపారు. నా విషయంలో పోలీస్‌స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చి 20 రోజులు అయింది. ఎంత వరకు తప్పు చేశానో నాకు తెలుసు. తప్పు చేసి ఉంటే బాధపడే వాన్ని కాదు. ఈ రోజు జరుగుతున్న పరిస్థితులపై సంతృప్తికరంగా లేను క్షమించండి. ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు ఇక ముందు ఇలా చేయవద్దండి అంటూ జేసి ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మాకు కోర్టు కండీషన్ బెయిల్ ఇచ్చింది. మీకు మాత్రం కండిషన్ బెయిల్ డిజిపి ఇచ్చారు. కండిషన్‌బెయిల్ అంటే ఉదయం సాయంత్రం సంతకాలు పెట్టి నిబంధనల ప్రకారం ఉండాలి. ఆ పరిస్థితి ఐఏఎస్, ఐపిఎస్‌లకు వర్తించవ. ప్రస్తుతం జరుగుతున్న పరిణాల పట్ల నేను హ్యాపీగా లేనుసార్.. ఇకనైనా ఐఏఎస్‌లు, ఐపిఎస్‌లు మారాలని విజ్ఞప్తి చేస్తున్నానంటూ ఒక వీడియో ద్వారా జేసి ప్రభాకర్‌రెడ్డి తన అభిప్రాయాన్ని వెల్లడించారు. జేసి ప్రభాకర్‌రెడ్డికి గతంలో గుండెపోటు తీవ్రంగా రావడంతో బైపాస్ సర్జరీ కూడా చేశారు. ఆ సర్జరీ నుంచి కోలుకుని రాజకీయాల్లో విధి నిర్వహణలో చురుగ్గా పాల్గొంటూ వచ్చారు. ఇటీవల మళ్లీ హైదరాబాదులో గుండె పరీక్షలు చేయించిన నేపథ్యంలో మళ్లీ వైద్య నిపుణులు స్టంట్లువేసి చికిత్సలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఇటీవల ఒక వీడియో సందేశం ద్వారా తాడిపత్రి ప్రాంతంలో ఇసుకను అక్రమంగా తరలించే వారిపై విరుచుకు పడ్డారు. ప్రస్తుతం మళ్లీ మరో వీడియో ద్వారా ఐఏఎస్‌లు, ఐపిఎస్‌ల గురించి తనదైన శైలిలో ఆరోపణలు గుప్పించడం చర్చనీయాంశంగా మారింది.

# టిడిపి నాయకుడు శ్రీనివాసులు దారుణ హత్య

**పత్తికొండ,ఆగస్టు 14,ప్రభాతవార్త** మండల పరిధిలోని హోసూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు వాకిట శ్రీనివాసులు(45)ను గుర్తుతెలియని దుండగులు దారుణంగా హత్య చేశారు. వివరాల మేరకు ఇలా వున్నాయి. బుధవారం తెల్లవారుజామున వాకిట శ్రీనివాసులు బహిర్భూమికి వెళ్లగా గుర్తుతెలియని దుండగులు కళ్లలో కారం చల్లి మారణాయుధాలు కత్తులతో దారుణంగా హత్య చేయడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ బిందు మాధవ్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి,సిఐ జయన్నలతో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి డాగస్క్వాడ్ క్లూస్ టీం ద్వారా దర్యాప్తు ప్రారంభించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ టిడిపి నాయకుడు వాకిట శ్రీనివాసులును హత్య చేసిన దుండగులను పట్టుకునేందుకు అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నా మన్నారు. తొందరలోనే నిందితులను పట్టు కుంటామని తెలిపారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు హుటాహుటిన హోసూరుకి వెళ్లి హత్య జరిగిన ప్రదేశంలో శ్రీనివాసులు మృతదేహాన్ని చూసి కన్నీరు మున్నీరయ్యారు.
మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# స్వాతంత్ర్య వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించండి

## - ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

**సచివాలయం,ఆగస్టు 14,ప్రభాతవార్త :** దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75వసంతాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ ప్రతి ఇంటిపై మువ్వనెల జాతీయ పతాకాన్ని ఎగురువేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంపై బుధవారం విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించి కార్యక్రమం విజయవంతానికి తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజల్లో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకు, జాతీయజెండా ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియజేసి వారిలో చైతన్యాన్ని కలిగించేందుకు ఊరూ వాడా హర్ ఘర్ తిరంగా ర్యాలీలను నిర్వహించుటలో జిల్లా కలెక్టర్లు కీలకభూమిక పోషించాలని సిఎస్ ఆదేశించారు. 15వ తేదిన జరిగేస్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించాలని సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అలాగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లోనూ, ఎట్ హోమ్ కార్యక్రమంలోనూ ప్రజల్లో దేశభక్తి భావాలను పెంపొందించే రీతిలో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. అదే విధంగా జాతీయజెండాతో ఉన్న సెల్ఫీ ఫోటోలను, వీడియోలను గ్రామ,వార్డు సచివాలయాల సిబ్బంది ద్వారా అప్‌లోడ్ చేయాలన్నారు. అనంతర హర్ ఘర్ తిరంగా కాన్వాస్‌పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సంతకం చేశారు.
ఈ వీడియో సమావేశంలో రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి వినయ్‌చంద్, వివిధ జిల్లాల

# అస్సైన్డ్ భూములను అప్పనంగా కాజేస్తున్నారు

## - ఒక కుటుంబం ఆస్తి పంపకాల్లో వెలుగులోకి వచ్చిన వ్యవహారం




పట్టణ శివారు ముస్లీం ఖబరస్తాన్ ఎదురుగా ఉన్న అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు చెప్పబడుతున్న ప్రభుత్వ అసైండ్ భూమి

**ఉరవకొండ, ఆగస్టు 14 ప్రభాతవార్త** అనంతపురం జిల్లాలోని ఉరవకొండ ప్రాంతంలో ప్రభుత్వ అసైన్డ్ భూముల ఆక్రమణలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ఆక్రమించిన భూములను ఆక్రమణదారులు నిర్భయంగా రెవిన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలకు చెందిన అధికారుల సహకారంతో డాక్యుమెంటు రైటర్ల సలహాలు, సూచనలతో ఎంచక్కా పట్టాభూములుగా సర్వే నంబర్లను మార్పు చేసి తమ పేరుమీద మార్పు చేసుకొంటున్నారు. ఆక్రమించిన అసైన్డ్ భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు చేయించుకొని వాటిని అమ్ముకొని లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. ఉరవకొండ ప్రాంతంలో అడిగేవాడు లేడన్నట్టు ఈ వ్యవహారం కొనసాగుతుండగా ఇటీవల జరిగిన ఒక అసైన్డ్ భూమి అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయమై సమగ్ర విచారణ కోరుతూ పట్టణానికి చెందిన కొందరు రెవిన్యూ అధికారులను ఆశ్రయించడం విశేషంగా చెప్పాలి. వివరాల్లోకి... ఉరవకొండ పట్టణ శివారు ముస్లీంల ఖబరస్తాన్ ముందు అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కనగల సర్వే నంబర్ 361లోని బూదగవి పొలంలోగల ప్రభుత్వ అసైన్డ్ భూమిలో ఒక ఎకరానికి పైగా భూమిని కొందరు అక్రమించుకొని ఏకంగా తమ పేరుపై రిజిస్ట్రేషన్ చేయించుకొని దాన్ని తమ కుటుంబ సభ్యుడికి దాన విక్రయం చేసినట్లు ఈ ఏడాది జనవరి నెలలో ఉరవకొండ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం పట్టణానికి చెందిన సదరు పేరున్న ఒక కుటుంబం ఆస్తి పంపకాల వ్యవహారం ద్వారా బయటకు పొక్కింది. సదరు కుటుంబానికి సర్వే నంబర్ 360లో భూమి ఉండగా 2014లో కుటుంబంలోని ఐదుగురు అన్నదమ్ములు వాటాలు వేసుకొని పంచుకోగా ఒకరు తన వాటాకు వచ్చిన భూమితోపాటు పక్క సర్వే నంబర్ 361లోని అసైన్డ్ భూమిని కలిపి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రెవిన్యూ శాఖలోని రిజిస్ట్రేషన్ శాఖలో డాక్యుమెంట్ రైటర్ కూటమిగా ఏర్పడి ఈ వ్యవహారాన్ని చక్కబెట్టినట్లు సమాచారం.

# వైఎస్సార్సీ పాలనలో డీలర్ వ్యవస్థను నిర్వీర్యం చేసారు

## - రేషన్ డీలర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దివిలీల మాధవరావు

**తిరుపతిరూరల్, ఆగస్టు14 ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వంలో రేషన్ డీలర్స్‌కు పూర్వవైభవం వచ్చిందని, గత వైకాపా పాలనలో రేషన్ డీలర్ వ్యవస్థను నిర్వీర్యం చేసారని రేషన్ డీలర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దివిలీల మాధవరావు ఆవేదన వ్యక్తం చేసారు. యండియు వ్యవస్థను తీసుకొచ్చి, డీలర్స్ వ్యవస్థను నిర్వీర్యం చేసారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రేషన్ డీలర్స్‌కు ఫ్రెండ్లీ వాతావరణాన్ని కల్పిస్తుందని, యండియు వ్యవస్థ రద్దుకు కృషి చేస్తుందని తెలిపారు. సి.యం. చంద్రబాబు నాయుడు హయాం 2019-24 మధ్యకాలంలో రూ.20 రుపాయాలు వున్న కమీషన్‌ను రూ.70రుపాయాలకు, రూ.100 రుపాయాలకు పెంచడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా ఇవ్వటం వలన రాష్ట్రంలోని డీలర్స్‌కు సంవత్సరానికి రూ.18 కోట్లు చొప్పున, ఐదు సంవత్సరాలకు రూ.90 కోట్ల రుపాయాలు అదనపు ఆధాయం లభించిందన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం రాకతో డీలర్స్‌కు మంచి రోజులు వచ్చాయని, యండియు వ్యవస్థను రద్దు చేయడంతో పాటు నిత్యవసర వస్తువులను రేషన్ డీలర్ ద్వారా సరఫరా చేయుటకు కృషి చేస్తుందని తెలిపారు. రేషన్ డీలర్స్ గ్రామీణ ప్రాంతాలలో గౌరవ వేతనం రూ.7500 రుపాయాలు, క్వింటాకు రూ.100 రుపాయాలు కమీషన్, పట్టణ ప్రాంత డీలర్స్‌కు రూ.10000వేలు గౌరవ వేతనం, క్వింటాకు రూ,150 కమీషన్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. గతంలో చంద్రబాబునాయుడు డీలర్స్ సంక్షేమం కోసం జారీ చేసిన జీవో-5, 20లను తిరిగి అమలు చేయాలన్నారు. రాష్ట్రంలోని 64 లక్షల పింఛన్లను డీలర్స్ ద్వారా పంఫిణి చేయించాలని, ప్రతి పింఛన్‌కు రూ.10 రుపాయాలు కమీషన్ ఇవ్వాలని సూచించారు. సంక్షేమ కార్యక్రమాలను డీలర్స్ ద్వారా లబ్దిదారులకు పంఫిణి చేయించి, కార్మికుల వేతన చట్టం ప్రకారం గ్రామీణ ప్రాంతంలో నెలకు రూ.18500 రుపాయాలు, పట్టణ ప్రాంతంలో రూ.2400 రుపాయాలు ఇవ్వాలన్నారు.



## ఎమ్మెల్యే జోగేశ్వరరావును కలిసిన తహసిల్దార్ తేజేశ్వరరావు...

**రాజమహేంద్రవరం రూరల్, ఆగస్టు 14 ప్రభాతవార్త**
మండపేట తహసిల్దార్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన తేజేశ్వరరావు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. మండపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం తహసిల్దార్ తేజేశ్వరరావు ఎమ్మెల్యే ను కలిసి పుష్పగుచ్ఛన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండలంలో చేపట్టనున్న కార్యక్రమాల వివరాలను ఎమ్మెల్యేకు తహసిల్దార్ వివరించారు.



### ఘనంగా స్ఫూర్తివంతంగా స్వాతంత్ర్య దినోత్సవం

# వేడుకలు నిర్వహించుకుందాం

## జాతీయ స్ఫూర్తి నింపేలాగా కార్యక్రమాలు నిర్వహణ ఉండాలి : కలెక్టర్ పి ప్రశాంతి



**ం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 14 ప్రభాతవార్త**
హర్ ఘర్ తీరంగ వేడుకల్లో అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, స్వచ్ఛంధ సంస్థలు, వివిధ విభాగాలను భాగస్వామ్యం చేసేలాగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియజేశారు. బుధవారం ఉదయం జిల్లా డివిజన్ మండల స్థాయి అధికారులతో "హార్ ఘర్ తిరంగ" కార్యక్రమం నిర్వహణపై టెలి కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సూచన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని, స్వాతంత్ర స్ఫూర్తిని పెంపొందించేలాగా కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొనడం జరిగింది. ఆయా కార్యక్రమాల ఫోటోలను "హార్ ఘర్ తిరంగ" వెబ్సైట్ లో అప్లోడ్ చెయ్యాలని పేర్కొన్నారు. దేశం కోసం నిస్వార్ధంగా పనిచేసిన స్వాతంత్ర సమరయోధుల కు ఘనమైన నివాళులు అర్పించే విధానంలో యువతలో, ప్రజల్లో స్ఫూర్తి పొందే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని, వాటి ఫోటోలను టూరిజం అధ్వర్యంలో వెబ్సైట్ లో అప్లోడ్ చెయ్యాల్సి ఉందన్నారు. పాఠశాల విద్యార్థులు కళాశాల విద్యార్థులు ఇంజనీరింగ్ వైద్య తదితర విద్యార్థితో కూడి బృందాలుగా సెల్ఫీ ఫోటోలను తీసుకోవడం ర్యాలీలను నిర్వహించి వాటి ఫోటోలను తీసుకొని అప్లోడ్ చేయాల్సి ఉంటుందన్నారు. అదే విధంగా వైద్య ఆరోగ్య, మునిసిపల్ కార్పొరేషన్, పురపాలక సంఘాలు, గ్రామ పంచాయతీలు, జిల్లా, డివిజన్, మండల స్థాయి కార్యాలయాలలో వేడుకలని నిర్వహించాలన్నారు. శానిటరీ వర్గాలు, స్ట్రీట్ వెండర్స్, డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, కార్యకర్తలు, ఉపాధిహామీ వేతన దారులు క్షేత్ర స్థాయిలో, వివిధ కమ్యూనిటీ, యూనియన్స్ లతో స్వచ్ఛంధ సంస్థల తో కూడిన బృందాలుగా ఏర్పడి సెల్ఫీల తీసుకుని హర్ ఘార్ తిరంగా వెబ్ సైట్ లో అప్లోడ్ చెయ్యాలని పిలుపు ఇచ్చారు..వివిధ శాఖల ఉద్యోగులు గ్రూపులుగా ఏర్పడి ఫోటో లు తీసుకుని వాటినీ అప్లోడ్ చెయ్యాలని పేర్కొన్నారు. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా సేకరించిన ఫోటోలను ప్రభుత్వ వెబ్సైట్లో అప్లోడ్ చేసేందుకు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మండలాలలో జరిగే కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయడంతో పాటు స్ఫూర్తివంతమైన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. అదే విధంగా ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జెండా ఆవిష్కరణ ఫోటోలు కూడా తీసుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందించేలా ఘనంగా నిర్వహించడంతో పాటు గ్రూపు ఫోటోలు కూడా తీసుకుని నగరంలోని ప్రధాన కూడళ్లు, దర్శనీయ స్థలాలు, దేవాలయాలు, మసీదులు, చర్చి లు తదితర చోట్ల స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు చేపట్టి వాటి ఫోటోలను టూరిజం అధికారులు పంపాలన్నారు. కందుకూరి వీరేశలింగం నివాసం, దామెర్ల ఆర్ట్ గ్యాలరీ, గౌతమి గ్రంథాలయం, పుష్కర ఘాట్, వై జంక్షన్, అంబేద్కర్ జంక్షన్, కోటిపల్లి బస్టాండ్ గోకవరం బస్టాండ్, గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్, మహిళా కళాశాల, విద్యాసంస్థలు, వృద్ధాశ్రమం అనాధాశ్రమాలు, ప్రభుత్వ ఆసుపత్రి కలెక్టరేట్ మున్సిపల్ కార్యాలయం, పంచాయతీ కార్యాలయాలు సచివాలయాలు, రైతు దేవా కేంద్రాలు, ఎన్టీఆర్ హెల్త్ క్లినిక్స్, అన్నా క్యాంటీన్లు వద్ద తీసుకున్న ఫోటోలను వెబ్సైట్ లో అప్లోడ్ చెయ్యాల్సి ఉంటుందన్నారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయి అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు.

## విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయాలి..

### సర్పంచ్ శాంతకుమారి..



**అంబాజీపేట,ఆగస్టు 14, ప్రభాతవార్త..**
విద్యార్థులలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయాలని మాచవరం సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మాచవరం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్,వ్యాసరచన,వేషధారణ పోటీలు గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు.స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల చెందిన 70 మంది విద్యార్థులు చిత్రలేఖనం పోటీలో పాల్గొన్నారని,అలాగే పంచాయతీ పరిధిలోని ప్రాధమిక పాఠశాలలకు చెందిన సుమారు 80 మంది విద్యార్థులు క్విజ్, వ్యాచరచన, వేషధారణ పోటీలలో పాల్గొన్నారన్నారు. భరతమాత,దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమరవీరుల వేషధారణ పోటీలో పాల్గొన్న 20 మంది విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందించడంతోపాటు వ్యాసరచన,క్విజ్ పోటీలలో ప్రధమ,ద్వితీయ,తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఆగస్టు 15న (నేడు) బహుమతులు అందజేస్తామని సర్పంచ్ శాంతకుమారి తెలిపారు.న్యాయ నిర్ణేతలుగా సహజకవి వెంకట్ పొలమూరి, జిత్తుక ఆశీర్వాదం లు వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి జి.జి.వి.కె.కుమార్,వార్డు సభ్యులు మట్టపర్తి సాంబశివరావు,గోసంగి సత్యనారాయణ, నెల్లి దుర్గా ప్రసాద్,కుసుమ విజయ,కోట గోపి కుమార్, గుమస్తా ఏసు, బిల్ కలెక్టర్ గంద్రోతు సుబ్రహ్మణ్యం, పే బ్యాక్ టు సొసైటీ ఆర్గనైజేషన్ అధ్యక్షులు నక్కా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ హైగ్గీ రెస్టారెంట్ కు అవార్డు



**కాకినాడ రూరల్ ఆగస్టు 14 ప్రభాతవార్త**
మహిళా పారిశ్రామికవేత్తలను గుర్తించి, వారికి మద్దతునిచ్చే స్విగ్గీ 'షీ ద చేంజ్' కార్యక్రమంలో భాగంగా 'హైగ్గీ మల్టీ క్యూసిన్ రెస్టారెంట్' కి ప్రతిభా పురస్కారం దక్కింది. ఈ మేరకు మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆర్థిక కార్పొరేట్ వ్యవహారా మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా కాకినాడ హైగ్గీ రెస్టారెంట్ అధినేత కాకిలేటి పల్లవి ప్రతిభా పురస్కార ధ్రువ పత్రం అందజేశారు. అసాధారణమైన నాయకత్వం నాణ్యత పట్ల నిబద్ధత ఆమెకు ఈ ప్రతిష్టాత్మక గుర్తింపును తెచ్చిపెట్టిందనీ స్విగ్గీలో నేషనల్ బిజినెస్ హెడ్ సిద్ధార్థ్ భకూ చెప్పారు. మహిళల నేతృత్వంలోని వ్యాపారాలకు మద్దతు ఇవ్వడానికి ఆసక్తి ఉన్నవారికి ఈ రంగంలోకి రావడానికి ఇది తోడ్పడుతుందన్నారు. అక్టోబర్ 2019లో స్థాపించబడిన హైగ్గీ బిర్యానీ చైనీస్ వంటకాల నుండి ప్రామాణికమైన దక్షిణ భారత ఇష్టమైన వాటి వరకు విభిన్నమైన మెను ద్వారా అంకితమైన కస్టమర్ బేస్‌ను సంపాదించుకుందన్నారు. భారతదేశం యొక్క అగ్రగామి ఆన్ డిమాండ్ సౌకర్యవంతమైన ప్లాట్‌ఫారమ్ అయిన స్విగ్గీతో భాగస్వామ్యం ఉపయుక్తమవుతుందని పల్లవి సందర్భంగా తెలిపారు. లాక్‌డౌన్ తర్వాత, కస్టమర్ ప్రాధాన్యతలు మార్కెట్ సంభావ్యత గురించి మరింత తెలుసుకునే అవకాశం ఏర్పడిందని చెప్పారు.

### గోదావరీ పుష్కర్‌ఘాట్‌లో వేడుకగా

# గోదావరి హారతి, జెండా పండగ ప్రదర్శన

**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగస్టు 14 ప్రభాతవార్త**
అజాధికా అమృత్ ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ తిరంగ జెండా కార్యక్రమంలో భాగంగా గోదావరీ నది ఒడ్డున గోదావరీ హారతి కార్యక్రమం, జాతీయ జెండా పండుగలో లో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పాల్గొన్నారు.అజాధికా అమృత్ ఉత్సవ్ వేడుకల్లో భాగంగా బుధవారం పర్యాటక, దేవదాయ , మత్స్య శాఖ, ఆర్ ఎం సీ అధ్వర్యంలో పుష్కరఘట్ వద్ద సాంస్కృతిక, ఆధ్యాత్మిక, జాతీయ జెండా ప్రదర్శన, మత్స్య కారులు ప్రదర్శన లు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, రానున్న రోజుల్లో గోదావరీ హారతి కార్యక్రమం కు మరింత శోభ చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజమహేంద్రవరం నగరానికి గోదావరీ హారతులు ఒక ప్రత్యేకతను సంతరించుకునేలా రూపుద్దిద్దడం జరుగుతుందని పేర్కొన్నారు. గోదావరీ పుష్కరాలు దృష్టిలో పెట్టుకొని మరింత శోభాయమానంగా తీర్చిదిద్దడం జరుగుతుందని అన్నారు.



**గోదావరీ హారతులు:**
దూప హారతి, ఏక హారతి , నేత్ర హారతి, బిల్వ హారతి , నాగ హారతి, పంచ హారతి, ముత్య హారతి, నంది హారతి, సింహ హారతి, రుద్ర హారతి, చక్ర హారతి, కుంభ హారతి, కర్పూర హారతి, నక్షత్ర హారతి లు పండితులు అత్యంత శోభాయమానంగా, భక్తి ప్రపత్తులతో హారతులు సమర్పించారు. చిన్నారులు జాతీయ భావం తో కూడిన నృత్య ప్రదర్శన ఇవ్వడం జరిగింది.ఏహారతులు అనంతరం వేద పండితులు ఆశీర్వచనం అందచేశారు. అనంతరం మత్స్య కారులతో, నృత్య కళాకారులు లతో కలిసి జెండా ప్రదర్శన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.

## దేశభక్తిని,సమైక్యతను చాటేలా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలి

### -జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్




**కోనసీమ బ్యూరో ఆగస్టు 14 (ప్రభాతవార్త):**
దేశభక్తిని, సమైక్యతను చాటేలా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్ లో ఆజాది కా అమృత్ మహోత్సవాల లో భాగంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలు నిర్వహించిన హర్ ఘర్ తిరంగా ర్యాలీ ని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించి ర్యాలీ లో పాల్గొన్నారు.తిరంగా ర్యాలీ ని అమలాపురం కలెక్టరేట్ నుంచి నల్ల వంతెన వరకు హర్గర్ తిరంగా,భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆజాదీకా అమృత్ మహోత్సవాలలో భాగంగా ప్రజలలో దేశభక్తిని సమైక్యతా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఆగస్టు 9 నుంచి 15 వరకు హర్గర్ తిరంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారుఈ తిరంగా క్యాంపెన్లో భాగంగా ఆగస్టు 13 నుంచి 15 వరకు పౌరులందరూ వారి ఇళ్ల లో జాతీయ జెండాను ఎగరవేయడం జాతీయ జెండాతో సెల్ఫీలు దిగి హర్గర్థిరంగా వెబ్సైట్లో అప్లోడ్ చేయడం వంటి కార్యక్రమాలు చేయాలన్నారు.ర్యాలీ అనంతరం హర్గర్ తిరంగా సెల్ఫీ పాయింట్ వద్ద జిల్లా కలెక్టర్ సెల్ఫీ దిగారు. హర్ ఘర్ తిరంగా కాన్వాస్ బోర్డు మీద సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఎం వెంకటేశ్వర్లు పిడి డిఆర్డిఏ డాక్టర్ శివశంకర ప్రసాద్,జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ హెడ్ కోచ్ సురేష్ కుమార్ స్వయం సహాయక సంఘ మహిళలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ శిక్షకులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఇంటి వద్ద జాతీయ పతాకం అందించిన పోస్టల్ డిపార్ట్మెంట్

**కొత్తపేట రూరల్ ఆగస్టు 14, ప్రభాతవార్త**
హర్ గర్ తీరంగా క్యాంపెయిన్ సందర్భంగా కొత్తపేట పోస్టల్ డిపార్ట్మెంట్ వారు వాడపాలెంలో ఎమ్మెల్యే సత్యానందరావు వారి ఇంటి వద్ద వారి సతీమణి కమలారాణి మరియు వారి కుమారుడు సందీప్ కి జాతీయ జెండాని అందజేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ ఇన్స్పెక్టర్ అమర్నాథ్, మేల్ ఓవర్సెర్ అర్జున్, జగత్ సతీష్, మరియు పోస్టల్ సిబంది పాల్గొన్నారు.



## దుర్గాదేవి వార్షికోత్సవ ఉత్సవం...

## భక్తులకు అన్నదానం...



**రాజమహేంద్రవరం రూరల్ ఆగస్టు 14, ప్రభాతవార్త**
మండపేట కలువ పువ్వు సెంటర్ లో వేంచేసి వున్న శ్రీ దుర్గాదేవి అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు బుదవారం ఘనం గా నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు.ఆలయాన్ని సుందరం గా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా టౌన్ హాల్ వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.విశేష పూజలు, అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. శ్రీ దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం సంధర్భంగా బుధవారం ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు శ్రీ దుర్గాదేవి ఆలయన్ని సందర్శించారు. అమ్మవార్ని దర్శించుకున్నారు. అమ్మవార్కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, మాజీ సొసైటీ అధ్యక్షులు మల్లిపూడి గణేష్, శిరంగ ఈశ్వరరావు, పెద్ద చౌదరి, పుల్లాజి, తదితర్లు పాల్గొన్నారు.


**KAKINADA MUNICIPAL CORPORATION**
**'e' PROCUREMENT NOTIFICATION**
Roc No. 3745A/2024/E3, Dated:14.08.2024
Tenders invited through ap e procurement platform for 23 works with an estimated contract value of Rs. 1,38,44,496/- from the eligible contractors in the following manner.
**Twenty Two Works for an amount of Rs. 1,24,96,664/-**
Last date and time for downloading bid documents: Dt:27.08.2024 upto 02-00 PM Last date and time for submission of bids: Dt:27.08.2024 upto 02-30 PM
**One Works for an amount of Rs. 13,47,832/-**
Last date and time for downloading bid documents: Dt:02.09.2024 upto 02-00 PM Last date and time for submission of bids: **Dt:02.09.2024 upto 02-30 PM**
Tender Inviting Authority: **Commissioner, Municipal Corporation, Kakinada Mail: kkd_mplcorp@yahoo.com, Call Centre Phone:0884-2357722**
Further details can be seen at 'e' procurement market place @ **www.apeprocurement.gov.in**
**Sd/- Smt. Bhawna,** I.A.S.
Commissioner, Municipal Corporation, Kakinada

## మహిళ మెడలో పుస్తెలతాడు లాక్కుని

# పరారైన దుండగులు..

**అంబాజీపేట,ఆగస్టు 14, ప్రభాతవార్త..**

నడిచి వెళుతున్న మహిళ మెడలో పుస్తెలతాడును లాక్కుని ఇద్దరు యువకులు మంగళవారం రాత్రి మోటార్ బైక్ పై పరారయ్యారు. దీనికి సంబంధించి బాధితురాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ముక్కామల పంచాయతీ పరిధి బుద్ధానగర్ కు చెందిన మోరంపూడి నాగమణి స్థానికంగా ఓ షాపు నిర్వహించుకుంటున్నారు. షాపులో పని ముగించుకుని మంగళవారం రాత్రి సుమారు 9 గంటల ప్రాంతంలో ఇంటికి ఒంటరిగా నడిచి వెళుతుండగా బైకుపై వచ్చిన ఇరువురు యువకులు ఆమె మెడలోని రెండున్నర కాసుల బంగారపు సూత్రాలతో ఉన్న తాడును అపహరించుకుపోయారు. చుట్టుపక్కల జన సంచారం లేకపోవడంతో ఆమె బిగ్గరగా కేకలు వేసినా ఫలితం లేకుండా పోయింది. దాంతో అంబాజీపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ సంఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్సై వై.సూర్యనారాయణ తెలిపారు.

## నాన్న ఆశయ సాధనకు కృషి చేయాలి : సాయి తర్షిత్

### శంఖవరంలో పుస్తకాలు పంపిణీ



**శంఖవరం ఆగస్టు 14 ప్రభాతవార్త**

నిరంతరం ప్రజా శ్రేయస్సుకై పరితపించి, ఎన్నో సేవా కార్యక్రమాలను అందించి ప్రజల మనస్సులో సుస్థిర స్థానం సంపాదించుకున్న దివాంగత నేత వరుపుల రాజా ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ తనయుడు సాయి తర్షిత్ పేర్కొన్నారు.. దివంగత నేత వరుపుల రాజా 49వ జన్మదినం పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం శంఖవరం జిల్లా పరిషత్ స్కూల్లో విద్యార్థులకు పుస్తకాలు, కత్తిపూడి రిఫరల్ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సాయి తర్శిత్ మాట్లాడుతూ దివంగత నేత వరుపుల రాజా ప్రత్తిపాడు నియోజకవర్గాన్ని టిడిపి కంచుకోటగా తీర్చిదిద్దారని, పార్టీ అధిష్టానంలోనూ రాజా సముచిత స్థానం సంపాదించుకున్నారన్నారు. రాజా హత్మారణం నియోజకవర్గ ప్రజలను, టిడిపిను తీవ్ర నిరాశకు గురిచేసిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం తన తల్లి సత్యప్రభ నిరంతరం కృషి చేస్తున్నారని, సత్యప్రభను అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలు గెలిపించి తన తండ్రి రాజాకు ఘన నివాళులర్పించారు అన్నారు. ఈ కార్యక్రమంలో బ ద్ది రామారావు కీర్తి సుభాష్ గాబు కృష్ణ, కెలంగి జనార్ధన్ , గాబు శివ కంచిబోయిన శ్రీను,కొయ్య వీర సత్యనారాయణ, పిర్ల ప్పారావు, దేశలంక వెంకటరమణ ,రాజాల చిట్టిబాబు, జనసేన నాయకులు కరణం సుబ్రహ్మణ్యం ,గాబు సుభాష్ , కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే నెహ్రూ,నవీన్‌ను కలిసిన ఎస్సై రఘునాథరావు



**జగ్గంపేట/గండేపల్లి ఆగస్టు 14 (ప్రభాతవార్త):**

జగ్గంపేట ఎస్సైగా టి రఘునాథరావు బుధవారం బాధ్యతలు చేపట్టారు.అనంతరం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.అల్లూరి సీతారామరాజు జిల్లా జట్టింగి పోలీస్ స్టేషన్ ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనకు జగ్గంపేట స్టేషన్ బదిలీపై వచ్చారు.మీడియాతో మాట్లాడుతూ జగ్గంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట వేస్తానని ఎస్సై రఘునాథరావు అన్నారు.ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం,జీను మణిబాబు, దేవరపల్లి మూర్తి, కుంచే తాతాజీ, కర్రీ రామచంద్రారెడ్డి, సర్వసిద్ధి లక్ష్మణరావు, రాయి సాయి, దొమ్మా శ్రీను, కోండ్రోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతలకి మొక్కులు చెల్లించుకున్న లక్ష్మీదేవి



**కిర్లంపూడి/గండేపల్లి ఆగస్టు 14 (ప్రభాతవార్త):**

జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అమ్మవారి దేవాలయాలను దర్శించుకుని చీర,సారె సమర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తెలుగింటి ఆడపడుచులు జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్డు సమస్య పరిష్కారానికి కృషి

### తుమ్మలపల్లి



**కిర్లంపూడి/గండేపల్లి ఆగస్టు 14 (ప్రభాతవార్త):**

కిర్లంపూడి మండలం సోమరాయణం పేట జగనన్న కాలనీలలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని కాలనీలో నివసిస్తున్నటు ప్రజలు జగ్గంపేట జనసేనపార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ కు విన్నవించగా జగనన్న కాలనీలో రోడ్లు పరిశీలించారు. రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం రోడ్లను అస్సలు పట్టించుకోలేదని మా కూటమి ప్రభుత్వంలో అన్ని రోడ్లు వేయిస్తామని ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కి తెలియజేసి తక్షణమే రోడ్లు వేసే విధంగా కృషి చేస్తానని రమేష్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాపేటి చిట్టిబాబు,మాదారపు చిట్టిబాబు,గోకెడ ప్రసాద్, కాయల మణికంఠ పాలెం బాబి ఇతరులు పాల్గొన్నారు.

## ఆదిత్యలో ఆంగ్లబాషా నైపుణ్యంపై అవగాహన



**గండేపల్లి ఆగస్టు 14 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో గల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో ఆంగ్ల భాషా నైపుణ్యాలు పై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత తరుణం లో ఇంజనీరింగ్ విద్య లో ఆంగ్ల భాషా ప్రావీణ్యం ప్రతి ఒక్కరికీ తప్పనిసరి అని దాని కోసం ప్రతి విద్యార్థి కృషి చేయాలి అని తెలిపారు.ఈ కార్యక్రమం లో డీన్ స్కూల్ అఫ్ ఇంజనీరింగ్ డాక్టర్ డోలా సంజయ్ మాట్లాడుతూ అతి ముఖ్యమైన విద్యార్థి దశలో ప్రతి విద్యార్థి తమ లక్ష్య సాధనకు ఆంగ్ల భాష ను మెరుగు పరచుకోవడానికి కృషి చేయాలి అని సూచించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిధి గా విజయవాడ వి.ఆర్. సిధార్ధ డీమ్డ్ టుబియూనివర్సిటీ ప్రో.ఎం.రవిచంద్రన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డా. ఏ. వానతి , కన్వీనర్ డా. కె. సువర్ణ లక్ష్మీ, విభాగాధిపతులు డా. ఎన్.సెల్వమలర్, డా. జి.చిన్నారమ్, డా. పి. సతీష్ , ఆంగ్ల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రగతిలో ఫుల్ స్టాక్ ఫండమెంటల్స్ క్రియేటింగ్ ఇంటరాక్టివ్ డేటా డ్రైవెన్ వెబ్ అప్లికేషన్స్



**గండేపల్లి ఆగస్టు 14 (ప్రభాతవార్త):**

ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల డేటా సైన్స్ విభాగం ద్వితీయ సంవత్సర విద్యార్థిని, విద్యార్థులకు బ్రెయినోవిజన్ హైదరాబాద్ సహకారంతో "ఫుల్ స్టాక్ ఫండ మెంటల్స్ క్రియేటింగ్ ఇంటరాక్టివ్ డేటా డ్రైవెన్ వెబ్ అప్లికేషన్స్" అను అంశము పై మూడు రోజుల పాటు వర్క్ షాప్ నిర్వహించారు. కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు మాట్లాడుతూ విద్యార్థులు వెబ్ అప్లికేషన్స్ నందు ఉండే వివిధ ప్రక్రియలను ప్రాజెక్ట్స్ చేయుటకు అనుసరించవలసిన ప్రణాళికలను నిశితముగా, అనుభవ పూర్వకముగా నేర్చుకున్నారని ఇటువంటి కార్యక్రమములు విద్యార్థులలో సాంకేతిక ప్రతిభను పెంపొందించడానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ మానేజ్మెంట్ ఎం. వి. హరనాధబాబు,వైస్ ప్రెసిడెంట్ ఎం. సతీష్, డైరక్టర్-అకడమిక్స్, డాక్టర్ కె. సత్యనారాయణ, ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నరేష్, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తాళ్లూరు వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా దాపర్తి సీతారామయ్య



**గండేపల్లి ఆగస్టు 14 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం తాళ్లూరు వెంకటేశ్వర స్వామి దేవస్థానం(జియ్యన్న) చైర్మన్ గా దాపర్తి సీతారామయ్య, తాళ్లూరు హైస్కూల్ చైర్మన్ జీరి సత్తిబాబు, తాళ్లూరు మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల చైర్మన్ లు గా మలిరెడ్డి చంద్రశేఖర్, బూర కళ్యాణి, తాళ్లూరు రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా వెంకట వీర వెంకట సత్యనారాయణ నియమించబడ్డారు. వీరందరూ జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మర్యాద పూర్వకంగా కలిశారు. వీరందరినీ ఎమ్మెల్యే ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం,కొత్త కొండబాబు, సర్పంచి ఎస్ వీరబాబు, పాలచర్ల గోపాలకృష్ణ, ముండ్రు శ్రీనివాసరావు, కోండ్రు అప్పలరాజు, అయినవిల్లి బుల్లియ్య, వెలుదిండి వీరబాబు, ఇజ్జిన రాంబాబు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సఖినేటిపల్లి నూతన తహసీల్దార్ గా భాద్యతలు స్వీకరణ

**సఖినేటిపల్లి ఆగష్టు 14, ప్రభాత వార్త:**

డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం నూతన తహసీల్దార్ గా సీహెచ్ నాగ లక్ష్మమ్మ భాద్యతలు స్వీకరించారు . ఆమె అయినవల్లి లో మండల రెవెన్యూ అధికారిణి గా పని చేశారు . ప్రస్తుతం సఖినేటిపల్లి తహసీల్దార్ గా బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, విఆర్ఓ లు, తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.



## చిరస్మరణీయుడు అడబాల కుందరాజు

### ఎమ్మెల్యే నెహ్రూ,మాజీ మంత్రి నరసింహం, నవీన్, రాంజీ





**గండేపల్లి ఆగస్టు 14 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం ఉప్పలపాడు సర్పంచ్ అడబాల రామాంజనేయులు తండ్రి మాజీ సర్పంచ్, జగ్గంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ స్వర్గీయ అడబాల కుందరాజు విగ్రహ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,మాజీ మంత్రి తోట నరసింహం,జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్, తోట రాంజీ ముఖ్య అతిథిలుగా హాజరై కుందరాజు విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నాకు ఎప్పుడూ రాజకీయంగా ఉపయోగపడకపోయిన ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని విగ్రహాలను ఏర్పాటు చేసినప్పుడు వారిలోని మంచి లక్షణాలు ఆయన గొప్ప వ్యక్తిత్వం ఉన్న నాయకుడని ఆయనలోని పట్టుదల వ్యక్తిత్వం స్వభావం ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కోర్పు లచ్చయ్య దొర, ఓబిణ్ణి సత్యనారాయణ,నక్కా సత్తిబాబు,ఎస్వీఎస్ అప్పలరాజు,అడబాల భాస్కరరావు,తోట రవి, తోట గాంధీ, కుంచే రాజా, మారిశెట్టి భద్రం,అడబాల రామాంజనేయులు, కందుల చిట్టిబాబు, జనపరెడ్డి బాబు, జాస్తి వసంత్, మరోతి శివ గణేష్, ఎస్ వి బాబు, యర్రంశెట్టి బాబ్జి అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సంక్షేమ వసతి గృహాలకు

# టీవీలు బహూకరణ




**రౌతులపూడి, ఆగస్టు 14( ప్రభాత వార్త ):**

మండలంలోని ములగ పూడి బీసీ బాలుర వసతిగృహం, రౌతులపూడిసమీకృతబాలుర వసతి గృహానికి నియోజకవర్గ దివంగత నేత వరుపుల రాజా 49వ పుట్టినరోజు సందర్భంగా తనయుడు సాయి దర్శిత్ టీవీలు బహుకరించారు. అదేవిధంగా సి.హెచ్.సి లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. గతంలో రాజా చేసిన సేవలను స్థానిక నాయకులు కొనియాడారు. అనంతరం కేక్ ని కట్ చేసి విద్యార్థులతో ఆనందం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు, ములగపూడి సర్పంచ్ తమరాల సత్యనారాయణ, ఎంపీపీ గంటిమళ్ల రాజ్యలక్ష్మి, మాజీ ఎంపీపీ ఇటం శెట్టి సూర్య భాస్కర్ బాబు, మాజీ సర్పంచ్ పైల సాంబశివరావు, ఎంపీటీసీయామల సురేష్, పైల రామకృష్ణ, బుద్దాల శ్రీనివాసరావు, తంతపురెడ్డి అప్పారావు,పల్లా సూరిబాబు, చింతకాయల రాజు, పంచాడ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## 21 న జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**కోనసీమ బ్యూరో ఆగస్టు 14 (ప్రభాతవార్త):**

ఆగస్టు 21 న రావులపాలెం లోని సత్యసాయి విద్యా సంస్థల ప్రాంగణం లో వికాస వారిచే నిర్వహిస్తున్న జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు బుధవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు వివిధ కంపెనీ లకు సంబంధించి పోస్టులు వివరాలను తెలుపుతూ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 28 కంపెనీలు హెచ్ఆర్ ప్రతినిధులు ఈ యొక్క జాబ్ మేళాకు హాజరైన వారిలో తమ తమ సంస్థలకు అనువైన అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారని కావున నిరుద్యోగ యువత ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కాళ్ళపై తాము నిలబడి జీవించాలని ఆయన సూచించారు. నేరుగా జాబ్ మేళా వద్ద రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద తమ పేర్లు నమోదు చేసుకుని తమ బయోడేటా తో జాబ్ మేళాకు హాజరై అర్హతలకు తగ్గట్టుగా మంచి ఉద్యోగ అవకా శాలను చేజిక్కించుకోవాలని ఆయన తెలిపారు , సుమారు 2025 ఖాళీలను భర్తీ చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని యువత ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలాని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లా మేనేజర్ జి రమేష్, బండారు సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# డాక్టర్ హత్య కేసుపై దర్యాప్తు ముమ్మరం

## రంగంలోకి దిగిన సిబిఐ.. పోలీసుల నుంచి సమగ్ర నివేదిక




**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** కోల్‌కత్తాలోని ఆర్‌జికార్ వైద్యకళాశాలలో వైద్యవిద్యార్థిని హత్యాచారం కేసును కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐ చేపట్టింది. సిబిఐ ప్రత్యేక అధికారుల బృందం,ఫోరెన్సిక్ నిపుణులతో కలిసి కోల్‌కత్తా చేరుకుంది. స్థానిక పోలీసులనుంచి మొత్తం కేసు వివరాలను అడిగి తీసుకున్న బృందం సమగ్ర దర్యాప్తునకు శ్రీకారంచుట్టింది. కేవలం ఆరు అంశాలపైనే ముందు ఫోకస్ పెంచింది.సాక్ష్యాలను ధ్వంసం చేసిన అంశంపై ఎక్కువ ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. కోల్‌కత్తా హైకోర్టు ఆదేశాలమేరకు దర్యాప్తును చేపట్టిన సిబిఐ ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం, ఆసుపత్రి పాలనా యంత్రాంగం అలక్ష్యం వంటివి ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించింది. అన్నింటికంటే ముందూ వైద్యురాలిని ఒక్కరు మాత్రమే అత్యాచారం చేసారా నిందితుడు సంజయ్‌రాయ్ ఒక సివిల్ పోలీస్ వలంటీర్ ఒక్కడే ఉన్నాడా? సంఘటన తర్వాత సాక్ష్యం మొత్తం ధ్వంసంచేసారా, హత్య కేసును ముందు ఆత్మహత్యగా ఎందుకు నమోదుచేసారు? ఆసుపత్రి యాజమాన్యం ప్రమేయం ఎంతవరకూ ఉంది. పోలీసులకు ఆలశ్యంగాసమాచారం అందిందా డాక్టరు హత్య జరిగితే ఆత్మహత్యగా ఎందుకు చిత్రించారన్న అంశాలపై దృష్టిపెట్టింది.

సిబిఐలోని స్పెషల్ క్రైమ్ యూనిట్ ముందు క్రైమ్‌సీన్‌ను సందర్శిం చనున్నది. వేలిముద్రలు, పాదముద్రలు, ఇతర ఫోరెన్సిక్ సాక్ష్యాలు సేకరించి నిందితుడి ఉనికిని ధృవీకరిస్తుంది. ఇదే టీమ్ ముందు మొబైల్ ఫోన్ డేటాను విశ్లేషించాల్సి ఉంటుంది. రాష్ట్ర పోలీసులు సేకరించిన సాక్ష్యాలు, సంజయ్‌రాయ్ వాంగ్మూలం తిరిగి మళ్లీ నమోదుచేయడం వంటివిచేస్తుంది. ఆసుపత్రి సిబ్బంది, వైద్యురాలి స్నేహితులు, ఆమెతో కలిసి భోజనం చేసిన మిత్రులందరినీ విచారించాలని సిబిఐ నిర్ణయించింది. అలాగే ఆమె కుటుంబ వైద్యులు, ఆమె తల్లితండ్రులతో పాటు ఇతర కుటుంబసభ్యులను విచారించడంతోపాటు ఆమెకు పోస్టుమార్టంనిర్వహించిన వైద్యులనుంచి కూడా వివరాలు సేకరించడంతో పాటు ఆసుపత్రిలో సంఘటన జరిగిన ప్రాంతంలోని సిసిటివి కేమేరాల ఫుటేజిని కూడా సేకరిస్తుంది. వైద్యురాలి హత్యాచారం కేసులు సీఎం మమతా బెనర్జీ కూడా ఆదివారం డెడ్‌లైన్ విధించి లేనిపక్షంలో సిబిఐకి ఇచ్చేస్తామని ప్రకటించారు. అలాగే కోల్‌కత్తా హైకోర్టు సైతం సిబిఐ దర్యాప్తు అనివార్యం అని తేల్చి దర్యాప్తుచేసి మొత్తం నివేదికమూడువారాల్లో అందచేయాలని ఆదేశించడంతో సిబిఐ వెంటనే రంగప్రవేశంచేసింది.

---



ప్రతి యేటా పంద్రాగస్టుకు

# ప్రధాని ప్రత్యేక తలపాగా..

### గడచిన పదేళ్లలో పది సంప్రదాయాలకు అద్దంపట్టే టర్బన్లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** దశాబ్దకాలంలో ప్రధాని నరేంద్రమోడీ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రతిసారి కూడా ఆయన ధరించిన తలపాగాలకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. వరుసగా విభిన్నరకాల తలపాగాలు ధరించినా వాటిలో కాషాయం మాత్రం విధిగా ఉంటూ వస్తోంది. బిజెపి పార్టీ రంగు కాషాయం అన్న సంగతి తెలిసిందే. ఆయన అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి స్వాతంత్ర్య దినోత్సవం రోజున ప్రధాని రాజస్థాన్ సాంప్రదాయక తలపాగాను ధరించారు. రాజస్థాన్ సంస్కృతి సాంప్రదాయాలను ఉట్టిపడే తలపాగాను ధరించి పంద్రాగస్టు ప్రసంగంచేసారు. బత్తాయిరంగు, పసుపు, ఆకుపచ్చ రంగుల్లో ఈ తలపాగా కనిపిస్తుంది. 2015 వేడుకల్లో కూడా ఆయన రాజస్థాన్ తలపాగానే ధరించిన అనేక రంగులతో ఉన్న తలపాగాను ధరించి అందరినీ ఆకర్షించారు. అంతేకాకుండా పొడవాటికండువా వదిలివేసి ఉన్న తలపాగా ఆయనకు బాగా నచ్చింది. ఇక 2016 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పింక్, పసుపురంగు ఉన్న టర్బన్ ధరించారు. అదే 2017 ఆగస్టు 15వ తేదీ కార్యక్రమాల్లో ప్రకాశవంతమైన పసుపురంగు తలపాగా ధరించి వచ్చారు. ఇక 2018 పంద్రాగస్టుకు కాషాయం, ఎరుపురంగు మిళితం అయిన తలపాగాతో కనిపించారు. ఇక 2019 ఆగస్టు 15 వేడుకలకు ఎంబ్రాయిడరీతో ఉన్న కాషాయరంగు తలపాగాతో వచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. 2020 పంద్రాగస్టుకు ఎర్రకోటలో ప్రసంగించినపుడు కాషాయం, క్రీమ్‌రంగు తలపాగాతో కనిపించారు. ఇక 2021 స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలకు కాషాయంతలపాగాకు వివిధ రంగుల్లో అల్లికలు కుట్లు ఉన్న తలపాగాను ధరించారు.

అదే 2022 సంవత్సరంలో ప్రధానిమోడీ తెల్లటి కుర్తా,ఆపై పైజామా ధరించి బేబీబ్లూ నెహ్రూ జాకెట్‌తో వచ్చారు. అందుకు అనుగుణంగానే ఆయన తలకు తెలుపు, బత్తాయిరంగు, ఆకుపచ్చ చారలు ఉన్న తలపాగాను ధరించి జాతి నుద్దేశించి ప్రసంగించారు. గత ఏడాది ఆగస్టు 15ను 77వ స్వాతంత్ర్య దినోత్సవం రోజున సాంప్రదాయంగా రాజస్థానీ స్టైల్‌లోని మిశ్రమ రంగుల తలపాగా ధరించి ప్రసంగించారు. ఈ తలపాగాను బంధని ప్రింట్‌అని చెపుతారు. దేశం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని గురువారం జరుపుకుంటున్నది. ఈసారి ప్రధాని ఏరంగు తలపాగాతో వస్తారన్నది ఇపుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

---

# బెల్గొరోడ్‌లోకి ఉక్రెయిన్ సేనలు

**క్యీవ్, ఆగస్టు 14:** రష్యాభూభాగంలో వేగంగా యుద్ధమేఘాలుఅలుముకుంటున్నాయి. తాజాగా కర్స్క్‌ప్రాంతంలో ఇప్పటికే వెయ్యి చదరపు కిలోమీటర్లను ఆక్రమించిన ఉక్రెయిన్ సేనలు మరో ప్రాంతంపై దృష్టిపెట్టాయి. సరిహద్దుల్లోని బెల్గొరోడ్‌పై దాడులు ప్రారంభించాయి. దీనితో ఈప్రాంతంలో అత్యవసర పరిస్థితిని విధించినట్లు అక్కడి గవర్నర్ వ్యాచెస్లావ్ గ్లాడ్కోవ్ ప్రకటించారు. దేశంలో ఫెడరల్ ఎమర్జెన్సీ విధించాలని తాముకోరుతున్నట్లు ఆయన తెలిపారు. ఉక్రెయిన్‌సేనలు ముందుకు వస్తుండటంతో ఇప్పటికే అక్కడ పలు ప్రాంతాల్లోని ప్రజలనున ఖాళీచేయించడం ప్రారంభించారు. గత వారం ఉక్రెయిన్ సేనలు వ్యూహం మార్చి రష్యా భూభాగంలో ఎదురు దాడులు మొదలుపెట్టాయి. రెండోప్రపంచ యుద్ధం తర్వాత ఇతర దేశాల సైన్యం రష్యా భూభాగంలోకి చొరబడటం ఇదే తొలిసారి. మరోవైపు రష్యాలోకి తమ సేనలు అడుగు పెట్టినట్లు అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా ధృవీకరించారు. ఆ ప్రాంతంలో మానవతా సాయం అందిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో ఉక్రెయిన్ సేనలతోసాగుతున్న భీకరపోరులో మాస్కో విజయం సాధిస్తుందని మరోవైపు పుతిన్ ధీమా వ్యక్తంచేసారు.

---

# కర్ణాటకలో కీచక టీచర్ అరెస్టు

## పాఠశాల విద్యార్థినిపై అత్యాచార యత్నం

## పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు




**బెంగళూరు, ఆగస్టు 14:** పదకొండేళ్ల పాఠశాల విద్యార్థినిపై అత్యాచారయత్నం చేసిన స్కూలు టీచర్‌ను కర్ణాటక పోలీసులు అరెస్టుచేసారు. రాష్ట్రంలోని కాలాబురాగి జిల్లాలో ఈసంఘటన జరిగింది. అలంద్ తాలూకాలోని నింబర్గా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ స్కూలులో టీచర్ ఈ నిర్వాకానికి ఒడిగట్టాడు. స్కూలులో ఐదో తరగతి చదువుతోందని, మధ్యాహ్న భోజనం తర్వాత బాలిక తరగతి గదికి వెళ్లింది. ఆసమయంలో ఆమె ఒంటరిగానే ఉన్న సమయం చూసి ఈ లైంగికదాడికి యత్నించినట్లు తేలింది. అరవొద్దని బెదిరిస్తూ ఆమెపై అత్యాచారయత్నానికి ఒడిగట్టాడు. బాలికప్రతిఘటించి సాయం కోసం గట్టిగా కేకలు వేయడంతో టీచర్ అక్కడినుంచి వెళ్లిపోయాడు. ఇంటికివెళ్లి తన తల్లితండ్రులకు సమాచారం చెప్పడంతో ముందు స్కూలు హెడ్మాస్టర్‌ను ప్రశ్నించారు. ఆ తర్వాతనే పోలీసులకు ఫిర్యాదు చేసారు.

నింబార్గ పోలీసులు టీచర్‌కోసం గాలింపు చేసి అరెస్టుచేసారు. పోక్సో చట్టం కింద నిందితుడిపై కేసులునమోదుచేసారు. అలాగే కొత్తగా వచ్చిన భారతీయ న్యాయ్ సంహిత బిఎన్ఎస్‌కింద కూడా కేసులు నమోదయ్యాయి. జిల్లాలోపోక్సో కేసులు పెరుగుతుండటంపై విద్యార్థుల తల్లితండ్రులు కూడా ఆందోళనవ్యక్తం చేస్తున్నారు. మైనర్లపై గడచిన మూడేళ్లలోనే అత్యాచారాలు గణనీయంగాపెరిగాయని చెపుతున్నారు. గత జూన్‌లోనే 13 ఏళ్ల బాలికపై అత్యాచారం కేసు నమోదయింది. బాధితురాలు చికిత్సపొందుతుండగా ఆమె 8 నెలల గర్భవతి అని తేల్చారు. తర్వాత ఆమె అవయవాల వైఫల్యంతో ఆసుపత్రిలోనే చికిత్సపొందుతూ మృతిచెందింది. నిందితులు ఆమెను గడచిన కొన్నాళ్లుగా నిరంతర లైంగిక దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే సొంత జిల్లా కాలాబుర్గి. ఆయన కుమారుడు ఆర్‌డిపిఆర్, ఐటి, బిటి మంత్రి ప్రియాంక్ ఖర్గే జిల్లాకు ఇన్‌ఛార్జి మంత్రిగా ఉన్నారు. వైద్య విద్యా మంత్రి శరన్‌ప్రకాష్ పాటిల్ కూడా కాలుబురాగి జిల్లానుంచే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కోల్‌కత్తాలో ఆర్జీకార్ వైద్యకళాశాలలో వైద్యురాలి హత్యాచారం ఘటన మరువకముందే కర్ణాటకలో ఈసంఘటన జరగడం ఆడిపల్లల బాగోగులపైతల్లితండ్రుల ఆందోళన మరింతగా పెరిగింది.

---

# థాయిలాండ్ ప్రధాని తొలగింపు

**బ్యాంకాక్, ఆగస్టు 14:** థాయిలాండ్ రాజకీయాల్లో అనేకకీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. నైతికఉల్లంఘనలకు పాల్పడ్డారనే అభియోగాలపై ఆదేశ ప్రధానమంత్రి స్రెట్టా థావిసిన్‌ను అక్కడి రాజ్యాంగ న్యాయస్థానం పదవినుంచి తొలగించింది. ఈ ఆదేశాలు తక్షణమే అమలులోకి వస్తాయని పేర్కొంది. కొత్త ప్రధానమంత్రి నియామకానికి అక్కడి పార్లమెంటు ఆమోదంపొందేంతవరకూ ఆపద్ధర్మ పద్ధతిలోప్రస్తుత కేబినెట్ కొనసాగుతుందని స్పష్టంచేసింది. అయితే ఎప్పటిలోగా ప్రధాని పదవిని భర్తీచేస్తారనే విషయమై ఎటువంటి కాలపరిమితిని విధించలేదు. ఓ న్యాయమూర్తికి లంచం ఇవ్వడానికి ప్రయత్నించిన కేసులో జైలుశిక్ష అనుభవించిన క్యాబినెట్‌సభ్యుడి నియామకానికి సంబంధించిన వ్యవహారంలో ప్రధానమంత్రిపై అక్కడి న్యాయస్థానం వేటు వేసింది. ప్రతిపక్ష పార్టీని రద్దుచేయాలని అక్కడి కోర్టు ఆదేశించిన కొన్ని రోజులకే ఈపరిణామం చోటుచేసుకుంది. కేబినెట్‌పునర్ వ్యవస్థీకరణలో భాగంగా పిచిత్ చుయెన్‌బాన్‌ను మంత్రివర్గంలోకి ప్రధాని స్రెట్టా తీసుకున్నారు. 2008లో ఓ కేసుకు సంబంధించి న్యాయమూర్తికి లంచం ఇవ్వడానికిప్రయత్నించిన కేసులో ఆరునెలల పాటు జైలుశిక్ష అనుభవించినమంత్రిపై తీవ్ర విమర్శలు రావడంతో ఆపదవినుంచి వైదొలిగారు. అయితే ఆయన జైలుశిక్ష పూర్తిచేసుకున్నప్పటికీ సుప్రీంకోర్టు ఆయన్ను నిజాయితీ లేని వ్యక్తిగా పేర్కొంటూ ఇచ్చినతీర్పు విషయాన్ని ప్రస్తావించింది.

---

# 2005 నుంచి గనుల రాయల్టీ వాపస్ కోరవచ్చు..

## రాష్ట్రాలకు సుప్రీం గ్రీన్ సిగ్నల్



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** ఖనిజ భూములు, గనులపై రాయల్టీ వాపస్ విషయంలో రాష్ట్రాలకు భారీ విజయం దక్కింది. 2005 నుంచి రాయల్టీ బకాయిలను కేంద్రం నుంచి రాష్ట్రాలు కోరవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం కీలక తీర్పు వెలువరించింది. రాయల్టీపై ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఈ యేడాది జులై 25 నుంచే అమలు చేయాలన్న కేంద్రం అభ్యర్థనను సిజెఐ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది. కేంద్రం, గనుల కంపెనీలు ఇవ్వాల్సిన బకాయిలను రానున్న 12 ఏళ్లలో దశలవారీగా చెల్లించాలని స్పష్టం చేసింది. అలాగే వీటిపై ఎలాంటి పెనాల్టీలు విధించవద్దని రాష్ట్రాలను ఆదేశించింది. ఖనిజాలు, ఖనిజ నిక్షేపాలు గల భూములపై రాయల్టీ విధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని 1989లో సుప్రీంకోర్టు తీర్పు తేల్చింది.

దీన్ని వ్యతిరేకిస్తూ కొన్ని రాష్ట్రాలు సర్వోన్నత న్యాయస్థానానికి వెళ్లాయి. ఆ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని తొమ్మిదిమంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం గనులు, ఖనిజాలపై రాయల్టీ విధించే అధికారం రాష్ట్రాలకే ఉందని, కేంద్రానికి ఆ హక్కు లేదని జులై 25న 8,1 మెజారిటీతో తీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పును 1989 నుంచి వర్తింపచేయాలని, గనులు ఖనిజాలపై అప్పటి నుంచి కేంద్రం నుంచి విదించిన రాయల్టీ సొమ్మును వాపస్ ఇవ్వాలని కొన్ని రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. దీన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. రాయల్టీ వాపస్ ఇస్తే ఒక్క ప్రభుత్వ రంగ కంపెనీలే రూ.70,000 కోట్లు తిరిగి చెల్లించాల్సి వస్తుందని, అలా చేయడం ప్రభుత్వ రంగ సంస్థలకు తీరని దెబ్బ అవుతుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకు తెలిపారు. అంతేగాక ఖజానా ఖాళీ అయి పౌరులపై అధిక ధరల భారం పడుతుందని వివరించారు.

తీర్పును గత నెల 25వ తేదీ నుంచి వర్తింపచేయాలని కేంద్రం అభ్యర్థించింది. దీనిపై ఇటీవల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. తాజాగా కేంద్రం అభ్యర్థనను తిరస్కరిస్తూ తాజా ఉత్తర్వులు వెలువరించింది. ఈ తీర్పుతో ఒడిశా, ఝార్ఖండ్, బెంగాల్, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలకు భారీ ప్రయోజనం చేకూరనుంది.

---

# 500 కిలోల బరువు తగ్గించుకున్న సౌదీ స్మైలింగ్‌మ్యాన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 14:** ప్రపంచంలోనే అత్యంత బరువు తూగిన వ్యక్తిగా పేరున్న ఖలీద్ బిన్ మోహ్‌సేన్ షారి కష్టపడి కష్టపడి తన బరువును కొంతమాత్రమే తగ్గించుకోగలిగాడు. సౌదీ అరేబియా మాజీ రాజు అబ్దుల్లా జోక్యంతో ఆయనకు అందిన చికిత్సలకారణంగా 610 కిలోల బరువున్న షారి 542 కిలోలకు చేరాడు. అంతేకాకుండా మూడేళ్లపాటు మంచానికే పరిమితం అయి గడిపాడు. తనప్రాథమిక అవసరాలకు కూడా తన స్నేహితులు, కుటుంబ సభ్యులపైనే ఆధారపడాల్సి వచ్చింది. ఆనోటా ఈనోటా విన్న రాజు అబ్దుల్లా షారీ ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణను అమలు చేయాలని ఆదేశించారు. ఉచితంగా ఆతనికి అత్యున్నత స్థాయి వైద్య చికిత్సలు అందించాలని ఆదేశించారు. రియాద్‌లోని కింగ్ ఫహద్ మెడికల్‌సిటీకి ఖలీద్ ఉన్న జాజన్ ఇంటినుంచి ప్రత్యేక వాహనంలో తరలించారు. ఫోర్క్‌లిఫ్ట్ తరహా ప్రత్యేకంగా డిజైన్‌చేసిన మంచాన్ని ఆతనికోసం ఏర్పాటుచేసారు. 30 మంది వైద్యనిపుణులు ఆయనకు కఠోరశ్రమతో చికిత్స అందిస్తూ డైట్ మేనేజ్‌మెంట్‌ను కూడా నిర్వహిస్తున్నారు.

గ్యాస్ట్రిక్ బైపాస్ సర్జరీ చేసి ప్రత్యేకంగా నిర్దేశించిన డైట్‌ను అందిస్తున్నారు. నిరంతరం కసరత్తులు, తీవ్రస్థాయిలో ఫిజియోథెరఫీ సెషన్లు కొనసాగుతున్నాయి. దీనితో కొద్దిగా కదిలే స్థాయికి వచ్చాడు. మధ్యప్రాచ్యంలోని పేరు పొందిన శాస్త్రవేత్తలు, వైద్యనిపుణులు ఇపుడు ఖలీద్‌కు చికిత్సల్లో పాలుపంచుకుంటున్నారు. కేవలం ఆరునెలల కాలంలోనే సగానికి సగం బరువు తగ్గించుకున్న షారీ తీరును కింగ్ అబ్దుల్లా స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. 2023 నాటికి ఖలీద్ 542 కిలోల బరువును తగ్గించుకుని ఆరోగ్యకరమైన 63.5 కిలోలకు వచ్చాడు. అనేక సర్జరీలు కొన్ని చోట్ల చర్మం తొలగించే శస్త్రచికిత్సలు కూడా జరిగాయి. వైద్యనిపుణుల సాయంతో కేవలం ఆరునెలల కాలంలోనే సామాన్య బరువుస్థాయికి వచ్చాడు. దీనితో ఇపుడు వైద్యసిబ్బంది అందరూ ఆయనకు స్మైలింగ్‌మ్యాన్ అనేపేరుపెట్టారు. షారీ కుటుంబ సభ్యులు ఆనందానికి అవధుల్లేవు. రాజు అబ్దులాను వారు వేనోళ్ల కొనియాడుతున్నారు.

---

# వచ్చే నెల పదవి నుంచి దిగిపోనున్న జపాన్ పిఎం



**టోక్యో, ఆగస్టు 14:** తాను సెప్టెంబర్‌లో పదవి నుంచి వైదొలగనున్నట్లు జపాన్ ప్రధాని ఫుమియో కిషిద బుధవారం ప్రకటించారు. నేడు ఆయన టోక్యోలో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పుడు సరికొత్త వ్యక్తులకు నాయకత్వం అప్పగించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వచ్చే నెలలో జరగనున్న లిబర్ డెమోక్రటిక్ పార్టీ ఎన్నికల్లో తాను పోటీ చేయబోవడం లేదని ఆయన వెల్లడించారు. దీంతో ఆయన దేశ ప్రధాని పదవి నుంచి దిగిపోయి వేరొకరికి పీఠం అప్పగించనున్నట్లు తేలింది. కొత్త నాయకుడికి తన పూర్తిస్థాయి మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ ఎన్నికల్లో ప్రజలకు ఎల్‌డిపి మారిందని, ఇప్పుడున్నది సరికొత్త పార్టీ అని తెలియజేయాలి. ఇందుకోసం పారదర్శకంగా, స్వేచ్ఛగా ఎన్నికలు జరగాలి. అన్ని వర్గాలను సంప్రదించడం చాలా ముఖ్యం. పార్టీ మారిందని చెప్పే క్రమంలో నేనుపగ్గాలు వేరేవారికి అప్పగించడం చాలా ముఖ్యం. వచ్చే అధ్యక్ష ఎన్నికల్లో నేను నిలబడటం లేదు అని కిషిద చెప్పారు. ఆయన ఇప్పటికే తన మనసులోని మాటను ప్రభుత్వ సీనియర్ అధికారులకు కూడా చేరవేశారు.

2021 లో నాటి జపాన్ ప్రధానమంత్రి యోషిహిడే సుగా బాధ్యతలు చేపట్టి ఏడాది గడవకముందే పదవి నుంచి తప్పుకోనున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండ తిరిగి మరోసారి ఈ బాధ్యతలు చేపట్టేందుకు సిద్ధంగా లేనని తెలిపారు. అంతకుముందు ఏడాదిలో ప్రజాదరణ కోల్పోయిన నేతగా మిగిలిన సుగా కొత్త నాయకుడిని ఎన్నుకోవాలని పార్టీ నేతలకు సూచించారు. నాడు ఆయన అనూహ్య ప్రకటన పార్టీతో పాటు జపాన్ రాజకీయాల్లో అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ నేపథ్యంలోనే అధికార లిబరల్ డెమొక్రటిక్ పార్టీ తమ నూతన నాయకుడిని ఎన్నుకునేందుకు సంస్థాగత ఎన్నికలు నిర్వహించింది. ఇందులో పలువురు ఎల్‌డిపి నేతలు పోటీలో నిలిచినప్పటికి ఫ్యుమియో కిషిదాకు పార్టీలో భారీ మద్దతు లభించింది.

ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కిషిద నేతృత్వంలో ఎల్‌డిపి విజయం సాధించింది. దిగువ సభలో మొత్తం 465 స్థానాలు ఉండగా, అధికార ఎల్‌డిపి 261 స్థానాల్లో విజయం సాధించింది. ఈ విజయం అధికాంపై ఫుమియో పట్టును మరింత పెంచింది. ఇక ఇటీవల కాలంలో ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరగడంతో ఆయన పదవి నుంచి వైదొలుగుతున్నట్లు తెలుస్తోంది.

---

# వయనాడు బాధితులకు నెలసరి రూ.6వేల అద్దెసాయం

## సిఎం పినరయి విజయన్ ప్రకటన



**తిరువనంతపురం, ఆగస్టు 14:** కేరళ ప్రభుత్వం వాయనాడు బాధితులకు ఆరు లక్షలరూపాయలు ఆర్థికసాయం ప్రకటించింది. ప్రాణాలు కోల్పోయిన కుటుంబాల వారికి ఈసాయం అందిస్తున్నది. ముఖ్యమంత్రి పినరయి విజయన్ బుధవారం మీడియాతో మాట్లాడుతూ తీవ్ర స్థాయి వైకల్యం పొందినవారు 75 వేలు, స్వల్ప స్థాయిలో గాయాలపాలయినవారికి 50 వేల వంతున సాయం అందిస్తామని ప్రకటించారు. అద్దెఇళ్లలోకి వెళ్లాలనుకునేవారికి ప్రభుత్వం నెలకు ఒక కుటుంబానికి ఆరువేల రూపాయలు చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి అందచేస్తుందని సిఎం పినరయి విజయన్ వెల్లడించారు. తమ బంధువుల ఇళ్లలోనికి వెళ్లే బాధితులకు కూడా ఈ మొత్తం అందచేస్తామని అన్నారు. ఉచిత వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలు, ప్రైవేటు వ్యక్తులు ఉచితంగా వసతి ఏర్పాటు చేస్తామని ముందుకువస్తేవారికి అన్నివిధాలా తోడ్పాటునిస్తామన్నారు.

అద్దెసాయం అనేది బాధిత కుటుంబాలకు అద్దెల భారం తగ్గించేందుకేనని సిఎం అన్నారు. నిరాశ్రయులయిన బాధితులకు ఈ మొత్తం కొంత ఊరటనిస్తుందని అన్నారు. అయితే ప్రభుత్వం తాత్కాలిక వసతికోసం అనేక ప్రభుత్వ సంస్థలను ఎంపికచేసింది. స్థానిక సంస్థలు, ప్రభుత్వశాఖలు, ప్రైవేటుగా ఉన్న అద్దె ఇళ్లు కూడా వీటికి ఉపయోగిస్తామని ప్రకటించారు. సుమారు వందకుపైగా ప్రభుత్వ భవనాలు అందుబాటులో ఉన్నాయని, మరో 253 ప్రైవేటు ఆస్తులు కూడా ఈ పథకం పరిధిలోకి తెస్తున్నట్లు సిఎం వెల్లడించారు.

---

# శ్రీలంకనుంచి వస్తున్న స్మగ్లర్ల నుంచి రూ.25 లక్షల బంగారం సీజ్

**రామేశ్వరం, ఆగస్టు 14:** శ్రీలంకనుంచి భారత్‌కు బంగారం స్మగ్లింగ్‌చేస్తున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని వారినుంచి మూడున్నర కిలోల బంగారాన్ని డిఆర్‌ఐ అధికారులు స్వాధీనంచేసుకున్నారు. బహిరంగ మార్కెట్‌లో వీటి విలువ 25 లక్షలకుపైగానే ఉంటుందని అంచనా. నౌకాదళ నిఘా హెలికాప్టర్ ద్వారా అంతర్జాతీయ సరిహద్దు జలాలను దాటుకుని శ్రీలంక నుంచి ఒక మోటారు పడవలో ముగ్గురు వస్తున్నట్లు గుర్తించిన అధికారులు వారిపై నిఘా ఉంచారు. ఈ ముగ్గురు తంగాచిమదం ప్రాంతానికి చెందిన నలుగురు మత్స్యకారులకు ఈ బంగారాన్ని అందచేసేందుకు వీరు వచ్చినట్లు ఇంటరాగేషన్‌లో తేలింది. ఉదయం 11 గంటలకు అంతర్జాతీయ జలాల సరిహా ద్దును దాటుకుని ఈ ఫైబర్ పడవ భారత జలాల్లోకి ప్రవేశించింది.

---

# ఫోన్‌లోనే ట్రిపుల్ తలాక్.. ఇండియాకు రాగానే అరెస్టు

**జైపూర్, ఆగస్టు 14:** పాకిస్తాన్ మహిళను పెళ్లిచేసుకోవడం కోసం కట్టుకున్న భార్యకు మొబైల్‌ఫోన్‌లోనే కాల్‌చేసి ట్రిపుల్ తలాక్ చెప్పిన వ్యక్తిని పోలీసులు అరెస్టుచేసారు. కువైట్‌లో ఉంటున్న ఆతడు తన భార్యకు విడాకులిచ్చి మరో పాకిస్థాన్ మహిళను పెళ్లిచేసుకోవాలనిచూసాడని పోలీసులు బుధవారం తెలిపారు. రెహమాన్ అనే వ్యక్తి మెహ్‌విష్ అనే పాకిస్తానీ మహిళను పెళ్లిచేసుకోవాలని భావించాడు. సౌదీ అరేబియాలో ఆమెను పెళ్లిచేసుకున్న తర్వాత భారత్‌కు వచ్చారు. గతనెలలోనే ఆమె చురుకు వచ్చి ప్రస్తుతం ఆవ్యక్తి తల్లితండ్రులతో నివసిస్తోంది.

హనుమాన్‌ఘర్ డిప్యూటి ఎస్‌పి రణ్‌వీర్‌సింగ్ మాట్లాడుతూ ఫరీదాబానో అనే 29 ఏళ్ల మహిళ హనుమాన్ ఘర్‌లోని భద్ర ప్రాంతంలో ఉంటుందని, ఆమె తన భర్త రెహమాన్‌పై గతనెలలోనే ఫిర్యాదు చేసిందని, వరకట్న వేధింపుల కేసుకింద ఫిర్యాదుచేస్తూ ట్రిపుల్ తలాక్ చెప్పి విడాకు లిచ్చాడని ఆరోపించినట్లు తెలిపారు. రెహమాన్ చివరకు కువైట్‌నుంచి వచ్చి రాజస్థాన్ ఎయిర్ పోర్టులో దిగాడు. వెంటనే హనుమాన్‌ఘర్‌నుంచి వచ్చినపోలీస్ బృందం ఆతడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించింది. ఆ మరుసటిరోజు ఆతడిని అరెస్టుచేసినట్లుప్రకటించి విచారణ ప్రారంభించినట్లు డిఎస్‌పి తెలిపారు.

---

# ఇజ్రాయెల్‌కు 26 బిలియన్‌డాలర్ల అమెరికా మిలటరీసాయం

**జెరూసెలం, ఆగస్టు 14:** ఇజ్రాయిల్‌పై ఇరాన్‌దాడులకు ఉపక్రమించడంతో ఇజ్రాయల్‌కు అండగా అమెరికా 26 బిలియన్ డాలర్ల మిలిటరీ సాయం అందించేందుకు నిర్ణయించింది. నాలుగు బిలియన్‌డాలర్ల విలువైన క్షిపణి రక్షణ వ్యవస్థ, తొమ్మిది బిలియన్ డాలర్లు గాజా కోసం అందిస్తున్న అమెరికాను ఇజ్రాయిల్‌ప్రధాని అభినందించారు. ఈమొత్తంలో తొమ్మిది బిలియన్ డాలర్లు గాజాలో మానవతాసాయంకోసం ఖర్చుచేయాల్సి ఉంటుంది. ఇజ్రాయిల్ హమాస్ యుద్ధంలో మొత్తం శ్మశానాలుగా మారుతున్న సంగతి తెలిసిందే. ఇజ్రాయిల్‌పటిష్టంగా ఉంటే అమెరికా మరింత శక్తివంతం అవుతుందని అమెరికాకంటే ఇజ్రాయిల్‌కు మిత్రులు ఎవ్వరూ లేరు. అలాగే అమెరికాకుకూడా ఇజ్రాయిల్‌అంతటి సన్నిహిత దేశంకూడాలేదు. అంతకు రెండు రోజుల ముందే అమెరికా చట్టసభల్లో 95 బిలియన్‌డాలర్లు ఉక్రెయిన్‌కు మిలిటరీ సాయం అందించాలని నిర్ణయించాయి. బిలియన్ డాలర్లను ఉక్రెయిన్‌కు అందించడాన్ని డెమొక్రాట్లుహర్షం వ్యక్తంచేసారు.

# 'ఆయ్' ప్రి రిలీజ్ ఈవెంట్

నార్నే నితిన్, నయన్ సారిక లు హీరో హీరోయిన్లు జీఏ2 పిక్చర్స్ బ్యానర్‌లో అల్లుఅరవింద్ సమర్పణలో బన్నీ వాస్, విద్యా కొప్పినీడు నిర్మాతలుగా వస్తోన్న చిత్రంఆయ్. ఈ సినిమాకు అంజి కె మణిపుత్ర దర్శకత్వం వహించారు. నేడే ఈ చిత్రం విడుదల. ఈ నేపథ్యంలో ప్రి రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో నిఖిల్, హీరోయిన్ శ్రీలీల ముఖ్య అతిథులుగా విచ్చేసి బిగ్ టిక్కెట్‌ను లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఆయ్ సినిమాను ఆగస్టు 15న సాయంత్రం రిలీజ్ చేయబోతోన్నాం. మా ఈవెంట్‌కు వచ్చిన నిఖిల్, శ్రీలీలకి థాంక్స్, కొడితే పది మంది కింద పడే కథ కాదు కదా? అని అడిగాను. ఏ ఫ్యామిలీనుంచి వచ్చినా ఎవరి కష్టం వారు పడాలి అని ఎన్‌టిఆర్ అన్నారట. అలా నితిన్ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు అన్నారు. హీరో నిఖిల్ మాట్లాడుతూ, స్వయంభు షూటింగ్ వల్ల బయటకు రాలేకపోతోన్నాను. సోషల్ మీడియాలో ఆయ్ సందడి ఎక్కువగా కనిపిస్తోంది. రోడ్డు మీదే ఫుడ్ తింటూ నితిన్ ప్రమోట్ చేశారు. ఓ మంచి సినిమా,యంగ్ టీం ముందుకు వచ్చినప్పుడు సపోర్ట్ చేయాలని ఇక్కడకు వచ్చాను. జాతిరత్నాలు, మ్యాడ్, బేబీమేకర్లు ఇక్కడకువచ్చారు. చిన్నచిత్రం కూడా వందకోట్లు కొల్లగొట్టొచ్చని నిరూపించారు. ఆయ్ కూడా ఆ కోవలోనే బ్లాక్ బస్టర్ అవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు. శ్రీలీల మాట్లా డుతూ, నితిన్ మ్యాడ్ చిత్రం నాకుచాలా ఇష్టం. ఆయ్ చిత్రంలో హ్యూమర్ చాలాఉందని అర్థంఅవుతోంది. నాకు ఇలాంటి చిత్రాలే చాలాఇష్టం. అందుకే అనుదీప్‌తో నెక్స్ట్ సినిమా ఎప్పుడు అని అడుగుతుంటాను. గోదావరి ప్రాంతం, ఆ యాస అంటే నాకు చాలా ఇష్టం. నార్నే నితిన్ మాట్లాడుతూ, మా ఈవెంట్‌కు వచ్చిన సాయి రాజేష్, ఎస్‌కెఎన్, కళ్యాణ్‌శంకర్, అనుదీప్ అన్నకి, నిఖిల్, శ్రీలీలకి థాంక్స్. మా దర్శకుడు మాతో అద్భుతంగా పని చేయించుకున్నారు. నిర్మాతలు బన్నీ వాస్, విద్యా మా సినిమానుఎంతో కేరింగ్‌గా చూసుకున్నాను అన్నారు. నిర్మాత బన్నీ వాస్ మాట్లాడుతూ, నార్నే నితిన్ లేకుంటే ఈ సినిమా ఇక్కడ వరకు వచ్చేది కాదు. ఇది ముగ్గురు కుర్రోళ్ల కథ. ఈ కథ నచ్చి ఆయన ముందుకు వచ్చారు. నితిన్ మా అందరితో ఎంతో చక్కగా కలిసిపోయారు.



# ఇండిపెండెన్స్ డే స్పెషల్ 'డియర్ ఉమ'

తెలుగమ్మాయి హీరోయిన్‌గా, నిర్మాతగా ఒకేసారి ఒక సినిమాకు పనిచేయడం అంటే మామూలు విషయం కాదు. అనంతపురం నుంచి వచ్చిన అచ్చమైన, స్వచ్ఛమైన తెలుగమ్మాయి సుమయా రెడ్డి ప్రస్తుతం ఇండస్ట్రీలో తన సత్తాను నిరూపించుకునేందుకు రెడీగా ఉన్నారు. నిర్మాతగా, హీరోయిన్‌గా, కథా రచయితగా డియర్ ఉమ చిత్రంతో సుమయా రెడ్డి టాలీవుడ్‌కు పరిచయం కానుంది. ఈ చిత్రానికి సాయి రాజేష్ మహదేవ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన పోస్టర్, టీజర్, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ మూవీ నుంచి వచ్చిన ప్రతీ అప్‌డేట్ ఆడియెన్స్‌లో అంచనాలు పెంచేసింది. మంచి ఫీల్ గుడ్ లవ్ స్టోరీని చూడబోతున్నామని అందరికీ అర్థమైంది. ఈ మూవీతో కథా రచయితగా సుమయా రెడ్డి తన అభిరుచిని చాటుకునేలాఉన్నారు. తాజాగా సుమయా రెడ్డి ఇండిపెండెన్స్‌డే సందర్భంగా ఇలా స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంటోంది. ప్రస్తుతం ఈ సినిమా టీం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగాఉంది. త్వరలోనే చిత్రాన్ని ఆడియెన్స్ ముందుకు తీసుకొస్తున్నామని ప్రకటించారు. నిర్మాతగా సుమయా రెడ్డికి ఇది మొదటి చిత్రమే అయినా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా ఎంతో రిచ్‌గా నిర్మించారు. ఈ సినిమాలో పృథ్వీ అంబర్ హీరోగా నటించారు. ఈ మూవీకి రధన్ సంగీతం అందించారు.



# 'తంగలాన్' మిమ్మల్ని కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తుంది

వెర్సటైల్ నటనకు చిరునామా చియాన్ విక్రమ్. ఆయన నటించిన శివపుత్రుడు, అపరిచితుడు, నాన్న, ఐ వంటి చిత్రాలెన్నో నటుడిగా,స్టార్‌హీరోగా ఆయన ప్రత్యేకతను చూపించాయి. ఎప్పటికప్పుడు సరికొత్తగా ప్రేక్షకుల్ని అలరించే చియాన్ విక్రమ్ తంగలాన్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందించారు. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. ఈ నేపథ్యంలో చిత్రంలోని హైలైట్స్‌ను తాజా ఇంటర్వ్యూలో తెలిపారు చియాన్ విక్రమ్. నేను నటించిన శివపుత్రుడు, అపరిచితుడు, ఐ వంటి మూవీస్ లాగే తంగలాన్ ఒక డిఫరెంట్ మూవీ. ఇదొక ఎమోషనల్ మూవీ. రా కంటెంట్‌తో ఉంటుంది. ఈ స్క్రిప్ట్ చేసిన తర్వాత రంజిత్ ఒక ట్రాన్స్‌లోకి వెళ్లిపోయాడు. సినిమా గ్రామర్ పాటించని సినిమా ఇది అన్నారు. ఈసినిమాలోనూ అలాగే డైలాగ్స్ చెప్పాను. రోజంతా రెస్ట్‌లేకుండా పని చేసేవాళ్లం. ఆప్రాంతంవాళ్లు ఎలాంటి లైఫ్ లీడ్ చేశారో మేమూ అలాంటి పరిస్థితులను ఫేస్ చేస్తూ షూటింగ్ చేశాం. నేను ఇప్పటిదాకా ఇలాంటి మూవీ చేయలేదు. ఇంత కష్టపడి చేయలేదు. దానికి కారణం మా డైరెక్టర్ పా.రంజిత్. ఆయన నా దగ్గరకు ఒక కమర్షియల్ కథ తీసుకురాలేదు. పా.రంజిత్ కెరీర్‌లో కమర్షియల్ మూవీస్‌తో పాటు ఆర్టిస్టిక్ మూవీస్ చేస్తూ బ్యాలెన్స్‌గా కెరీర్ సాగిస్తున్నారు. తన సినిమాలతోనే దర్శకుడిగా ఆయన ఐడియాలజీ, స్పెషాలిటీ చూపించారు. పా.రంజిత్ చేసిన గొప్ప సినిమాల్లో తంగలాన్ ఒకటి అవుతుంది. ప్రేక్షకుల్ని తంగలాన్ తన ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. జ్ఞానవేల్ నాకు ఇలాంటి మంచి సినిమా ఇచ్చినందుకు థాంక్స్. ఇది మా కాంబినేషన్‌లో ఫస్ట్ మూవీ ఇకపైనా మేము సినిమాలు చేస్తాం.


హీరో చియాన్ విక్రమ్


ఫారియా అబ్దుల్లా నయా లుక్

# 'సరిపోదా శనివారం' ట్రైలర్ లాంచ్

నేచురల్ స్టార్ నాని, వివేక్ ఆత్రేయ, డివివి ఎంటర్‌టైన్‌మెంట్స్ పాన్ ఇండియా ఫిల్మ్ సరిపోదా శనివారం విజల్ వర్తీ ట్రైలర్ లాంచ్ చేశారు. టీజర్ సినిమాలోని రెండు ఇంపార్టెంట్ క్యారెక్టర్స్‌ని పరిచయం చేయగా, ట్రైలర్ కాన్ఫ్లిక్ట్‌ని ప్రజెంట్ చేసింది. సిఐ దయానంద్ చిన్న చిన్న కారణాలతో ఇతరులపై దాడి చేసే క్రూరమైన వ్యక్తి. సాధారణ మధ్యతరగతి కుర్రాడైన సూర్య తన చుట్టూ ఉన్న వారికి అన్యాయం జరిగితే సహించలేడు. ఈ ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగే ఇంటెన్స్ వార్‌ని ట్రైలర్ అద్భుతంగా ప్రజెంట్ చేసింది. వివేక్ ఆత్రేయ 2.0 లోడ్ అయ్యింది. గ్రిప్పింగ్ ట్రైలర్ ఇంపాక్ట్ ఫుల్ స్టోరీ మెయిన్ పార్ట్‌ని రివిల్ చేస్తోంది. మొదటి నుంచి చివరి వరకు ఆడియన్స్‌ని కట్టిపడేసింది. నెరేటివ్ అదిరిపోయింది. పెర్ఫార్మెన్స్, టెక్నికల్ వాల్యూస్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉన్నాయి. నాని ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టారు. అతని



స్క్రీన్ ప్రెజెన్స్ అద్భుతం అనిపించింది. ఎస్‌జె సూర్య డైనమిక్ పాత్రలో కనిపించారు. ప్రియాంక మోహన్ నాని క్యారెక్టర్ ప్రేమలో ఉన్న కానిస్టేబుల్‌గా ఆకట్టుకుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, సుదర్శన్ థియేటర్ నాకు చాలా స్పెషల్. మీ అందరితో కలిసి ఈ ట్రైలర్ చూడడం చాలా హ్యాపీగా ఉంది. ఈ మంత్ ఎండ్‌కి అదిరిపోతుంది అన్నారు. మీ అందరితో కలిసి సినిమా ఇక్కడే చూస్తాను. మీ అందరి ప్రేమకి థాంక్స్. మీరు ఇలానే ప్రేమ చూపిస్తూ ఉంటే వందశాతం కష్టపడి మీకు మంచి మంచి సినిమాలు ఇవ్వడానికి ప్రయత్నిస్తూను ఉంటాను. ఈ సినిమా నుంచి ఒక డైలాగ్ చెప్పాలంటే, నాకు కోపం వచ్చింది, నాకు కోం వచ్చిందంటే వీళ్ల నా మనుసులు, వాళ్ల సమస్య నా సమస్య. వాళ్ల సంతోషం నా సంతోషం. అందుకే ఈ ఆనందాన్ని సెలబ్రేట్ చేసుకోవడానికి ఇక్కడికి వచ్చాను. ఇక సెలబ్రేటన చేసుకుంటూనే ఉందాం. థాంక్ యూ సో మచ్. ఆగస్టు 29న సరిపోదా శనివారం థియేటర్స్‌లో సెలబ్రేట్ చేసుకుందాం అని అన్నారు. యాక్టర్ ఎస్‌కె సూర్య మాట్లాడుతూ, మీ అందరిని కలవడం ఆనందంగా ఉంది. ట్రైలర్‌కి మించి సినిమా ఉంటుంది. సినిమా సూపర్‌గా వచ్చింది. ఫెంటాస్టిక్ మూవీ. నాని కష్టపడి వచ్చారు. మీ అందరి సపోర్ట్‌తో ఎదిగారు. ఆయన మంచి మనిషి. ఆయన మంచి మనసుకు ఈ సినిమా పెద్ద హిట్ కావాలి అన్నారు. హీరోయిన్ ప్రియాంక మోహన్ మాట్లాడుతూ, చాలా రోజులు మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది. నానితో గ్యాంగ్ లీడర్ తర్వాత ఈ సినిమా చేస్తున్నాను. ఆగస్టు 29న అందరూ ఫ్యామిలీతో వెళ్లి సినిమా చూడండి అన్నారు. నిర్మాత వి.వి.దానయ్య మాట్లాడుతూ, సరిపోదా శనివారం సినిమా మైండ్ బ్లోయింగ్. నాని, సూర్య కెమిస్ట్రీ అదుర్స్. సినిమా బ్లాక్ బస్టర్ అన్నారు. హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ, ట్రైలర్ అదిరిపోయింది. డైలాగ్స్ చాలా బావున్నాయి. నాకు చాలా నచ్చాయి. నానా సూపర్‌గా చేశారు. సూర్య స్వాగ్ అదిరిపోయింది. ఆగస్టు 29న ఫీస్ట్ వుంటుంది అన్నారు.

# 'తంగలాన్'కు మ్యూజిక్ చేయడం సంతృప్తినిచ్చింది

చియాన్ విక్రమ్ హీరోగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ తంగలాన్. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. తంగలాన్ సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యధార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. వరల్డ్ వైడ్‌గా నేడే విడుదల అవుతుంది. ఈ నేపథ్యంలో సినిమాకు మ్యూజిక్ చేసిన ఎక్స్‌పీరియన్స్ లేటెస్ట్ ఇంటర్వ్యూలో షేర్ చేశారు టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్. తంగలాన్ సినిమా ఆఫర్ నా దగ్గరకు వచ్చినప్పుడు చాలా ఎగ్జైటింగ్ అనిపించింది. తంగలాన్ ఇండియానా జోన్స్ వంటి భారీ మూవీ. ఈ సినిమా స్క్రిప్ట్ విన్నప్పుడు ఈ కథకు ఎలాంటి మ్యూజిక్ అనేది అర్థమైంది. ట్రైబల్ నేపథ్యంగా ప్రీ ఇండిపెండెన్స్ టైమ్‌లో జరిగే స్టోరీ ఇది. ట్రైబల్స్ ఎలాంటి మ్యూజిక్ క్రియేట్ చేస్తారు అనేది ఆలోచించాను. ఆస్ట్రేలియన్, ఆఫ్రికన్ ట్రైబ్స్ క్రియేట్‌చేసే కొన్నిమ్యూజిక్స్ అబ్జర్వ్ చేశాను. ఇలాంటిసినిమాకు మోడరన్ మ్యూజిక్ సెట్ కాదు. ఒరిజినల్‌గా ఆ కథా నేపథ్యానికి తగినట్లు మ్యూజిక్ క్రియేట్ చేశాం. తంగలాన్‌కు మ్యూజిక్ ఇవ్వడంతో నా టీమ్ ఎంతో సపోర్ట్ చేశారు. తంగలాన్ ఒక భారీ సినిమా. ఈ సినిమా కోసం 50 రోజులు రీ రికార్డింగ్ చేశాను. కొన్ని సార్లు రెండు మూడు రోజుల ముందు ట్యూన్ చేయాల్సి వచ్చేది. టైమ్ తక్కువగా ఉండడం ఒక్కటే ఈసినిమాకు మ్యూజిక్ చేయడంలో నేను ఎదుర్కొన్న సవాలు. అయినా పర్ఫెక్ట్ ఔట్‌పుట్ తీసుకురాగలిగాం. దర్శకుడు పా రంజిత్ తన విజన్‌ను నాకు చెప్పాడు. ఆయన విజన్‌ను అర్థం చేసుకుని అందుకు తగినట్లు మ్యూజిక్ చేశాను. సంగీత దర్శకుడిగాతంగలాన్‌కు వర్క్ చేయడం నాకు ఎంతో సంతృప్తినిచ్చింది. తంగలాన్ సినిమా ప్రేక్షకులకు ఒక కొత్త ప్రపంచాన్ని చూపిస్తుంది. నేను మీతో పాటే ఈ సినిమాను బిగ్‌స్క్రీన్ మీద చూసేందుకు ఎగ్జైటెడ్‌గా ఎదురుచూస్తున్నాను. మీరంతా తంగలాన్ చూసి థ్రిల్ ఫీలవుతారని మాత్రం చెప్పగలను.


మ్యూజిక్ డైరెక్టర్ జివి ప్రకాష్ కుమార్

ఏఐ సహా ఎన్నో కొత్తటెక్నాలజీలు మనకు అందుబాటులోకి వస్తున్నాయి. తెలుగులో దుల్కర్ హీరోగా నటిస్తున్న లక్కీ భాస్కర్, నితిన్ హీరోగా చేస్తున్న రాబిన్ హుడ్‌తో పాటు మరికొన్ని ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ చేస్తున్నాను. దిల్ రాజుతో, వైజయంతీ బ్యానర్స్‌లో మూవీస్ చేయాల్సి ఉంది.

# 'ది డిజర్వింగ్' పోస్టర్ విడుదల

వెంకట సాయి గుండ ప్రధాన పాత్రలో నటించిన హాలీవుడ్ చిత్రం ది డిజర్వింగ్ చిత్రం నుంచి అధికారిక పోస్టర్ విడుదలైంది. ఈ చిత్రం ముఖ్యంగా చిన్న తనంలో జరిగే పరిస్థితులు, గృహహింస, సైకాలజికల్ సమస్యల వంటి సమాజ సమస్యలపై వినూత్నంగా తెరకెక్కించిన సైకాలజికల్ హారర్ థ్రిల్లర్. కేవలం థ్రిల్లర్ మాత్రమేకాకుండా, గాఢమైన సందేశాన్ని కలిగి ఉంది. ప్రత్యేకమైన జానర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రజాదరణ పొందుతుందని మేకర్స్ భావిస్తున్నారు. ఈ చిత్రంలో లీడ్ రోల్ మూగవాడు కావడం ప్రత్యేక అంశం. దీంతో చిత్రం కథ, కథనం చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ది డిజర్వింగ్ చిత్రం ఇప్పటికే ఫ్రాన్స్, టొరంటో, స్వీడన్, నేపాల్, లండన్, నైజీరియా, బెర్లిన్, స్పెయిన్, న్యూయార్క్, కేన్స్, రోమ్ వంటి దేశాల్లో అనేక అవార్డులను గెలుచుకుని అంతర్జాతీయ గుర్తింపులను పొందింది. ఈ చిత్రం బారినసలోనా, స్పెయిన్‌లో జరగబోయే ఒక ప్రధానమైన ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించబడుతుంది. దాని ద్వారా అంతర్జాతీయంగా మరింత గుర్తింపు పొందుతోంది. ఈ చిత్రంలో నటించిన వెంకట్ సాయి గుండ నటనకు మంచి ప్రశంసలు అందుతున్నాయి. అంతర్జాతీయ వేదికలపై అనేక బెస్ట్ యాక్టర్ అవార్డులను అందుకున్నారు. ఈ చిత్రం 14వ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుల లో ప్రత్యేకమైన స్థానాన్ని పొందింది. దీంతో ఈ చిత్రంపై అందరికీ మరింత ఆసక్తి నెలకొంది. విడుదలకి ముందుగానే ఎన్నో ప్రశంసలను అందుకోవడం, ఒక తెలుగు వ్యక్తి చిత్రీకరించి, నటించిన హాలీడుడ్ చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు రావడం చాలా గర్వకారణం. వెంకట సాయి గుండకు ఎలాంటి సినిమా నేపథ్యంలో లేదు. తెలంగాణ రాష్ట్రంలోని కరీంనగర్ పట్టణం నుంచి ఈ స్థాయికి ఎదగడం అనేది సామాన్యమైన విషయం కాదు. అది కేవలం ఆయనకు ఉన్న క్రమశిక్షణ, కథను ప్రపంచానికి చెప్పాలనే పట్టుదల, ఆసక్తి ఇంతవరకు తీసుకొచ్చాయి. అంతేకాకుండా ఆయన ఆలోచనలకు మద్దతు ఇస్తూ ఆయన వెన్నంటి నడిచే స్నేహితులు విస్మయ్ కుమార్ కోతోపల్లి, తిరుమలేశ్ గుంద్రత్ సాహకారంతో ఈ హాలీవుడ్ చిత్రాన్ని నిర్మించారు.



# 'కన్నప్ప' నుంచి చండుడు క్యారెక్టర్ లుక్ పోస్టర్

డైనమిక్ హీరో విష్ణుమంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి ప్రతీ సోమవారం ఒక అప్‌డేట్ వస్తుందని ప్రకటించిన విషయం విదితమే. చెప్పినట్లుగానే విష్ణు మంచు తన చిత్రం నుంచి ప్రతీ సోమవారం ఒక అప్‌డేట్‌ను వదులుతున్నారు. సినిమాలోని విభిన్న పాత్రలను పోషించిన దిగ్గజ నటీనటుల పోస్టర్‌లను రిలీజ్ చేస్తూ క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి మధుబాల, శరత్ కుమార్, దేవరాజ్ వంటి వారు పోషించిన పాత్రలకు సంబంధించిన పోస్టర్‌లను రిలీజ్ చేసి అంచనాలు పెంచేశారు. తాజాగా ఈచిత్రంలో నటుడుసంపత్ పోషించిన పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. అడివినే భయాభ్రాంతుల్ని చేసే భీకర జాతి.. నల్ల కనుమ నేలలో పుట్టారు.. మొసళ్ల మడుగు నీరుతాగి పెరిగారు..భిల్ల జాతి అధినేత చండుడు అంటూ భీకరమైన పోస్టర్‌ను రిలీజ్‌చేశారు. నటుడు సంపత్ ఈ క్యారెక్టర్‌లో అందరినీ మెప్పించేలా కనిపిస్తున్నారు. గెటప్‌చాలా కొత్తగాకనిపిస్తోంది. కన్నప్పలో డా.మోహన్ బాబు, మోహన్‌లాల్, ప్రభాస్, బ్రహ్మానందం, బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ భాగమైన విషయంవిదితమే. కన్నప్ప సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే విజువల్ వండర్‌గా రాబోతోంది. ఎంతో అంకిత భావంతో విష్ణు మంచు కన్నప్ప పాత్రను పోషిస్తున్నారు. మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నారు. ఈపాన్ ఇండియా ప్రాజెక్ట్ షూటింగ్ చివరిదశకు చేరుకుంది. త్వరలోనే పూర్తి చేసి ప్రమోషన్ కార్యక్రమాలను పెంచనున్నారు.



# 'వీరాంజనేయులు విహారయాత్ర' ప్రెస్ మీట్

నవరసరాయ డా.నరేశ్ వికె, రాగ్ మయూర్, ప్రియా వడ్లమాని లీడ్‌రోల్స్ నటిస్తున్న హిలేరియస్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ వీరాంజనేయులు విహారయాత్ర. అనురాగ్ పలుట్ల దర్శకత్వం వహించారు. బాపినీడు.బి, సుధీర్ ఈదర సంయుకనతంగా నిర్మిస్తున్నారు. ఇటీవలే విడుదలైన టీజర్, ట్రైలర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రెస్ మీట్‌లో డా.నరేష్ వికె మాట్లాడుతూ, ఉషాకిరణ్ మూవీస్‌కి శ్రీవారికి ప్రేమలేఖ ఎంత పెద్ద సినిమానో వీరాంజనేయులు విహారయాత్ర అంతపెద్ద సినిమా అవుతుందని అన్నాను. అంతపెద్ద సినిమా కాబట్టి ఈమాట నమ్మకం గా చెప్పగలిగాను. డైరెక్టర్ అనురాగ్ ఈ సినిమాతో తన స్టాంప్ వేసుకుంటాడు. అద్భుత మైన విజువల్స్ ఉంటాయి. నిర్మా తలు చాలా అద్భుతంగా నిర్మించారు. అందరికీ థాంక్స్ అన్నారు. యాక్టర్ రాగ్ మయూర్ మాట్లాడుతూ, ఈ సినిమా చూసినప్పుడు మీ అందరికీ మీ జ్ఞాపకాలు, ఫ్యామిలీ బాండింగ్స్ గుర్తొచ్చాయనే అనుకుంటున్నాను. చాలాఎమోషన్స్‌తో కూడుకున్న సినిమా ఇది అన్నారు. హీరోయిన్ ప్రియా వడ్లమాని మాట్లా డుతూ, అందరికీనమస్కారం, మీకు మా మూవీ నచ్చాలని కోరుకుంటున్నాను. మంచి ఫ్యామిలీ ఎమోషన్ ఉన్న సినిమా ఇది. నరేష్‌తో వర్క్ చేయడం చాలాహ్యాపీగా అనిపించింది. దర్శకుడు అనురాగ్ పాలుట్ల మాట్లాడుతూ, మీడియాకి థాంక్స్‌యూ. ఈ సినిమా మీరే ఫస్ట్ ఆడియన్స్. ప్రేమతో చేసిన సినిమా ఇది. ఇంత మంచి నటులు, టెక్నికల్ టీం దొరకడం నా



# వేద విద్యను రక్షించడం మన ధర్మం

## రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ



వేదపాఠశాల విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తున్న ఎండోమెంట్ కమీషనర్ సత్యనారాయణ

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 14, ప్రభాత'వార్త' :** సనాతన ధర్మానికి ఆలవాలంగా నిలుస్తున్న వేదవిద్యను రక్షించడం మన ధర్మం అని రాష్ట్ర దేవదాయ శాఖ కమీషనర్ ఎస్ సత్యనారాయణ అన్నారు. బుధవారం ఆయన విజయవాడ శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరంకిలోని వేదపాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థుల ప్రతిభను ఆయన స్వయంగా పరీక్షించారు. వేదవిద్యలో వారి ప్రతిభానైపుణ్యాలను ఆయన ప్రశంసించారు. ఆయా విద్యార్థులను వేదవిద్యకు సంబంధించిన ప్రశ్నలడిగి వారిచ్చిన సరిఅయిన ప్రత్యుత్తరానికి ఆయన వారిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన వేదపాఠశాలను స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ విద్యార్థులకందిస్తున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. వేదపాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు వివరాలను ఇంజనీరింగ్ అధికారి ఇఇ లింగం రమాదేవిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన పలుసూచనలను ఇఓ కెఎస్ రామారావుకు, ఇఇకి అందించారు. ఖాళీగా వున్న ప్రదేశములను సుందరంగా తీర్చిదిద్ది అక్కడ మొక్కలతో రమణీయంగా వుండేలా రూపొందించాలని ఆదేశించారు. - నృత్యవైభవంతో దుర్గమ్మకు నీరాజనాలు: ధర్మపథంలో భాగంగా బుధవారం విజయవాడకు చెందిన త్రిధార ది ఆర్ట్‌ల్యాండ్ సంస్థకు చెందిన నాట్యాచారిణి ఉమా నేతృత్వంలో వారి శిష్యబృందం తమ నృత్యవైభవంతో దుర్గమ్మకు శతసహస్ర నీరాజనాలందించారు. ఆనందనర్తనం, రాసక్రీడలు, దుర్గాస్తుతి, శివతాండవం, నగుమోము, తక్కువేమిమనకు, థిల్లాన, సుమనసవందిత అంటూ సాగిన కీర్తనల ఆలంబనగా సాగిన నృత్యరీతులు వీక్షకులను సంబరపరచాయి.

# కుప్పం సమగ్ర అభివృద్ధిపై సిఎం చంద్రబాబుకు విజన్ డాక్యుమెంట్

## - రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు.. 20అంశాలతో కుప్పానికి ప్రత్యేక మేనిఫెస్టో! : ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్



.కుప్పం మండల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్

**కుప్పం, ఆగస్టు 14 ప్రభాతవార్త** కుప్పం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై సిఎం చంద్రబాబునాయుడుకు 2029 విజన్ డాక్యుమెంట్‌ను అందజేస్తున్నట్లు ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. బుధవారం కుప్పం మండల కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. కుప్పం నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా ఈ ఐదేళ్లలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు మిగతా సమయంలో కుప్పం ప్రజల అభివృద్ధికై సిఎం చంద్రబాబునాయుడు తమను ఆదేశించారన్నారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) పరిధిలో 18 ప్రభుత్వ శాఖలకు సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రికి డిపిఆర్ అందించడం జరుగుతుందన్నారు. కుప్పం మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా మార్చేందుకు ఇప్పటికే 250కోట్లరూపాయలకు పైగా అంచనాలను తయారు చేసి పంపామని దానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందన్నారు. అలాగే 102కోట్లతో ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్ల అభివృద్ధి, 110కోట్లతో ఎన్టీఆర్ సుజల, ఇతర తాగునీటి పథకాలు, 135 కోట్లతో ఆర్అండ్‌బి శాఖ పరిధిలో రోడ్ల నిర్మాణాలు, 86 కోట్లతో డ్రైనేజీల నిర్మాణం, 110 కోట్లతో 11 ప్రసిద్ధ ఆలయాల పునర్నిర్మాణాలకు ప్రతిపాదనలు రూపొందించడం జరిగిందన్నారు. అలాగే కుప్పం ప్రాంతంలో కార్గో, డొమెస్టిక్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి 1200 ఎకరాల భూసేకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలోనే కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కుప్పం వచ్చి ఎయిర్‌పోర్ట్ స్థలాలను పరిశీలిస్తారన్నారు. కుప్పంలో వెయ్యి ఎకరాల్లో పారి శ్రామిక వాడ, 500 ఎకరాల్లో మెగాఫుడ్‌పార్క్, రెండువేల ఎకరాల్లో సెజ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించామన్నారు. అలాగే టూరిజ ం పరంగా సైతం అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. కుప్పంలో పరిశ్రమల ఏర్పాటుపై పారిశ్రామికవేత్తలతో చర్చలు జరుగుతున్నాయని కుప్పంలో 30-40వేల మంది యువతకు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఉపాధి కల్పించేలా పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. కుప్పం నియోజకవర్గానికి

సిఎం చంద్రబాబునాయుడు ఇరవై అంశాలతో కూడిన ప్రత్యేక మేనిఫెస్టో అమలు చేస్తారని పేర్కొన్నారు.

సమావేశంలో ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, ఎంపిపి అశ్విని,వైస్‌ఎంపిపి సుశీల, కో ఆప్షన్ అతహర్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో మొదటి స్మార్ట్ మీటర్ విశాఖలో ఏర్పాటు

**విశాఖపట్నం, ఆగస్టు 14, ప్రభాతవార్త** రాష్ట్రంలో మొదటి సా ్మర్ట ీ మీటర్‌ను తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ విశాఖ ప్రజారోగ్య శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ఏర్పాటు చేసింది. ఈసా ్మర్ ట మీటర్లను తొలుత ప్రభుత్వం కార్యాలయాల్లో ఏర్పాటు చేసి ఆ తర్వాతగృహాలకు ఏర్పాటు చేస్తారు. ఈ మీటర్ కు మనం ముందుగానే రీఛార్జి చేసుకోవాలి అందులో బ్యాలెన్స్ ఉన్నత వరకు ఈ స్మార్ ట మీటర్ నుంచి కరెంట్ మన ఇంటికి వస్తుంది. తరువాత కట్ అయిపోతుంది (మొబైల్ రీచార్జి , డిస్ టీవీ లాగా) విద్యుత్ ఎంత వినియోగించింది. వీటి ద్వారా ఎప ్పడైనా తెలుసుకోవచ్చు ఆన్‌లైన్‌లో రీడింగ్ తీసుకునే అవకాశం వీటి ద్వారా ఉంటుంది.

# గుంటూరు రైల్వే స్టేషన్‌లో హర్రర్స్ ఆఫ్ పార్టిషన్ ఫోటో ఎగ్జిబిషన్: డిఆర్ఎం ఎం.రామకృష్ణ

**సచివాలయం. ఆగస్టు 14. ప్రభాతవార్త.** భారతీయులకు సామాజిక విభజనలు, అసమ్మతిని తొలగించడం మరియు ఏకత్వం, సామాజిక సామరస్యం మరియు మానవ సాధికారత స్ఫూర్తిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేయడమే లక్ష్యంగా హర్రర్స్ ఆఫ్ పార్టిషన్ ఫోటో ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని గుంటూరు డివిజన్ డివిజినల్ రైల్వే మేనేజర్ ఎం.రామకృష్ణ అన్నారు. గుంటూరు రైల్వే స్టేషన్‌లోని ఫ్లాట్‌ఫారమ్ నెం.1లో రైల్వే అధికారులు, ప్రజల సమక్షంలో బుధవారం హారర్స్ ఆఫ్ విభజన ఫోటో ఎగ్జిబిషన్‌ను డిఆర్ఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం రామకృష్ణ మాట్లాడుతూ విభజన భీభత్స సంస్మరణ దినోత్సవం విభజన బాధితులను సన్మానించడమే కాకుకుండా విభజనతో అల్లాడుతున్న లక్షలాది మంది ప్రజల వేదనను వెలుగులోకి తెస్తుందన్నారు. విశిష్టతను దృష్టిలో ఉంచుకుని గుంటూరు డివిజన్‌లోని గుంటూరు, నల్లపాడు, నంద్యాల, నల్గొండ, మార్కాపుర్‌రోడ్డు, గిద్దటూరు, వినుకొండ, దొనకొండ, నరసరావుపేట స్టేషన్లలో ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ నిర్వహించి భారతీయుల బాధలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గుంటూరు రైల్వే స్టేషన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గుంటూరు రైల్వే స్టేషన్‌లో విస్తృత ప్రచారం కల్పించేందుకు సెల్ఫీ పాయింట్లు, స్టాండ్‌లను ఏర్పాటు చేశారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రైల్వే స్టేషన్ భవనాలన్నీ లైటింగ్‌తో దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి. ఈ కార్యక్రమంలో సీనియర్ డిపిఓ షేక్ షహబాజ్ హనూర్, డీసీఎం కమలాకరబాబు అధికారులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విశ్వవిద్యాలయానికి 37వ ర్యాంకు

**అత్తాపూర్ ఆగస్టు14,ప్రభాతవార్త:** బోధన, పరిశోధన,విస్తరణ విభాగంలో గడిచిన ఏడాది కాలంలో విశ్వవిద్యాలయం చేపట్టిన వినూత్న కార్యక్రమాలకుగాను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం జాతీయస్థాయిలో 37వ ర్యాంకును పొందింది. దేశవ్యాప్తంగా 145 వ్యవసాయ,అనుబంధ పరిశోధన సంస్థలు,విశ్వవిద్యాలయాలు ఈ ర్యాంకుల్లో పాల్గొంటే అందులో టాప్-40 సంస్థలకు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులను ప్రకటించింది.ఇందులో వ్యవసాయ విశ్వవిద్యాలయం 37వ ర్యాంకును పొందింది.గత ఏడాది ఎన్ఐఆర్ఎఫ్ ప్రకటించిన టాప్ 40 విద్యాసంస్థలలో ప్రొఫెసర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంకు చోటు లభించినప్పటికి ఈ ఏడాది భోధన, పరిశోధనా విస్తరణ కార్యక్రమాలను మెరుగు పరచడం వల్ల జాతీయస్థాయిలో ర్యాంకు సాధించగలిందని వెల్లడించింది.

# విద్యావ్యవస్థపై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రభుత్వం

## బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు

**హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** విద్యావ్యవస్థ పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దారణంగా ఉందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో తీవ్ర నిర్లక్ష్యంతో విద్యావ్యవస్థ అధ పాతాళానికి తీసుకెళ్లాయన్నారు. తెలంగాణ ఉద్యమానికి కేంద్రమైన యూనివర్సిటీలు నేడు అట్టడుగు స్థాయికి దిగజారాయన్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్‌లో తెలంగాణ విశ్వవిద్యాలయాలు అట్టడుగు స్థాయిన నిలచాయన్నారు. 100లోపు ర్యాంకింగ్ జాబితాలో తెలంగాణ నుంచి ఒక్క కాలేజీ కూడా లేదన్నారు.యూనివర్సిటీల్లో 2400 ఖాళీ పోస్టులు ఉన్నాయన్నారు. గత బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో ఒకసారి మాత్రమే నామ మాత్రంగా నియామకాలు జరిపిందన్నారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అధ్వాన్నంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొనకపోతే తగిన బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.



బుధవారం విదేశాలనుంచి వచ్చిన సిఎం రేవంత్ మంత్రి శ్రీధర్‌బాబు స్వాగతం పలుకుతున్న పార్టీ నాయకులు

# సిఎం రేవంత్‌రెడ్డికి ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం

## భారీగా తరలివచ్చిన ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు

**శంషాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త:** పది రోజుల పాటు విదేశీ పర్యటనలో పాల్గొని తిరిగి స్వరాష్ట్రానికి వచ్చిన తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. అమెరికా సౌత్ ఆఫ్రికా దేశాలలో పర్యటించి తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడుల కోసం పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించిన సిఎం రేవంత్‌రెడ్డి బృందం హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన సందర్భంగా బుధవారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ఘన స్వాగతం లభించింది. సిఎం రేవంత్‌రెడ్డితోపాటు మంత్రి దుద్దిళ్ల శ్రీధంబాబు అధికారులు వచ్చారు. బుధవారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సిఎంకు పార్లమెంట్ సభ్యుడు మల్లురవి ఎమ్మె ల్యేలు ప్రకాష్‌గౌడ్ మల్‌రెడ్డి రంగారెడ్డి కాలే యాదయ్యలతోపాటు పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు వచ్చి ఆయనకు స్వాగతం పలికారు. అంతేకాకుండా శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ కా ంగ్రెస్ పార్టీ నాయకులు గణేష్‌గుప్తా కోడిగంటి చంద్రారెడ్డి నీరటి రాజుముదిరాజ్ దూడల వెంకటేష్ గౌడ్ జలపల్లి నరేందర్ సంజయ్ యాదవ్ బండి శ్రీకాంత్ యాదవ్ తొంట అశోక్ తీగల శివ ముదిరాజ్ కోటేష్ గౌడ్ మహేందర్ ముదిరాజ్ బంగారం కుమార్ కేతా వత్ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపోలు ప్రైవేటు

## పరమంటూ ప్రచారం

### అవాస్తవమంటూ ఖండించిన టీజీఎస్ఆర్టీసీ

**హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త :** రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోలను ప్రైవేట్‌పరం చేస్తున్నా రంటూ జరుగుతున్న ప్రచారంపై టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం ఖండించింది. ఆ వార్తల్లో ఎలాంటి వాస్తవం లేదంటూ ఖండించింది.

# స్త్రీనిధి పేదల పాలిట పెన్నిధి

## 11వ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క

### వార్షిక రుణప్రణాళిక రూ.2550కోట్లకు అమోదం



బుధవారం స్త్రీనిధి మహిళ సంఘాలతో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

**అత్తాపూర్ ఆగస్టు14,ప్రభాతవార్త:** స్త్రీనిధి పేదల పాలిట పెన్నిధి అన్ని మంత్రి సీతక్క పేర్కొన్నారు.బుధవారం రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ వ్యవసాయ విశ్వవి ద్యాలయం ఆడిటోరియంలో స్త్రీనిధి 11వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రి సీతక్క,పంచాయతీ రాజ్ సెక్రటరీ లోకేష్ కుమార్,ముఖ్య కార్యనిర్వహణాధికారి దివ్య, స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డిలు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.స్త్రీనిధి అధ్యక్షురాలు ఇందిర,స్త్రీనిధి కోశాధికారి సరస్వతిలు వార్షిక రుణ ప్రణాళికను చదవి వినిపిం చారు.ఆర్థి సంవత్సరం 2024-25 కు గాను వార్షిక రుణ ప్రణాళిక రూ.2550 కోట్లుగా సర్వసభ్య సమావేశంలో అమోదించారు. అనంతరం స్త్రీనిధి మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ 2014లో స్త్రీనిధి పరపతి సహకార సమాఖ్య సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎన్ని అడ్డుకులు వచ్చిన విజయవంతంగా కొనసాగిస్తూ నేడు ఈ స్థాయి చేరుకుందని అన్నారు. నేషనల్ లెవెల్లో కూడా అవార్డు పొందడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్య కార్యనిర్వహణాధికారి దివ్య మాట్లాడుతూ పెదిరక నిర్మూలనకు అందరూ కలిసికట్టుగా పోరాడాలన్నారు. స్త్రీనిధిలో 63 లక్షల మంది సభ్యులు ఉండడం సంతోషకమైందని అన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని చూస్తే బతుకమ్మ పండుగ ముందే వచ్చినట్లు ఉందని అన్నారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనదే సిఎం రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. ఇప్పటికే మహిళల కోసం మహిళా క్యాంటిన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఇలాంటివి మరెన్నో పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వస్తుందని పేదలను ఆదుకోవడమే ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు.




# నగరాభివృద్ధిని విస్మరించినకాంగ్రెస్ ప్రభుత్వం



## కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త:** కాంగ్రెస్‌ప్రభు త్వం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో హైద రాబాద్ నగరాభివృద్ధికి నిధుల కేటాయింపులో పూర్తిగా విస్మరించిందని కేంద్ర బొగ్గుగనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి విమర్శిం చారు. బుధవారం ముషీరాబాద్ డివిజన్‌లోని అజార్‌గల్లీ జాంబవి నగర్, బాపూజీనగర్, బాప్టిస్ట్ చర్చ్ వీధిలో రూ. కోటి నిధులతో నిర్మించితలపెట్టిన సిసి రోడ్డు, డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులను ముషీ రాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, స్థానిక కార్పొరేటర్ సుప్రియ నవీన్‌గౌడ్‌లతో కలిసి లాంఛనంగా ప్రారంభిం చారు. మంత్రి కిషన్‌రెడ్డిమాట్లాడుతూ నగర ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యంచెందిందని ఆరోపించారు. ముషీరాబాద్ఎమ్మెల్యే ముఠాగోపాల్‌మాట్లాడుతూ గతంలో ఈ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల నిమిత్తంమంజూరైన నిధులను సైతం ప్రభుత్వం రద్దుచేసిందన్నారు. రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప ప్రజా సమస్యలు పట్టించు కోవడంలేదని విమర్శించారు. స్థానిక బాపూజీ నగర్‌మహిళలు వివిధ సమస్యలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి ఫిర్యాదుచేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, జిహెచ్ ఎంసి డిఎంసి ఖాదర్ మోయినోద్దీన్, ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, డీఈ గీతాకుమారి, ఏఈ మురళీ, చిలకలగూడ రిజర్వాయర్ డీజీఎం మోహన్‌రాజ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దాసునాయక్, బిఆర్ఎస్ ముషీరాబాద్ మీడియాఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, బిజెపి మహంకాళి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యామ్ సుందర్‌గౌడ్, శంకర్‌రావు, బిజెపి డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బద్రినా రాయణ, కంచికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లయ్‌శాఖలో క్యాడర్ కోసం పునర్ వ్యవస్థీకరణ

## కమిషనర్ డిఎస్ చౌహాన్‌కు ధన్యవాదాలు తెలిపిన సిబ్బంది

**హైదరాబాద్, ఆగస్టు 14,ప్రభాతవార్త:** పౌర సరఫరాల శాఖ సంస్థాగతంగా క్యాడర్‌స్ట్రెంథ్‌ను పునర్ వ్యవస్థీకరణ చేయడంతో పాటు 33జిల్లాలో పనిచేస్తున్న సిబ్బందికి పదోన్నతులు కల్పించినందుకు పౌరసరఫరాలశాఖ కమీషనర్ డిఎస్ చౌహాన్‌కు పౌర సరఫరాల శాఖ ఎంప్లాయిస్ అసోసియేషన్ ధన్యవాదాలు తీసుకొన్నారని సివిల్‌సప్లయ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకుడు గోపినాథ్ తెలిపారు. సుమారు 160 ఉద్యోగులకు పదోన్నతలతో ఉద్యోగ తృప్తి కల్పించారని అంతే కాదు జీత భత్యాలలలో ఎదుగదల వల్ల ఆర్థిక పరమైన ప్రయోజనం కూడా పెరగడం వల్ల ఉద్యోగుల కుటంబాల్లో కూడా సంతోషాలు నింపారని అన్నారు. ముఖ్య



బుధవారం పౌరసరఫరాలశాఖ కమిషనర్ డిఎస్ చౌహాన్‌ను అభినందిస్తున్న సిబ్బంది

తెలిపింది. బుధవారం పౌరసరఫరాల సిబ్బంది డిఎస్ చౌహాన్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. 2017 నుంచి పదోన్నతలు పెండింగ్‌లో ఉన్నాయని 33 జిల్లాలకు అనుగుణంగా క్యాడర్ స్ట్రెంథ్ రూపకల్పన చేయడంతో కొత్తగా ఉద్యోగ అవకాశాలు యువతకు ఏర్పడే అవకాశం కూడా ఉందని కమీషనర్ సాహసోపేతమైన నిర్ణయం మంత్రి రేవంత్‌రెడ్డి, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కృషి ఫలితంగా దశాబ్దకాలంగా నలుగుతున్న పదోన్నతుల సమస్య తీరిందని తెలిపారు. సివిల్‌సప్లయ్

క్యాడర్ స్ట్రెంథ్ రూప కల్పనతో ఇక పొరుగు శాఖలు డిప్యూటేషన్‌పై వచ్చి విధులు నిర్వహించాల్సిన అవసరం లేదని వెల్లడించారు.

# దులీప్ ట్రోఫీ 4 జట్లు ఖరారు

## కెప్టెన్లుగా గిల్, ఈశ్వరన్, రుతురాజ్, శ్రేయస్,

## సెప్టెంబరు 5 నుండి 22 వరకు 6 మ్యాచ్‌లు




**ఢిల్లీ:** దులీప్ ట్రోఫీ కోసం భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ఎ, బి, సి, డి అనే 4 జట్లను ఖరారు చేసింది. సెప్టెంబరు 5వ తేద నుండి ప్రారంభం కానున్న ఈ ట్రోఫీలో ఆడనున్న ఈ 4 జట్లకు శుభమన్ గిల్, అభిమన్యు ఈశ్వరన్, రుతురాజ్ గైక్వాడ్, శ్రేయస్ అయ్యర్ కెప్టెన్లుగా వ్యవహరిస్తారని బుధవారం ప్రకటించింది. ఈ టోర్నీలో చాలా మంది టీమిండిగి స్టార్లు పాల్గొనున్నారు. సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, జస్ప్రిత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా, రవిచంద్రన్ అశ్విన్, మహ్మద్ షమీ మినహా టీమిండియా మొత్తం ఈ టోర్నీలో పాల్గొంటుంది. ఈ టోర్నీలో ప్రదర్శన ఆధారంగానే బంగ్లాదేశ్ టెస్ట్ సిరీస్‌కు జట్టు ఎంపిక ఉంటుంది. ఇక టీమ్ ఎ లో శుభమన్ గిల్ (కెప్టెన్), మయాంక్ అగర్వాల్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్, కేఎల్ రాహుల్, తిలక్ వర్మ, శివమ్ దూబే, తనుష్ కోటియన్, కుల్దీప్ యాదవ్, ఆకాశ్ దీప్, ప్రసిద్ధ్ కృష్ణ, ఖలీల్ అహ్మద్, అవేష్ ఖాన్, విద్యుత్ కావేరప్ప, కుమార్ కుశాగ్రా, శాశ్వత్ రావత్ ఉన్నారు. టీమ్ బి లో అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్, రిషబ్ పంత్, ముషీర్ ఖాన్, నితీష్ కుమార్‌రెడ్డి, వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, మొహమ్మద్ సిరాజ్, యశ్ దయాల్, ముఖేశ్ కుమార్, రాహుల్ దాహార్, ఆర్ సాయి కిషక్షర్, మోహిత్ అవస్తే, ఎన్ జగదీసన్, టీమ్ సి లో రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), సాయి సుదర్శన్, రజత్ పాటిదార్, అభిషేక్ పోరెల్, సూర్యకుమార్ యాదవ్, బాబా ఇంద్రజిత్, హృతిక్ షోకీన్, మానవ్ సుతార్, ఉమ్రాన్ మాలిక్, వైషాక్ విజయ్‌కుమార్, అన్షుల్ ఖంబోజ్, హిమాన్షు చౌహాన్, మయాంక్ మర్కండే, ఆర్యన్ జుయల్, సందీప్ వారియర్, టీమ్ డి లో శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అధర్వ తైడే, యశ్ దూబే, దేవదత్ పడిక్కల్, ఇషాన్ కిషన్, రికీ భుయ్, సరాంశ్ జైన్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, ఆదిత్య ఠాకరే, హర్షిత్ రాణా, తుషార్ దేశ్‌పాండే, ఆకాష్ సేన్ గుప్తా, కేఎస్ భరత్, సౌరభ్ కుమార్ ఉన్నారు.

**షెడ్యూల్:** టీమ్ ఎ-టీమ్ బి మధ్య సెప్టెంబర్ 5 నుండి 8 వరకూ తొలి మ్యాచ్, టీమ్ సి- టీమ్ డి మధ్య రెండో మ్యాచ్, టీమ్ ఎ-టీమ్ డి మధ్య 12 నుండి 15 వరకూ మూడో మ్యాచ్, టీమ్ బి-టీమ్ సి మధ్య నాలుగో మ్యాచ్, టీమ్ బి-టీమ్ డి మధ్య 19 నుండి 22 వరకూ ఐదో మ్యాచ్, టీమ్ ఎ-టీమ్ సి మధ్య ఆరో మ్యాచ్ జరగనుంది.

# కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించిన రోహిత్



**ఢిల్లీ:** వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ కెరీర్ బెస్ట్ ర్యాంక్ సాధించాడు. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా వన్డే ర్యాంకింగ్స్‌ను విడుదల చేసింది. గత వారం ర్యాంకింగ్స్‌లో మూడో స్థానంలో ఉనన హిట్‌మ్యాన్ ఓ ర్యాంక్‌ను మెరుగుపర్చుకుని రెండో స్థానానికి ఎగబాకాడు. రోహిత్‌కు కెరీర్‌లో ఇదే అత్యుత్తమ వన్డే ర్యాంక్ కావడం విశేషం. శ్రీలంకతో ఇటీవల ముగిసిన ఒన్డే సిరీస్‌లో రోహిత్ రెండు హాఫ్ సెంచరీలతో సహా 157 పరుగులు సాధించిన విషయం తెలిసిందే. దీంతో రోహిత్ రెండో ర్యాంక్‌కు ఎగబాకడంతో ఇప్పటి వరకూ ఆ స్థానంలో ఉన్న శుభ్‌మన్ గిల్ మూడో స్థానానికి పడిపోయాడు. లంకతో సిరీస్‌లో చెప్పుకోదగ్గ ప్రదర్శనలు చేయకపోయినా, విరాట్ కోహ్లీ నాలుగో సాన్థనాన్ని కాపాడుకున్నాడు. ఐర్లాండ్ బ్యాటర్ హ్యారీ టెక్టార్ ఓ స్థానం మెరుగుపర్చుకుని విరాట్‌తో సమానంగా నాలుగో స్థానానికి చేరుకోగా, పాక్ ఆటగాడు బాబర్ అజమ్ అగ్రస్థానననిన కాపాడుకున్నాడు. భారత్‌తో సిరీస్‌లో మెరుగైన ప్రదర్శన చేసిన లంక ఓపెనర్ పథుమ్ నిససంక ఓ స్థానం మెరుగుపర్చుకుని ఎనిమిదో స్థానాన్ని చేరగా, డారిల్ మిచెల్, డేవిడ్ వార్నర్, డేవిడ్ మలాన్, వాన్ డెర్ డస్సెన్ 6, 7, 9, 10 స్థానాల్లో ఉన్నారు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్ విషయానికి వస్తే దక్షిణాఫ్రికాకు చెందిన కేశవ్ మహారాజ్ టాపన ర్యాంక్‌లో కొనసాగుతుండగా, హాజిల్‌వుడ్, అడమ్ జంపా, కుల్దీప్ యాదవ్, బెర్నార్డ్ స్కోల్జ్, మొహ్మద్ నబీ, షాహీన్ అఫ్రిది, జస్ప్రిత్ బుమ్రమా, ట్రెంట్ బౌల్డ్, మహ్మద్ సిరాజ్ టాప్ 10లో ఉన్నారు. అలాగే వన్డే ఆల్‌రౌండర్ల విభాగంలో మొహ్మద్ నబీ, షకీబ్ అల్ హసన్, సికిందర్ రజా టాప్ 3లో ఉన్నారు.



# శ్రీలంకపై చరిత్రాత్మక గెలుపు

## ఐర్లాండ్ మహిళా జట్టు తొలి విజయం

## 16 నుండి వన్డే సిరీస్ మొదలు

**ఢిల్లీ:** ఐర్లాండ్ మహిళా క్రికెట్ జట్టు చారిత్రాత్మక విజయం సాధించింది. తొలిసారి శ్రీలంక జట్టుపై గెలుపు నమోదు చేసింది. ఓపెనర్ గాబీ లూయిస్ అద్భుత శతకంతో ఇది సాధ్యమైంది. కాగా రెంటు టీ 20, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్‌షిప్‌లో భాగంగా మూడు వన్డే మ్యాచ్‌ల సిరీస్ ఆడేందుకు శ్రీలంక జట్టు ఐర్లాండ్ పర్యటనకు వెళ్లింది. ఇరు జట్ల మధ్య తొలి టీ 20లో శ్రీలంక 7 వికెట్ల తేడాతో గెలవగా, రెండో మ్యాచ్‌లో ఐర్లాండ్‌ను అనూహ్య రీతిలో విజయం వరించింది. డబ్లిన్ వేదికగా జరిగిన ఈ టీ 20లో టాస్ గెలిచిన ఆతిథ్య ఐర్లాండ్ తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనరల్ అమీ హంటర్ 9 పరుగులకే ఔట్ కాగా, మరో ఓపెనరల్ గాబీ లూయిస్ ఆకాశమే హద్దుగా చెలరేగింది. ఏకంగా 17 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 75 బంతుల్లోనే 119 పరుగులతో సత్తా చాటింది. గాబీకి తోడుగా వన్‌డౌన్ బ్యాటర్ ఓర్లా ప్రెండర్‌గాస్ట్ 38 పరుగులతో రాణించింది. ఈ క్రమంలో నిర్ణీత 20 ఓవర్లు ముగిసే సరికి 3 వికెట్ల నష్టానికి ఐరిస్ జట్టు 173 పరుగులు స్కోరు చేసింది. ఇక లక్ష్య ఛేదనకు దిగిన శ్రీలంక ఆదిలోనే తమ ఓపెనర్ విష్మి గుణరత్నె వికెట్ కోల్పోయింది. అయితే మరో ఓపెనింగ్ బ్యాటర్ హర్షిత సమరవిక్రమ 65 పరుగులు చేసి ఇన్నింగ్స్ చక్కదిద్దింది. నాలుగో స్థానంలో వచ్చిన కవిశా దిల్హారీ 51 పరుగులతో అజేయంగా నిలవగా, మిగిలిన వాళ్ల నుండి సహకారం కరువైంది. ఫలితంగా 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 166 పరుగులు మాత్రమే చేయగలిగిన శ్రీలంక 7 పరుగుల స్వల్ప తేడాతో ఓటమి పాలైంది. ఈ నేపథ్యంలో ఐర్లాండ్ మహిళా జట్టుకు శ్రీలంకపై తొలి అంతర్జాతీయ విజయం దక్కింది. ఐరిస్ బౌలర్లలో ఫ్రెయా సార్జెంట్, ఓర్లా ప్రెండర్‌గాస్ట్ రెండేసి వికెట్లు తీయగా, జానే మాగ్వైర్, అవా కానింగ్ ఒక్కో వికెట్ పడగొట్టారు. ఇక రెండో టీ20లో విజయంతో సిరీస్‌ను 1-1తో ఐర్లాండ్ సమం చేసింది. గాబీకి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. ఇక ఇరు జట్లు మధ్య శుక్రవారం నుండి వన్డే సిరీస్ మొదలు కానుంది.

# టీమిండియా బౌలింగ్ కోచ్‌గా మోర్నీ మోర్కెల్

**ఢిల్లీ:** టీమిండియా బౌలింగ్ కోచ్‌గా దక్షిణాఫ్రికా మాజీ పేసర్ మోర్నీ మోర్కెల్ ఎంపికయ్యాడు. మోర్కెల్ కాంట్రాక్ట్ సెప్టెంబర్ 1వ తేదీ నుండి మొదలవుతుంది. టీమిండియా బౌలింగ్ కోచ్‌గా మోర్కెల్‌కు తొలి అసైన్‌మెంట్ బంగ్లాదేశ్ సిరీస్ అవుతుంది. సెప్టెంబరు, అక్టోబరు నెలల్లో బంగ్దాఏశ్ రెండు టెస్టులు, మూడు టీ 20ల కోసం భారత్‌లో పర్యటించనుంది. ఈ సిరీస్‌ల నుండి మోర్నీ భారత్‌బౌలింగ్ కోచ్‌గా తన ప్రయాణాన్ని మోదలు పెట్టనున్నాడు. ఈ విషయాన్ని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డ్ (బిసిసిఐ) కార్యదర్శి జై షా ధృవీకరించాడు. కాగాటీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ ఇటీవలే నియమితుడు కావడం, ఇటీవల శ్రీలంకతో జరిగిన పరిమిత ఓవర్ల సిరీస్‌లో గంభీర్ టీమిండియా హెడ్ కోచ్‌గా చార్జ్ తీసుకున్నాడు. ఆ సిరీస్‌లలో టీమిండియా తాత్కాలిక బౌలింగ్ కోచ్‌గా సాయిరాజ్ బహుతులే వ్యవహరించాడు. ఇక గంభీర్ తన సహాయ బృందం ఎంపికలో బిసిసిఐని ఒప్పించి మరీ తనకు అనుకూలమైన వారిని ఎంపిక చేయించుకోవడం విశేషం. గంభీర్ టీమ్‌లో ప్రస్తుతం అసిస్టెంట్ కోచ్‌గా అభిషేక్ నాయర్, ఫీల్డింగ్ కోచ్‌గా టి దిలీప్ ఉన్నారు. తాజాగా గంభీర్ తాను సిఫార్సు చేసిన మోర్నీ మెర్కెల్‌కు భారత్ బౌలింగ్ కోచ్ పగ్గాలు అప్పచెప్పి తన పంతం నెగ్గించుకున్నాడు. గంభీర్, మోర్కెల్ గతంలో లక్నో సూపర్ జెయింట్స్‌కు కలిసి పని చేవారు. ఈ పరిచయంతోనే గంభీర్ మోర్కెల్ పేరును ప్రతిపాదించాడు.



# ఆస్ట్రేలియా చేతిలో పరాభవం

## 4 వికెట్ల తేడాతో గెలుపు

**ఢిల్లీ:** ఆస్ట్రేలియా-ఎ మహిళలతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ మహిళల-ఎ జట్టు ఓటమితో ఆరంభించింది. హర్రప్ పార్క్, మాకే వేదికగా బుధవారం జరిగిన తొలి వన్డేలో ఆస్ట్రేలియాపై 4 వికెట్ల తేడాతో భారత్ ఓటమి చవిచూసింది. 250 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా జట్టు 47 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఆసిస్ ఓపెనర్ క్యాటీ మాక్ అద్భుత సెంచరీతో చెలరేగింది. 126 బంతులు ఎదుర్కొన్న మాక్ 11 ఫోర్లతో 129 పరుగులు చేసింది. ఆమెతో పాటు, కెప్టెన్ మెక్‌గ్రాత్ 61 బంతుల్లో 56 పరుగులు, 5 ఫోర్లతో రాణించింది. అలాగే మాడీ డార్కే 43 బంతుల్లో 27 పరుగులు, 2 ఫోర్లు, చార్లీ నాట్ 38 బంతుల్లో 26 పరుగులు, ఒక ఫోరుతో రాణించారు. భారత్ బౌలర్లలో మేఘన సింగ్, మణి మిన్ను తలా రెండు వికెట్లు సాధించారు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన ఇండియా-ఎ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 249 పరుగులు చేసింది. భారత్ బ్యాటర్లలో రాఘవి ఆనంద్ సింగ్ 102 బంతుల్లో 82 పరుగులు, 6 ఫోర్లతో హాఫ్ సెచంరీ చేసి టాప్ స్కోరర్‌గా నిలిచింది. అలాగే తేజల్ హసబ్నిస్ 67 బంతుల్లో 53 పరుగులు, 7 ఫోర్లతో హాఫ్ సెంచరీ చేసి స్కోరు బోర్డును పెంచింది. అలాగే షిప్రా గిరి 35 బంతుల్లో 25 పరుగులతో నాటౌట్‌గా, మణి మణి మిన్ను 44 బంతుల్లో 27 పరుగులు, 2 ఫోర్లు చేసి ఫర్వాలేదనిపించారు. అయితే శ్వేతా షెహ్రావత్ 2 బంతుల్లో 1 పరుగుకు, ప్రియా పునియా 9 బంతుల్లో 6 పరుగులు, సయాలీ సత్ఘరే 7 బంతుల్లో 9 పరుగులు, మన్నత్ కాశ్యప్ 2 బంతుల్లో 2 పరుగులతో పేలవ ప్రదర్శనతో వైఫల్యం చెందారు. ఆస్ట్రేలియా పేసర్ మాటిలన్ బ్రౌన్ 4 వికెట్లతో భారత్‌ను దెబ్బ తీసింది. ఇక ఇరు జట్లు మధ్య రెండో వన్డే ఈ నెల 16వ తేదీన జరగనుంది. కాగా ఇప్పటికే భారత్‌తో టీ 20 సిరీస్‌ను ఆస్ట్రేలియా-ఎ జట్టు 3-0తో క్లీన్ స్వీప్ చేసింది.

Government of India

78వ స్వాతంత్ర్య దినోత్సవం

సందర్భంగా నా దేశ పౌరులందరికీ

శుభాకాంక్షలు

జై హింద్!



"నా దేశ పౌరులందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ఈ చరిత్రాత్మక తరుణాన అమృత కాలంలో వికసిత భారత్ నిర్మాణ సంకల్పాన్ని మరింత దృఢం చేసుకుందాం."

- గౌ॥ శ్రీ నరేంద్ర మోదీ

మీ ఇంటి వద్ద త్రివర్ణ పతాకం ఎగురవేయండి.. దాన్ని జాతీయ ఐక్యత, ప్రతిష్ఠ, ప్రగతి వర్ణాలతో అలంకరించండి

త్రివర్ణంతో మీ సెల్ఫీ అప్‌లోడ్ కోసం harghartiranga.com సందర్శించండి లేదా 'క్యుఆర్' కోడ్ స్కాన్ చేయండి

cbc 22201/13/0006/2425

● ఎర్రకోట ప్రాకారం వద్ద నుంచి స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యక్ష ప్రసారాన్ని ఉదయం 6:30 గంటల నుంచి దూరదర్శన్ నెట్‌వర్క్‌లో చూడండి ●

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.